

28-1-66


గౌరీ ప్రొడక్షన్స్
లాగుట్టు పెరుమాళ్ళ కెరుక
అద్భుత అపరాధ పరిశోధక చిత్రం
క. భావనారాయణ దర్శకత్వం: K.S.R. దాస్
వేటూరి సంగీతం: కోదండపాణి H.S. వేణు



ఉత్తరాలు

ముఖచిత్రం

ముఖచిత్రము శ్రీ ఏ. నాగేశ్వరరావు గారిది ఎంతో ఆకర్షణీయంగా వుంది. అంతేగాక మీరు 49వ పేజీలో వ్రాసిన "ముఖచిత్ర చక్రవర్తి" పేరు ఎంతో వాస్తవికముగా వుంది.

డి. కృష్ణమూర్తి (నైవేలి)

కథ

సంక్రాంతి సంచికలో మీరు ప్రచురించిన 'డి. సి. ఆర్. గ్రాట్యుయిటీ' మానవ జీవిత పరిభ్రమణాన్ని సౌహార్ద్రతను, వాస్తవికతను ప్రతిబింబింపజేసిన ఒక ఉత్కృష్టమైన కథానిక. సన్నివేశాలు పాఠకుడు చాలాకాలం వరకు జ్ఞాపకం పెట్టుకునేలా చిత్రింపబడ్డ మచ్చుతునకలు.

కట్టికోల యాదగిరిరావు, (హైదరాబాదు)

* * *

శ్రీయుతులు కొండముది శ్రీరామచంద్ర మూర్తిగారి "కరుణ" సీరియల్ లో పాత్రపోషణ అద్వితీయము. కాని 14—1—66 వ తేది సంచికలో 19వ పేజీ మొదటి కాలములో "మన్మథకూ సంబంధము నిశ్చయం చేసుకొన్నాడుగదా!" అని యున్నది. ప్రసన్నకు సంబంధం నిశ్చయమయిందిగాని మన్మథకు కాదు గదా!

ఆర్. ఎం. నాయుడు (హైదరాబాదు)

సమీక్షకుని సమాధానం

'జంతు పరిణామము' పుస్తకం సమీక్షకి కొన్ని అభ్యంతరాలు తెలుపుతూ గ్రంథకర్త జమ్మి కోనేటిరావుగారు నాకు వ్రాశారు. ఇక్కడ వాటిని వివరంగా సమాధానం ఇవ్వటం సాధ్యంకాదు. కాని సమీక్షలో నేను కేవలం, సామాన్య ప్రజలకి విజ్ఞానబోధ జరపాలనుకునేవారు ఆ సంగతి గుర్తుంచుకుని గ్రంథ రచన చెయ్యాలని సూచించటానికి ప్రయత్నించాను. గ్రంథకర్తకి ఇందుమూలంగా బాధ కలిగితే చింతిస్తున్నాను. కాని, నా అభిప్రాయం మార్చుకోలేను. మిగతా విషయాలకి సంబంధించినంతవరకూ సమాధానం ఇవ్వటం అవసరం లేదనుకుంటున్నాను.

'జెనెటిక్స్'కి 1) ఆనువంశికశాస్త్రం, 2) సారంపర్యశాస్త్రం లేక 3) వంశపారంపర్యశాస్త్రం అని వాడవచ్చు. 'ద్వికార్బన ఆమ్లజనితం' కన్నా ఇవి తీసిపోవు!

—సమీక్షకుడు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 28-1-66
విశ్వావసునామ సం॥ మాఘ మాస శుద్ధ షష్ఠి
సంపుటము 58 సంచిక: 22

స్థాపితము:
1908
*
ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ
*
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

క్రొత్త రేట్ల ననుసరించి 14-1-1966 మొదలు ఆంధ్రసచిత్ర వారపత్రిక చందా వివరాలు.

భారత దేశం

	పోస్టు ద్వారా రూ. పై.
సంవత్సర చందా	19.25
6 మాసముల చందా	9.62
3 మాసముల చందా	4.80

ఇతర దేశాలకు
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	24.50
అర్ధసంవత్సర చందా	12.25

రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన

సం॥

మన లో మాట

ఈ సంచిక తయారయ్యే సమయానికి కాంగ్రెసుపార్టీ నాయకురాలి ఎన్నిక జరిగింది పూర్తికావచ్చే సమయానికి కొత్త ప్రధానమంత్రి మంత్రివర్గంలోని పేర్ల ప్రకటన కూడా అయిపోయింది. అందరూ ఎదురుచూసినట్లే పెద్ద మార్పులేవీ జరగలేదు; కాని కొత్త ప్రధానమంత్రి ఎన్నిక జరిగిన పద్ధతి వల్ల కాంగ్రెసు నాయకవర్గాలలో సంతృప్తిపరచవలసినవారు ఎందరో ఉంటారు కాబట్టి కొంచెం విచిత్రంగా కనిపించే పరిణామాలు కొన్ని గమనించే అవకాశం ముందు ముందు ఉండవచ్చు...

* * *


శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మీద పద్యం రాసిన ధనంజయరావుగారి పేరు పాఠకులకి సుపరిచితమే. చిత్రం వేసిన 'రంజన్' పేరు కూడా పాఠకులకి బాగా తెలిసినదే!

*

స్థలాభావంచేత ఈ వారం శ్రీ జాక్ కార్డిన్ రాసిన 'అంగ్రతారాపథం' శీర్షిక వెయ్యలేకపోయాము.

విషయానుక్రమణిక

ముఖచిత్రం: సత్యవాసంతి.
(పరిచయ వ్యాసం 50,51 పేజీలలో)


అబ్బ! రోజూ ప్రధాని పదవికె ఎన్నికలుంటే ఎంతో బావుణ్ణు
ప్రధాని పదవికి ఊహాగానాలు: ధనార్జనకు అవకాశాలు
ఆత్మ విరోధి
మొరార్జీ
ఆశలు
కప్పుకు నోటికీ దూరం...!
తాత్కాలిక ప్రధాని పదవి
ద్రోహం ....
తన దృష్టిలో తాష్కెంట్ ఒప్పందం
భుట్టో
తాష్కెంట్ ఒప్పందం

అందరూ అంటూ ఉన్నట్లే శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ చనిపోయేముందే ఆయన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తన వారసుడు కావచ్చునని కొంత దాకా సూచించారు. ఆయన సూచనని మిగతా కాంగ్రెసు పార్టీ నాయకులు పాటించారు. 'ఏకగ్రీవంగా' అప్పటి ప్రధానమంత్రిని ఎన్నుకున్నారు. కాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హఠాత్ మరణం పార్టీ నాయకత్వం విషయంలో చాలా చిక్కులు కలిగించింది. జవహర్‌లాల్ నెహ్రూ ఎన్నుకున్నట్లు శ్రీ లాల్ బహదూర్ తన తరవాతి ప్రధాన మంత్రిని 'ఎన్నుకో' లేదు. అది ఆయనకి సాధ్యం అయ్యేది కాదేమో కూడా. అందుచేతనే జనవరి 12 వ తేదీనుంచీ "కొత్త పార్టీ నాయకుడు ఎవరవుతా"రనే ప్రశ్న కాంగ్రెసు వర్గాలవారు ఒకరి కొకరు వేసుకుని ఉంటారు.

అప్పటి పత్రికల వార్తలనిబట్టి కాంగ్రెసుపార్టీ నాయక వర్గాలలోనే ఏ వ్యక్తిని కొత్త ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలనే విషయములు స్పష్టమయిన అభిప్రాయం ఏదీ లేదని గ్రహించవచ్చు. శ్రీ చవన్ అని కొందరు—ప్రత్యేకంగా విదేశపత్రికలు— శ్రీ నందా అని మరికొందరూ అంటూవచ్చారు.



ప్రధానమంత్రి ఎన్నిక...!

కాని శ్రీ మొరార్జీదేశాయ్ తను పోటీ చెయ్యబోతున్నానని చెప్పేదాకా శ్రీయుతులు కామరాజ్, అతుల్యఘోష్, పాటిల్, నిజలింగప్ప, సంజీవరెడ్డి మొదలయిన వారు శ్రీమతి ఇందిరా గాంధీని తమ అభ్యర్థిగా ఎన్నుకోలేదు. ఎన్నుకున్నతర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రులలో చాలామంది ఆమెనే బలపరిచారు. ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని చెప్తూ మొరార్జీ దేశాయ్‌ని పోటీనుంచి తప్పుకోవలసిందిగా కూడా కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రులు తమ పలుకుబడినంతా ఉపయోగించి మొరార్జీదేశాయ్ ఓటమి తప్పదనే వాతావరణాన్ని కలిగించారు.

చివరికి శ్రీ దేశాయ్‌కి ఇందిరాగాంధీకి వచ్చిన వోట్లలో సగం కన్నా కొంచెం తక్కువ వచ్చాయి. (శ్రీ జగ్జీవన్ రామ్ "చేతిలో" ఉన్న వోట్లు శ్రీమతి ఇందిరా గాంధీకే పడ్డాయంటారు) అంటే— పత్రికలలో వచ్చే వార్తలని నమ్మేట్లయితే సుమారు 80 వోట్ల పైన శ్రీమతి గాంధీకి ఆయన "ఇప్పించా" ఉన్న మాట. ఇంతమంది కాంగ్రెసు నాయకులు పట్టు పట్టినా శ్రీ మొరార్జీ దేశాయ్‌కి 169 వోట్లు రావటం ఆశ్చర్యమే; ఎన్నికలు అతి శీఘ్రకాలంలో జరగబోతాయి కనుక టిక్కెట్లు పంపిణీకి కూడా భయపడకుండా దేశాయ్‌కి కొందరు వోట్లు వేశారన్నా అతిశయోక్తి లేదు. అంతేకాక ఆయనకి వోట్లు వేసిన వారంతా ఆయన 'అనుచరులు' ఎలా కారో శ్రీమతి గాంధీకి

ఓట్లు వేసినవారూ, ఆమె అనుచరులుకారేమో. ఈ వ్యాఖ్యానాలన్నిటివల్లా మనకి తోచేది ఒకటే—మొరార్జీ దేశాయ్ పట్ల కొందరు కాంగ్రెసు నాయకులకున్న అయిష్టమే ఇందిరాగాంధీ ఎన్నికకి దారి తీసింది! అసలు ఎన్నికకి కొంత కాలం ముందు శ్రీమతి గాంధీ, శ్రీ కామరాజ్ ఎలా చెప్తే అలా చేస్తానని

ఇందిరా గాంధీ

కూడా అన్నారు. ఎన్నిక అయిన తర్వాత ఒక విలేఖరి ఆమె విధానాలు ఎలా ఉంటాయని శ్రీ కామరాజ్‌నే అడిగారు!

కొత్త ప్రధాన మంత్రి ఎన్నిక ఎలాగూ అయిపోయింది కాబట్టి "కొత్త మంత్రివర్గంలో ఎవరెవరు ఉంటారు" అనే ఊహాగానం అప్పుడే ప్రారంభమయింది.

అధికంగా జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తెగానే నేటి స్థానం సాధించిన శ్రీమతి ఇందిరాగాంధీ పార్టీ నాయకురాలుగా ఎన్నిక కావటమే పై ఊహాగానాలకి సమాధానమేమో!

—ఒక విలేఖరి ●



విద్యార్థినిగా ఇందిర

ఇది సరిగ్గా ఏ సంవత్సరమో నాకు బాగా గుర్తు లేదు. బహుశః 1930 లోనో '31 లోనో అనుకుంటాను. పండిత నెహ్రూ జైలు శిక్ష అనుభవిస్తున్న రోజులవి. ఒక్క నెహ్రూగారే కాకుండా, ఆ కుటుంబం లోని వారందరూ ఒకరి తర్వాత ఒకరు జైలుని ఆశ్రయించాల్సిన పరిస్థితులేర్పడ్డాయి. అలహాబాద్‌లోని నెహ్రూగారి స్వంత ఇల్లయిన ఆనందభవన్‌లో కుటుంబ పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉండటంవల్ల ఆయన తన కుమార్తె ఇందిరను పూనా లోని ఓ రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పించారని పత్రికల్లో చదివాను. అప్పటికి ఇందిర బాల్యప్రాయాన్ని వదిలి యువ్వన దశలో అడుగు పెడుతుంది. ఆ స్కూల్ పేరు 'ప్యూపిల్స్ వోన్ స్కూల్' అని వాకబుచేసి తెల్సుకున్నాను. కేంబ్రిడ్జిలో నెహ్రూగారి సహపాఠి అయిన శ్రీ వకీల్ అనే పార్సీ వ్యక్తి దాన్ని కొత్తగా స్థాపించాడు.

పూనాలో పెంపొందిన, బాలికలకు ప్రత్యేకించబడిన రెసిడెన్షియల్ స్కూల్స్ రెండు మూడు ఉన్నప్పటికీ శ్రీ నెహ్రూ తన కుమార్తె ఇందిరను కొత్తగా ప్రారంభింపబడిన, ప్రాచుర్యం, ప్రాముఖ్యతలేని ఆ స్కూల్‌లో చేర్పించటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

ఆ తర్వాత కొన్నివారాలకు నేను బొంబాయి నుంచి పూనా వెళ్ళి అక్కడ కొన్నాళ్ళు ఉండాల్సిన అవసరం కలిగింది. ఆ సందర్భంలోనే మన మహా నాయకుని కుమార్తె చదువుతున్న స్కూల్‌ని చూసి రావాలని నిశ్చయించుకున్నాను. పూనాలో ఎన్నదగిన, ఆరోగ్యాలకర్షణలకు ఆలవాలమైన కంటోన్మెంట్‌లో ఆ స్కూల్ ఉంది. ఆ స్కూల్‌ని సందర్శించటానికి, అది పనిచేసే దినాల్లో ఒక రోజును నిర్ణయించుకున్నాను. ఆరోజు మధ్యాహ్నం స్కూల్ ఆవరణలో అడుగు పెట్టిన నేను ఆశ్చర్యపోయాను. పాఠశాల చుట్టూ ఉన్న ఆవరణ అంత పెద్దదిగా లేకపోవటం, మధ్యలో ఉన్న భవనం కూడా చిన్నదిగా ఉండటంవల్ల నేను ఒక స్కూల్‌లో అడుగుపెట్టానన్నట్టుగా అనిపించక, నా చక్కని యింట్లో ప్రవేశించానన్న అనుభూతి కలిగింది. ఆ ప్రాంతంలో ఎక్కడా విద్యార్థుల గుంపులుగానీ, బంట్రోతులుగానీ, హడావుడిగా ఒక తరగతినుంచి మరో తరగతికి పరుగెత్తే ఉపాధ్యాయులుగానీ నాకు కనిపించలేదు. తరగతుల వివరాలను తెలిపే

బోర్డులు కూడా ఎక్కడా నేను చూడలేదు. ఒకచోట పూల మొక్కలకు నీళ్ళుపోస్తున్న తోటమాలితో పుస్తకం చంకలో పెట్టుకుని ఉన్న బాలుడొకడు తీరిగ్గా బాతాఖానీ కొడుతున్నాడు. ఇంకొకచోట వో చేతిలో పుస్తకంతో, పువ్వులను కోస్తున్న బాలిక కన్పించింది. వరండాలో నిలబడ్డ ముగ్గురు విద్యార్థులు తెరచిన పుస్తకాలను చేతిలో పెట్టుకొని ఆనాటి పాఠాలను గుర్చి చర్చించుకుంటున్నారు. అందులో ఒక బాలుడు నారాకను గమనించి నా వద్దకు పరుగెత్తుకొచ్చాడు. ప్రిన్సిపాల్‌ని చూడటానికి వీలవుతుందా అని అతన్నడిగాను నేను. వెంటనే ఆ బాలుడు సరాసరి ప్రిన్సిపాల్ గదికి దారి తీశాడు. దారిలో ... వరండాలోనించి వెళ్తున్న ఇందిర నాకు కన్పించింది. వెంటనే నా నడక వేగాన్ని తగ్గించి, ఆమెను గమనించసాగాను. బక్కపల్చగా, ఆకర్షణీయంగా ఉన్న దామె. ఇందిర ముఖంలోని అమాయకత్వం, చూపులోని బెరుకుతనం చూస్తుంటే ఒక మహా వ్యక్తి కుమార్తెగా తనకున్న స్థానాన్ని గురించి ఆమెకు బొత్తిగా తెలీదని నా కనిపించింది.

నేను ప్రిన్సిపాల్ గదిలో ప్రవేశించగానే గాంధీ టోపీ, సాధారణమైన ఖద్దరు సూట్ ధరించిన, అందమైన విగ్రహం కలిగిన శ్రీ వకీల్ కన్పించారు. పండిత నెహ్రూ దృష్టిని ఆకర్షించిన ఆ స్కూల్‌ని దర్శించాలని, అందులోని ఆకర్షణీయాన్ని తెలుసుకోవాలని నేను వచ్చినట్లు ఆయనతో చెప్పాను. శ్రీ వకీల్ నా ఆసక్తిని అభినందిస్తూ, చిరునవ్వుతో తాను ఆస్కూల్‌ని నడపటంలో గల కొత్త సిద్ధాంతాలనేవీ వ్యక్తీకరించకుండా సూక్ష్మంగా, చక్కగా తెలియజెప్పారు. అక్కడ చదివే విద్యార్థులంతా విశ్వ విద్యాలయం నిర్వహించే మెట్రిక్ పరీక్షకు హాజరు కాబోతున్నా ఆ స్కూల్‌లో ముఖ్యంగా జ్ఞాన సముపార్జనకు సంబంధించిన విషయాల్నే ఎక్కువగా నేర్పుతారు. అట కూడా క్రమబద్ధమైన తరగతి గదుల్లో అమలు జరిపే విధానంలా మాత్రం కాదు. స్పష్టంగా చెప్పాలంటే యిదే ఆ స్కూల్‌లో అమలు జరిపే సిద్ధాంతాల సారాంశం.

ఆ స్కూల్‌నుంచి బయటకు వచ్చినా అక్కడ పరిస్థితులు నా మనసులో వేసిన ముద్ర మాత్రం చెరిగి పోలేదు. పూనాలో ఆరోగ్యకరమైన, చక్కని వాతావరణంలో విద్యాబోధన జరగటం మన్నితమైన తన కుమార్తె మనస్తత్వానికి సరిపోతుందని **పండిత నెహ్రూ అభిప్రాయమై** ఉంటుందని వూహించాను. రెండవది, శ్రీ వకీల్ తన స్నేహితుడు కాబట్టి అతని దగ్గర తన కుమార్తెకు ఆ సమయంలో లోపించిన పితృవాత్సల్యం లభిస్తుందని, మూడోది ఆ స్కూల్‌లో విధానాలన్నీ నిరాడంబరంగా సహజంగా ఉండటం, బాల బాలకలు కలిసి విద్యాభ్యాసం చేయటం, కలిసి మెలిసి ఉండటం పండిత నెహ్రూని ఆకర్షించి ఉండవచ్చనుకున్నాను.

అసలు ముఖ్యమైనది, యింకొక విషయముందని నాకప్పట్లో తెలియలేదు. మూడు దశాబ్దాల తర్వాత 1957 లో ఆ విషయం నాకు అర్థమైంది.

మహారాష్ట్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పరచాలని ఆందోళన జరుగుతున్న సమయంలో కొందరు మహారాష్ట్ర నాయకులు శ్రీ నెహ్రూ తమ పట్ల విముఖతను చూపిస్తున్నారని విమర్శించారు. అది ఆయనకు నాలా బాధను కలిగించింది. ఆవిధమైన అపోహను మహారాష్ట్రుల మనస్సులలోనించి తొలగించాలనే ఉద్దేశ్యంతో ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, పండిత నెహ్రూ యిలా అన్నారు,

"మహారాష్ట్రులకు నేనంటే సదభిప్రాయంలేదు, అందువల్లనే నేను వారిపట్ల విముఖతను ప్రదర్శిస్తున్నానని విమర్శిస్తున్నారు. నామీద నిరాక్షిణ్యంగా ఆరోపించబడిన ఈ అభియోగం ఎంతవరకూ సమంజసమో నేనొక విషయాన్ని చెప్తే మీకు అర్థమవుతుంది. నేను ఇందిరను బాలికగా ఉన్నప్పుడు చదువుకోడానికి పూనాలోని ఒక స్కూలుకి పంపాను. మహారాష్ట్ర సంస్కృతి పట్ల నాకు గల అవ్యాజమైన అభిమానమే దానికి కారణం. ఇందిరను పూనాలో చదివించటంలో నా ఆశయం, వ్యక్తిత్వాన్ని రూపొందించుకొనే ఆ వయస్సులో తప్పకుండా ఆమె మహారాష్ట్ర సంస్కృతిని అవగతం చేసుకోవాలనే." -వి ఎస్ సుఖ్‌ఠాంకర్ ●



అశ్రుతర్పణం

1\. ఇది సత్యము, అవ్విధమ్ము కాకొ?
పిడుగులచె నశనిపాతమ్మె మొయిదూలన
సదయాంతఃకరణమ్ము ...
హృదయముడుదివికే యేగనటున్నది!

2\. ఏరికి నీతులబాయు దుర్వృత్తి మీరులు
... ...
కల్లరేడులయా ... గాగ
... ... యుండు!


3 ముష్కరులు పాక్కు ... ...
... శాస్త్రి ... గ
మాటలందర్పముల ...
బుద్ధి ... భుజుడు!

4 ... ... నదిగంగ;
... ... నాడు!
ఘన ప్రధానిత్వ భారిక సత్కర్మ నిరతి
... ... నేడు!

5 జననీ పాదాల ...
శాంతి ... శాశ్వతముగ
కన్నుమూసెను; జగతి ...
... ... యుంటె!

6 శాంతియుత జీవనాదర్శి, జాతి ...
... నిర్మిపాలించి ... ;
జన్మ చాలించి చనెడు ...
యోధుడగు శాస్త్రి ...!

పోకల ధనంజయరావు, బి.ఏ.



పరిష్కారం

ప్రతాపగిరి సుబ్రహ్మణ్యం

అర్ధరాత్రి—

నల్లని తారు రోడ్డుపై ... అంతకన్నా నల్లని 'అంబాసిడర్' కారు ఏభై మైళ్ల వేగముతో పరుగెడుతూంది.

కారులోని 'మధు' .... స్టీరింగ్‌పై నున్న చేతిని కొద్దిగా....సడలించి టైమ్ చూసుకున్నాడు ! పన్నెండు కింకో పది నిముషాలుంది. కారు విండోలోంచి బయటకు చూస్తూ .... ఆక్సిలేటర్‌పై వొత్తిడిని.... కొద్దిగా తగ్గించాడు.

బయట వాతావరణం .... బీభత్సంగా తోచింది ! ఉరుములూ, మెరుపులతో జోరుగా కురుస్తున్న వర్షం....చెవులు చిల్లులుపడేలా హోరుమనే గాలీ .... మబ్బుల చాటున గుడ్డిలో మెల్లలా వెలిగే చంద్రుడూ! కొద్దిపాటి చలీ, యివన్నీ మధును చిరాకుపరచాయి. ఎడంచేత్తో సీటుపై ప్రక్కనే ఉన్న సిగరెట్ టిన్నునూ, లైటర్‌నూ అందుకొన్నాడు.

గుప్పుమని రింగులు రింగులుగా పొగ వదులుతూ .... ఆలోచనల్లో పడిపోయాడు! కారు స్పీడు....మరింత....తగ్గింది....!

తను యీరోజు....యిలాటి ప్రయాణం చేయవలసుంటుందని అనుకోలేదు ...! ఆకస్మికంగా, వూహించని కారణంగా.... యీ ప్రయాణం తటస్థించింది. తన ప్రాణ మిత్రుడు 'రామం' పెళ్ళికి 'విజయువాడ' వెళ్తున్నాడు. వాడసలు పెళ్ళి చేసుకొని స్థిరపడతాడని తన కసలు నమ్మక ముండేది కాదు. కాలేజీ జీవితమంతా సినిమాలూ, నాటకాలూ అంటూ చెడతిరుగుతూ— కళ, నటన....సౌందర్యారాధన అంటూ.... ఉన్న ఆస్తిని...హారతి కర్పూరంలా కరిగిస్తూ గడిపిన ఘనుడు. ఆ కళ చుట్టూ ప్రదక్షిణం చేస్తూ..... దానికే అంకితమైపోతాడనుకున్న తన అంచనా తప్పని తేలింది. ఏమో ? వాడి ఆశయాలనూ, ఆంతర్యాలనూ సఫలంచేసే అర్ధాంగినే ఎన్నుకొన్నాడేమో ?...! వాడి ... హితైషిగా తను కోరేదీ అంతే ! ఏది ఏమైనా. 'లక్ష్మీపుత్రుడు'—గనుక వాడి కోర్కెల్ని కొంత వరకూ సఫలం చేసుకో గలిగాడు.

'మరి తను ?'

తన ఆలోచనల్ని ఎవరైనా పసిగడుతున్నారేమోనని వోమారు కార్లో నలుమూలలకీ దృష్టి సారించాడు. తను తప్ప మరెవ్వరూ లేరు ! అతడి పెదాలపై వో విరునవ్వు వెలసి అంతరించింది.

కారు మెల్లిగా 20 మైళ్ల వేగంతో పరుగెడుతూంది. బయట వాతావరణం మరింత తీవ్రరూపం దాల్చింది. ఒక చేత్తో విండో స్లయిడును కొద్దిగా పైకెత్తి కాలుతున్న సిగరెట్టును బయటకు గిరవాటేశాడు.

మళ్ళీ అతడి మస్తిష్కం దేన్నో వెతుక్కో సాగింది.

అవును— తనూ యీనాడు లక్ష్మీపుత్రుడే కాదు ! లక్ష్మీవల్లభుడు.

తననూ, తన యీనాటి జీవితాన్నీ చూచిన ఎవరైనా తను రెండు సంవత్సరాల క్రితపు మధునే నంటే నమ్మలేరు. తప్పు వీరిది కాదు. కాలానిది. మానవుల్నీ, వారి జీవిత గమనాల్నీ మార్చగలిగేది కాలమొక్కటే !

రెండు సంవత్సరాల క్రితం తనూ, తన స్థితి హీనాతిహీనం. తనకు మిగిలిందీ తనవవి చెప్పుకోదగ్గవి యీ ప్రపంచంలో మూడే వస్తువులు. మొదటిది తన తల్లి .... వృద్ధురాలు. రెండవది. మారుమూల ఒక పల్లెలో విలువలేని వో యిల్లూ. మూడవది. ఉదర పోషణానికైనా పనికిరాని బి. ఏ. పట్టా ! ఇవి మూడూ తన జీవితంలో నిరాశనూ, నిస్పృహనూ కలిగించాయి. బాధను రగిలించాయి.

వీటన్నిటికీ కారణం గతించిన తన 'తండ్రి' అని పొరబడేవాడు. హుఁ ! ఏభై ఏళ్ళ బ్రతుకులో బడిపంతులుగా కష్టాల్నే చవిచూస్తూ సుఖాలకు బహు దూరంగా గడిపాడు తన తండ్రి ! తన సంతతి...కూతురూ

కొడుకగా సుఖాన్నీ భవిష్యత్తునే కోరాడు. తన ఆఖరి రక్తబిందువు కూడా తమ శ్రేయస్సుకే వెచ్చించాడు.

కానీ ఋక్కడా అతడికి వోటమే ఎదురైంది.

అతి గారాబంతో పెంచిన ప్రథమ సంతానం తన ప్రియాతిప్రియమైన అక్కయ్య సుధ వివాహం ఐయిదువేల కట్నంతో, తమ అంతస్తుకూ, అర్హతకూ తగకూడే వరుడితో జరిపించారు.

వారి దాంపత్యం మూడుపూవులూ ఆరు కాయలుగా సబాడే వసంతాల్ని చూసింది. వారి సౌఖ్య సంతోషాల్ని చూచైనా అంత కష్టాల్లోనూ తను కొద్దిపాటి ఉపశమనాన్ని పొందుతూ శ్రద్ధగా కాలేజీలో చదివేవాడు.

వారి దాంపత్యానికి చిహ్నంగా ముద్దులొలికే సంవత్సరవు పాపాయి నిత్యమూ తన ఒళ్ళల్లో కదులాడేవాడు.

విధి—వక్రించింది.

తన అక్కయ్య జీవితం అంధకార బంధురమైంది. అక్కయ్యకు టి. బి. సోకింది. బావగారు చేయవలసిన ప్రయత్నాలన్నీ చేసారు. కానీ, వేలనూ, లక్షల్నీ కోరే ఆ వ్యాధినుండి అక్కయ్యను కాపాడుకోలేకపోయాడు. తను గానీ, తండ్రి గానీ అక్కయ్యకు ఏవిధంగానూ సహాయపడలేకపోయారు. కారణం! కేవలం ఆర్థిక లోపం. అలాగే అక్కయ్య నందనవనంలాంటి జీవితం నల్లద్రాక్ష శిధిలాలుగా గాల్చింది. విధి కబంధ క్రూర హస్తాల్లో శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంది. తమ చేజేతులా అక్కయ్యను మృత్యుదేవత కర్పించారు. ఇలా సాగుతున్న మధు ఆలోచనలకు రోడ్డుపై ఎదురుగా వస్తున్న ఏదో వాహనం లైట్లు ఫుల్ స్పీడు వేసాయి.

మరో నిముషంలో స్క్రూమని ఒక లారీ కారును క్రాసు చేస్తూ వెళ్ళిపోయింది. లారీకి పైడిస్తూ కదలిన కుదుపుకి అంతవరకూ అతడి కనుకొలకుల్లో నిలచిన కన్నీటిబిందువులు చేరి టప్ టప్ మంటూ స్టీరింగ్‌పైనున్న చేతిపై వేడిగా రాలాయి.

ఒక్క క్షణం మధు తృళ్ళిపడ్డాడు. అంతలో అతడి పెదాలపై చిరునవ్వు యథాస్థానాన్ని పొందింది.

తిరిగి టైం చూసుకొన్నాడు. ఒంటిగంట కావస్తోంది.

బయట ప్రకృతి కన్య కొద్దిగా శాంతించినట్లుంది. నీలాకాశంలో నెలరేడు ప్రశాంతంగా పరుగులిడుతున్నాడు. వర్షం జల్లు జల్లుగా కురుస్తోంది. చలి తగ్గుముఖం పడుతోంది.

మధు మళ్ళీ ఒక సిగరెట్ వెలిగించాడు.

తన జీవిత పుటల్ని నెమరు వేసికోవటం అతడికి ఆనందాన్నిస్తుందో, వ్యధనే కలిగిస్తుందో వూహించటం కష్టం.

తిరిగి గత స్మృతుల్లోకి జేరిపోయాడు. అలా అక్కయ్య జీవితకుసుమాన్ని నిర్దాక్షిణ్యంగా నేలరాచిన విధి అంతటితో తృప్తి జెందలేకపోయింది.

తన బి. ఏ. ఫైనలియర్‌లో మరో పది సంవత్సరాలు జీవించగలిగే తన తండ్రినీ బలిగొంది. తనకున్న ఆ ఒక్క ఆశ్రయాన్నీ లాక్కొని నిరాశ్రయుణ్ణిగావించింది. జీవితంలో యిన్ని దెబ్బల్నీ వోర్పుతో అంతవరకూ సహించి, వోర్పూ వోదార్పూ నశించి, మృత్యుదేవత సాహ్వానిస్తూ శోకమూర్తియైన తన తల్లీ తనూ మిగిలారు—జీవితపు బాటపై నిరాధారంగా.

ఎలాగో తను బి. ఏ. పూర్తి చేసి పట్టా పుచ్చుకున్నాడు. ఆ తరుణంలో కూడా తనే విధంగానూ సంతోషించలేకపోయాడు.

తన ఆనందానుభూతులకు కారకులయ్యే వ్యక్తి యీ విశాల విశ్వంలో ఎవ్వరూ లేరు. అందుకు తను కించిత్తు కూడా బాధపడలేదు. తను సంతోషింపజేయ్యాల్సిన వ్యక్తి తన తల్లి ఉంది. కనీసం యీ వృద్ధాప్యంలోనైనా ఆమెను సుఖపెటి తన ధర్మాన్ని నిర్వర్తించాలని ఉవ్విళ్ళూరాడు. అందు కాధారంగా తన బియ్యే చదువు సహాయకారిగా నిలుస్తుందనీ, తన కోర్కె నెరవేరుతుందనీ మురిసి పోయాడు.

కానీ, అది భ్రమగా రూపొందింది.

నిరుద్యోగిగా ఒక సంవత్సరం గడిపాడు. తనకు నచ్చి, తన కోర్కెల్ని సఫలం చేయుగలిగే ఉద్యోగమేదీ లభించలేదు.

మానవుడి నిరీక్షణలో కాలం పరుగు మానదు. నిత్య జీవితావసరాల కోసం తను హైదరాబాదులో గుమాస్తా గిరిని ఆహ్వానించక తప్పలేదు. తల్లికోసం తన వ్యక్తిత్వాన్నీ, ఆశయాల్నీ కొంతవరకూ సడలించుకోగల్గినా తన హృదయం, విధి తమ కుటుంబంపై సలిపిన వికృత నాట్యాన్ని మరువలేకపోయింది.

ఆనాటినుండీ ప్రతీకారం, స్వార్థం, ఏహ్యత తన హృదయకుహరాల్లో జనించాయి. ఎవరివిూదో ? ఎందుకో? తనకే తెలియదు.

ఈ లోకంలోని ప్రతి వ్యక్తిపై అసూయా ద్వేషాల్ని నింపుకున్నాడు. స్వార్థం, ఉన్నతి తన లక్ష్యాలయ్యాయి. వీటిని సాధించగలిగేదుకు ముఖ్యాయుధం డబ్బు... ఎలాగైనా దాన్ని దాసోహం చేసుకోవాలి.

లేని విలువల్నీ, అంతస్తునూ, ఆనందాన్నీ యివ్వగలిగేది యీ ప్రపంచంలో ఒక్కటే. అదే ధనం. తన కది బానిస కావాలి. తన దృష్టి నంతా ఒకే ఒక లక్ష్యసాధనపై కేంద్రీకరించాడు. 'దేనికైనా అదృష్టం కలిసిరావాలి' అనే సిద్ధాంతంపై తనకు నమ్మకంలేదు. ఆ అదృష్టాన్ని వెదుక్కుంటూ తనే బయల్దేరాడు.

అదృష్టం, అవకాశం కలసి వచ్చాయి. కాదు—తనే వాటిని సృష్టించికొన్నాడు.

హైదరాబాదులో పెద్ద ధనికుడైన రమణారావుతో తనకు పరిచయం కలిగింది. ఆ పరిచయాన్ని సద్వినియోగ పరుచుకున్నాడు. తరచూ తనవాళి ంటికి వెళ్ళేవాడు. అతడికి బంధువులుగానీ, ఆప్తులుగానీ ఎవరూ లేరు. ఉన్నదల్లా ఒకే ఒక కూతురు అనూరాధ. ఇరవై రెండు వసంతాలు నిండినా అనూరాధ అవివాహితగానే ఉండటం తన కనుకూలించింది. అనుభవించి ఆనందించేందుకు అన్ని హంగులూ ఉన్నా ఎప్పుడూ నైరాశ్యంతో ఏదో బాధను పడుతున్నట్లు తోచే అనూరాధ తన నాకర్షించింది. ఆమె అందం తనను బంధించి వేసేది. తమ యిరువురి మధ్యా అనురాగం మొలకలెత్తి చిగురించింది.

కాని, తనకా అనురాగం వెనుక మరేదో లక్ష్యం తళుక్కుమనేది. రమణారావుగారు ఏవిధంగానూ అభ్యంతర పరచలేదు. తన కూతురి సుఖాన్నే కాంక్షిస్తూ తమ యిరువురి జీవితాల్నీ ముడివేసాడు. తను అనూరాధ భర్తగా అంతటి సంపత్తికీ ఏకైక వారసుడుగా స్థానాన్ని ఆక్రమించగలిగాడు

తన లక్ష్యం తనగాహించిన దానికన్నా సులభతరంగానే పరిష్కరింపబడింది.

ఇప్పటికి వివాహం జరిగి రెండు సంవత్సరాలైంది.

తన ఆశయాలూ కోర్కెలూ సఫలత కొచ్చాయి.

ఈ రెండు సంవత్సరాలుగా సుఖ శాంతుల

కొలవాలవ్వింది తన జీవితం. తన అంతస్తూ, అర్హతలూ కలలో కూడా వూహించలేని స్థానాన్ని చేరుకున్నాయి.

తన భార్య అనూరాధకు తనంటే ఎనలేని ప్రేమానురాగాలు. తమ దాంపత్యం అన్యోన్యంగా, ఆనందంగా గడుస్తూంది.

అనూరాధ అందమైన నీలి కళ్లల్లో అప్పుడప్పుడూ అర్థంకాని భావ తరంగాలు క్షణకాలం మెరిసి మాయమవుతాయి. తన నుండి దేన్నో దాస్తున్నట్లూ, ఏమో చెప్పాలని తహతహపడుతూ చెప్పలేని నిస్సహాయ స్థితిలో వూగిసలాడే ఆ అంతర్యం అర్థమవటంలేదు. ఈ రెండు సంవత్సరాలుగా యీ సంఘటనలో మార్పు లేదు.

ప్రస్తుతం 'అనూ' నిండు గర్భవతి. రేపో మాపో ప్రసవించబోతోంది. ఈ సమయంలో తనక్కడుండటం యెంతైనా అవసరం. కానీ, బాల్యమిత్రుడూ, తన నెన్నో సమయాల్లో ఆదుకున్న రామం వివాహం తనకో విధంగా ముఖ్యమే."

మధు ఆలోచనా స్రవంతి కారు విజయవాడ సమీపించటంతో ఆగిపోయింది. బరువుగా నిట్టూర్చాడు.

కారును స్లో చేస్తూ సిటీలోకి ప్రవేశించాడు.

మధు విజయవాడ రాక పది సంవత్సరాలైంది. రామం, తనూ హైస్కూల్లో యిక్కడే చదివారు. తరువాత కాలేజీ చదువు 'విశాఖ' లో ముగించారు.

అడ్రసు ఉండటంవల్ల మధు గాంధీ నగరంలోని రామం భవంతిని సులభంగానే కనుక్కోగలిగాడు. సన్నాయి సంగీతం, ఫిల్ము రికార్డుల మోతతో రకరకాల లైట్ల కాంతిలో వెలుగుతూంది పెళ్లి పందిరి.

అంత పెద్ద అంబాసిడర్ కారును చూడగానే పిల్లలూ, కొందరు పెద్దలూ సమీపాని కొచ్చారు. పరస్పర పరిచయాలు అయ్యాక వాళ్లు మధును లోనికి తీసుకెళ్లారు.

లోపల తన గదిలో నున్న రామం మధు వచ్చిన వార్త వినటంతో ఇంచుమించు పరుగెడుతూ వచ్చాడు.

"హల్లో మధూ! వెరీ గ్లాడ్! వెరీగ్లాడ్" అంటూ ఆప్యాయంగా మధును కౌగిలించుకొన్నాడు.

నెమ్మదిగా రామం కౌగిలినుండి విడివడి—

"ఇదేమిట్రా ? కొంపదీసి....నన్నే పెళ్లి కొడుకు ననుకున్నావా ? ఏమిటం" టూ జోక్ విసిరాడు మధు. ఆమాటకందరూ కడుపుబ్బ నవ్వారు.

"పోరా ! నీ వెంతగా మారినా, నీ అవాకులూ, చవాకులూ వాగటం మాత్రం మారలే!" అంటూ రామం ఎత్తిపొడిచాడు.

"అబ్బో ! అప్పటికి అయ్యగారే మహా మారినట్లు ! ఇంతకూ నిన్నిలా మార్చిందెవర్రా?" మధు ధోరణిలా సాగుతే తన పరువుకే భంగమని గ్రహించిన రామం మధు రెక్కపుచ్చుకొని తన గదిలోకి లాక్కువెళ్లాడు.

ఇద్దరూ గదిలోని ఖరీదైన సోఫాలపై ఆసీనులయ్యారు.

"ఏరా ! రామం. ఈమధ్య బొత్తిగా ఉత్తరాలు కూడా వ్రాయటం మరచావ్! నా పెళ్లికి నీవు రాలేకపోయినా....నీ పెళ్లికి నేను రావాల్సి వచ్చింది." అన్నాడు మధు.

"ఫరవాలేదురా ! నాలుగేళ్ల కోసారి యిలాగే కలుస్తూంటాంలే. కళ్లతో చూడలేకపోయినా, అప్పుడప్పుడూ నిన్ను ఉత్తరాల్లో చూస్తున్నాగా" అంటూ నవ్వాడు రామం.

అంతటితో కాఫీ వగైరాలు ముగించి మధును ఉదయం ముహూర్తం వరకూ రెస్టు తీసుకోమని గది చూపాడు రామం.

* * *

ఉదయం ఆరు గంటలకు పెళ్లి బ్యాండు మోత. నిద్రిస్తున్న మధుకు మేలుకొలుపు పాడింది.

నిద్రలేచి స్నానపానాదులు ముగించాడు మధు.

తొమ్మిది గంటలకే ముహూర్తం కాబట్టి అందరూ హడావిడిగా ఎవరి పనుల్లో వాళ్లుండిపోవటం జరిగింది. రామం మధుకు ఒకటీ రెండుసార్లు కనబడ్డాడు. తొమ్మిది గంటలకు మాంగళ్యధారణ జరిగింది. మధు దంపతు లిద్దరికీ శుభాశీస్సులతో విలువైన కానుకల్ని సమర్పించాడు.

రామాని కనువైన అర్ధాంగే లభించిందని సంతోషాన్ని ప్రకటించాడు మధు. ఘనంగా విందు భోజనం ఆరగించాడు.


మధును రెండు మూడ్రోజు లక్కడే ఉండమన్నాడు రామం.

కానీ, మధు ఇంటివద్ద తన భార్య పరిస్థితి చెప్పి తనెలాగైనా మరునాటికి హైదరాబాదు చేరాలనటంతో మరి బలవంతపరచలేకపోయాడు.

* * *

రాత్రి 8 గంటలకు మధు హైదరాబాదుకు తిరుగు ప్రయాణం పెట్టుకున్నాడు.

బయల్దేరబోతూ ప్రక్కనే ఉన్న రామంతో



పరిష్కారం

మధు "అప్పుడప్పుడూ ఉత్తరాలు వ్రాస్తూ ఉండా''' అన్నాడు.

''అలాగే మధూ'' రామం జవాబు.

అంతలో మధు కేదో గుర్తుకొచ్చి రామం భుజం తట్టి—

"మనం విశాఖపట్నంలో తీయించుకొన్న ఫోటో కాపీ ఎక్కడో పారేసుకున్నా(న్నా)ను ! మరొకటి నీవద్ద ఉంటే యివ్వు'' అన్నాడు.

నాదగ్గ రింకా రెండు కాపీ లుండాలి! ఒకటి పట్టుకెళ్ళువుగాని రా! అలాగే నీకు మరి కొన్ని ఫోటోల్ని చూపిస్తా'' నంటూ మధును ఒక గదిలోకి తీసుకెళ్ళాడు రామం.

రామం గదిలో బీరువా తెరచి తాను ఫోటో కాపీల కోసం వెదుకసాగాడు.

మధు గది మధ్యలో నిలబడి గోడలకు వ్రేలాడుతున్న ఫోటోల్ని చూడసాగాడు. అతడి చూపు లొక ఫోటోపై అలాగే నిలిచిపోయ్యాయి. ఒక్క క్షణం. తన కళ్ళు నా ఫోటో నుండి మరల్చుకోవటం కష్టమైంది మధుకు.

ఇంతలో రామం చేతిలో దొరికిన కాపీల్ని పట్టుకొని మధు ప్రక్కకెళ్ళి నిలుచున్నాడు. మధు చూపులు గోడనున్న ఆ ఫోటో పైనే ఉండటాన్ని పరికించాడు.

''ఏరా ! ఆ ఫోటో నలా చూస్తున్నావ్? అతనొక పేరుమోసిన వేటగాడట. ఆ చేతిలో తుపాకీ చూడు ! అర్జునుడి బాణమైనా గురి తప్పవచ్చు గాని అతడి గురికి ఎదురు లేదట. పాపం! ఆ నిపుణతే అతన్నొక హంతకుడిగా నిరూపించింది...'' ఆపకుండా ఇంకా ఆ ఫోటోను గురించి వ్యాఖ్యానించ బోతూన్న రామం ''చాలు రామం ! చాలు ! ఇక చెప్పకు'' అంటూ దీర్ఘంగా నిట్టూర్చిన మధుకేసి సాశ్చర్యంగా చూస్తూ.....

''ఏరా ! అతడు నీకు తెలుసా ?'' అన్నాడు. ఆ ప్రశ్నతో త్ర్ఌళ్ళిపడ్డ మధు ''ఆఁ.... తెలియదు'' అన్నాడు.

ఇరువురిమధ్యా ఒక క్షణం మౌనం నెలకొంది.

మౌనాన్ని భంగపరుస్తూ మధు ''రామం....ఆ ఫోటోలోని వ్యక్తి గురించి సమగ్రంగా నీకు తెలిస్తే చెప్పు. వినాలని కుతూహలంగా ఉంది'' అనటంతో అతడి కోరికలోని ఆంతర్యాన్ని తెలుసుకోలేక రామం ''నీకు పరిచయంలేని వ్యక్తి గురించి అంతటి ఆకాంక్ష ఎందుకో నా కర్థమవటం లేదు. అయినా అతన్ని గురించి నాకు తెలిసింది చాలా కొద్ది. మా నాన్నగారి స్నేహితుడు కాబట్టి వారి నడిగితే విపులంగా చెప్పగలరు. వెళ్దాంరా'' అంటూ మధుతో ఆ గదినుండి నిష్క్రమించాడు రామం.


* * *

రామం మధూ వసారాలో చెరో కుర్చీలో కూర్చున్నారు. వారి కెదురుగా పడక కుర్చీలో కూర్చొని రామం తండ్రి సూర్యనారాయణగారు మధు నుద్దేశిస్తూ ఆ ఫోటోలోని వ్యక్తి కథ చెప్పసాగారు.

''మధు బాబూ ! నీవు ఫోటోలో చూచిన


(47 వ పేజీ చూడండి)

భారీ కొలతలు




వైజ్ఞానికులు ప్రయోగశాలలో తీసే కొలతలు సున్నితమైతే అవుతాయిగాని పిన్నపైజాలవే అవుతాయి ఈనాడు. అలాగని భారీకొలతలతో వైజ్ఞానికులకు పని లేదను కోరాదు. మాటకి భూమి గోళమంటున్నాము కదా, భూగోళము చుట్టుకొలత—పండు ప్రదక్షిణదూరము— ఎంత వుంటుందీ? క్రీస్తుశకారంభ కాలములో అలెగ్జాండ్రియా నగరపువిజ్ఞాని ఎరాటోస్థనీసు భూమియొక్క చుట్టుకొలతను మొట్టమొదట లెక్కగట్టేడు. సూర్యుడు బహుదూరమున ఉండుటచేత సూర్యకిరణములు భూమి అంతటికీ సమానాంతరముగా (Parallel)నే చేరుతున్నాయని హెచ్చరిక చేశాడు అతడు. అయితే ఈజిప్టులోని (ఆనాటి) సైను నగరపు నూతిలోనికి సూర్యరశ్మి లంబ రేఖలో వున్నగా ప్రవేశించే క్షణంలో అలెగ్జాండ్రియాలో సూత్రము (ఒకతాడుకి రాయిగట్టి వేలాడదీస్తే అలాగా సూచించే) లంబసూత్రము (Vertical line) నకు సుమారు ఏడు డిగ్రీల కోణములో సూర్యరశ్మి వస్తున్నదని అతడు గుర్తించాడు.

పటములోనిది 'భూగోళము. 'సై' అన్న చుక్క సైను నగరము. సూర్యరశ్మి ఒక క్షణములో ఈ నగరపు నూతిలో లంబము (Vertical) గా ప్రవేశించినది. ఆక్షణము లోనే 'అ' అన్న అలెగ్జాండ్రియా నగరములో అక్కడి లంబరేఖ 'అ'కు ఏడు డిగ్రీల కోణముతో ప్రవేశించినది. క్షేత్రగణిత సూత్రాల ప్రకారము అలెగ్జాండ్రియానుంచీ, సైను నగరమునుంచి భూమియొక్క కేంద్రమునకు గీసిన గీతల నడిమి కోణము కూడా ఈ ఏడు డిగ్రీలే అవుతుంది. అలెగ్జాం



డ్రియా, సైను నగరముల నడిమి దూరము, 5000 స్టేడ్స్ (ఆనాటి కొలత). అనగా భూమి కేంద్రముకడ ఏడు డిగ్రీల కోణము పొడిచే దూరము 5000 స్టేడ్స్ అన్న మాట. మరి 360 డిగ్రీల కోణము పొడిచే భూమి మొత్తపు చుట్టుకొలత ఎంత కాగలదూ? ఎరాటోస్థనీసు లెక్కగట్టి భూమి చుట్టుకొలత 2,52,000 స్టేడ్స్, అనగా ఈనాటి 24,662 మైళ్లు అనితేల్చినాడు. ఆధునికుల కొలతలనుబట్టి ధ్రువముల మీదుగా భూమి చుట్టుకొలత 24,819 మైళ్లనీన్నీ, భూమధ్యరేఖ కడ 24,902 మైళ్లనీన్నీ వచ్చినది. ఆనాటి ఎరాటోస్థనీసు కొలత సూక్ష్మంలో ఒక శాతంకంటె పొరపాటు కాలేదు!


భూమిమీద గాలి ఎంతఎత్తు వుంటుంది అన్న ప్రశ్నకి జవాబు ఎలాగ చెప్పేరూ? మూడు విధాలుగా కొలతలుతీసి చెప్పేరు. మొదటి పద్ధతి మేఘాలూ, ఉల్కలూ ఎత్తు కనుక్కోవడము. 'గ' అన్నది ఒక మేఘం కాని. 'క' 'ఖ' అన్న చోట్లనుంచి ఒకే సమయములో ఇద్దరు శాస్త్రజ్ఞులు ఆ మేఘాన్ని



ఏ కోణములో ఉన్నదో కొలుస్తారు. 'గఖక' అన్న కోణమూ 'గకఖ' అన్న కోణమూ తెలుస్తాయి. వారిద్దరికీ నడుమ ఉన్న దూరము 'కఖ' తెలుసును కనుక అనుకూలమ్మైన స్కేలు ఎంచుకొని 'గకఖ' అన్న త్రిభుజము నిర్మిస్తారు. ఇప్పుడు 'గ' నుంచి 'కఖ'ను పొడిగించిన రేఖమీదకి లంబరేఖను దించితే 'గమ' గీత పొడవునుబట్టి మేఘము ఎంత ఎత్తున వున్నదో లెక్కగట్ట వచ్చును.

ఉల్కలనుబట్టి లెక్కగట్టడము కూడా ఈ పద్ధతిలోనే. ఉల్క అంటే గ్రహశకలం వంటి పదార్థమే. అది భూమిమీది గాలిలో దూసుకుపోయేటప్పుడు ఆ రాపిడికి కనబడే వెలుగు గీతలాగ తోస్తుంది. ఒక్కొక్కప్పుడు ఆ రాపిడి వేడిమి పదార్థమంతా కరిగి, ఆవిరిలాగ అయిపోయి మాయమైపోతూ వుంటుంది. లేదా వెలుగుతూ భూమిమీదపడే దాకా మిగిలి వేగంవల్ల భూమిలోకి చొచ్చుకుపోతూవుంటుంది. వెలుగుతూ ఉల్క రాలుతూన్నప్పుడు, ఇందాకటిలాగే, ఇద్దరు శాస్త్రజ్ఞులు ఒకే క్షణములో ఆ ఉల్క కనబడే కోణమును కొలవవచ్చును. వారిద్దరికీ టెలిఫోను ద్వారా కాల నిర్దేశము జరగవచ్చును. రెండు కోణాలూ, వారిద్దరి మధ్యదూరమూ తెలిస్తే ఇందాకటిలాగ త్రిభుజమును నిర్మించి ఉల్క ఎత్తు అనగా గాలి ఎత్తు లెక్కగట్ట వచ్చును. గాలి తగిలిన తర్వాతనే రాపిడీ, వెలుగూ పుట్టగలవు గదా!

రెండోపద్ధతి సంజ వెలుగు పోయే కాలాన్నిబట్టి పనిచేస్తుంది.



వైజ్ఞానిక గాథాశతి

పటములో లోపలి వర్తులముభూమి. పై వర్తులము గాలి ఆవరణ. ఒక వ్యక్తి 'య' దగ్గర ఉన్నప్పుడు సూర్యాస్తమయము చూస్తాడు. అతడు 'ర' దగ్గరకు—భూమి తన చుట్టూ తాను తిరిగే భ్రమణముతో—చేరేవరకూ 'సూ' అనే సూర్యుని వెల్తురు గాలి పొరలో ఉన్న గాలి కణాలవల్ల చెదర్చ (Scatter) బడి సంజ వెలుగుగా గోచరిస్తుంది. అతడు 'ర'ను దాటితే చీకటిలోకి పోతాడు.

భూమిమీద 'య' దగ్గర మనిషి 'ర' దగ్గరకు వచ్చేవరకూ సంధ్య వెలుగు ఉంటుంది. ఈకాలమును కొలిస్తే, వర్తుల మార్గంలో 'యర'లకు ఉన్న దూరము తెలుస్తుంది. 'కేరయ' అన్న వర్తులపు తునకనూ, 'కేరలయ' అన్న చతుర్భుజమునూ 'చల' అన్న ఎత్తునూ బొమ్మవ్రాసి లెక్కగట్టవచ్చును. 'లచ' అన్నదే గాలి పొర దళసరి. అనగా యెత్తు. ●

రెండూ, రెండూ, నాలుగు...! 'డాక్టర్' జవాబు

ఈ శీర్షికలో "ఒక తరమువారి గుణగుణాలు వారి పిల్లలకు అందడములో సూత్రము ఏదైనా ఉన్నదా" అని అన్వేషించిన మెండెలు గాథనూ, ఆ గుణాలు సంక్రమించే రీతిని, 35వ గాథలో వివరించ యత్నించాను. జె. కోనేటిరావుగారట, 20 ఏండ్ల నుండి జంతుశాస్త్రము బోధిస్తున్నారట, వారు బోధించిన రీతిగానూ టెక్స్టు బుక్కులలో ఉన్నట్టుగానూ నేను రాయలేదని కోపించి విమర్శించారు. వారు నా వ్యాసములోని వివరణల్ని పరిశీలనగా చదవలేదూ, నా ఉద్దేశ్యమును గ్రహించ ప్రయత్నించనూ లేదు. విద్యార్థి వ్రాసిన పరీక్ష పేపరు మీదనో, నోటుబుక్కు మీదనో రిమార్కులు వ్రాసినట్లు వ్రాశారు. నేను 10—12—65 'పత్రిక' లో జవాబు వ్రాస్తూ పారంపర్య ధర్మాలు రెండో తరానికి దిగవచ్చే కీలకాన్ని 'రెండూ రెండూ నాలుగూ' అని చెప్పేనని వివరించాను. అది వారికి ఎంతమట్టుకు అందిందో నాకు సందేహమే. మళ్లీ మొదటికి వచ్చి, "ఈయన ఉద్దేశ్య మేమై ఉంటుంది" అని ఆలోచించకుండా సవాళ్లు విసిరేరు 31—12—65 పత్రికలో.


మెండెలు '22 రకాల బటానీ మొక్కల్ని పెంచి' పరిశోధించాడని నేను రాశాను. అది సరికాదన్నారు వారు. నేను నా జవాబులో "మేము 22 అంకెను సృష్టించలేదు. గ్రంథాల్లో చూచినదే" అని నేను చెప్పేను. వారు "వృత్తిరీత్యా గాని, కుతూహలంతో గాని చదివిన ఏజెనెటిక్సు గ్రంథంలోను ఇది లేదు. గ్రంథాల్లో చూసినదే అని చెప్పే దానికి బదులు వారి ప్రామాణిక గ్రంథాన్ని ఉదహరిస్తే..." అంటూ సవాలు విసిరేరు. మళ్లి నట్టా, "డాక్టరుగారి ప్రతిభను గురించి గాని, సామర్థ్యం గురించి గాని సందేహపడేటంత వాణ్ణిగాను"ట. నేను, సాటి అధ్యాపకులు గదా అని 'ఆ అంకె నేను సృష్టించలేదు' అంటిని. అమాటే నమ్మలేకపోయారు! వారికిటూ, డాక్టరు గారిని గురించిటూ, ఏమేమిటోనట! ఏమీ అవసరములేదు. నా ఉద్దేశ్యమునే గమనించ యత్నించనివారు, తమ పాఠ్య పుస్తకాలూ వాటిలోని సూత్రాలూ మట్టుకే సర్వమూ అనుకుంటూ సామాన్యులకు మొత్తపు సత్యాలు చెప్పడానికి తాము యత్నించి కృతకృత్యు లవడానికి బదులు, ఇంకొకరు చెప్పిన దానిని ధాష్టీకపు సవాళ్లకు ఎరచేసే మన్నన లేవీ నాకు వద్దు. నేను 22 రకాల బటానీ మొక్కల సంగతిని డి. ఎస్.సి.,పి. హెచ్. డి. గల డబ్ల్యు. ఎ. లోనీ, రైన్‌హార్టు కంపెనీ వారికని వ్రాసిన 'బయాలజీ ఎండ్ ఇట్స్ మేకర్స్' గ్రంథంలో 315పుటలో చూచాను. ఇది వారు వృత్తిరీత్యా చూచి ఉండగలిగిన పుస్తకమే. ఇక జయంట్స్ ఆఫ్ సైన్స్' అన్న గ్రంథంలోనూ ఉన్నది. దానిని కుతూహలంతోనైనా చూచి ఉండవచ్చును. 'ఏ.... గ్రంథంలోనూ లేద'ట! ఏమి ధీమా!

"రెండూ రెండూ నాలుగూ" అన్నది టెక్స్టు బుక్కులలోని సూత్రముకాదు. 1:2:1 అన్న పాఠ్యగ్రంథ సూత్రాన్ని నేను కొంచెము ప్రపంచించి 2:4:2 అన్నట్టు 'ఇవి రెండూ అవి రెండూ మిశ్రమాలూ నాలుగూ' అన్న వరబడిని చెప్పేను. "ఇది మెండెలు సూత్రమని ఎక్కడా లేదు" అంటూ మళ్లీ మళ్లీ ఆ మాట వ్రాస్తున్నారు వారు. ఈ 1:2:1 అన్నది ఎన్నో మొక్కల్ని పరిశీలించి తేల్చినది. 4 పట్టి పరిశీలిస్తే ఈ సూత్రము సిద్ధించక పోవచ్చు. కొంత సంస్కారము పొందిన కాలేజి విద్యార్థులు తార్కిక పద్ధతిలో ఈ నిష్పత్తిని అర్థం చేసుకుంటారు. సామాన్యులకు చెప్పేటప్పుడు 'అవి రెండూ ఇవి రెండూ మిశ్రమాలు నాలుగూ' అని, అనుభవము య్యే పద్ధతిలో చెపితే ఆ నిష్పత్తి వారి మనస్సుకు అని తెలుస్తుందని నేను అలాగ చెప్పేను. ఇక్కడ నేను బోధింప నెంచినది నిష్పత్తిని, 'సూత్రము' ను కాదు. అందుకనే, నా 35వ కథలో మొట్టమొదట "నిష్పత్తి" అని చెప్పి తర్వాత వాక్యములో అది ఒక 'సత్యము' అని చెప్పి తరవాత 'సూత్రము' కూడా నని సూచించాను. నేను పాఠము కాదు చెప్పబూనినది. కోనేటిరావుగారికి "ఈయన ఇలాగ ఎందుకు చెప్పి ఉంటాడు" అన్న ఆలోచన కలగనేలేదు. చేతులోనిది ఎర్ర పెనసలు! 'రెండూ రెండూ నాలుగూ' అన్నది ఎక్కడా లేదన్నారు. ఆ రూపంలోనే చెప్పారు 'జయంట్స్ ఆఫ్ సైన్స్' రచయితలు. 'నేను మెండెలు సూత్రము ఇదీ' అనలేదు. వివరిస్తూ చెప్పేను 'రెండూ రెండూ నాలుగూ' అని. "అతి అసందర్భంగా" కన బడిందని వారంటే, అది నా లోపము స్వాత్రము కాదంటాను.

తరవాత "సంపూర్ణప్రబలత్వమూ అసంపూర్ణప్రబలత్వమూ" అంటూ లెక్చరు ప్రారంభించారు వారు. నేను ఒక్క పుటలో మూల సత్యాలు చెప్పాలని ఉద్యమించాను గాని మెండెలు పరిశోధనను తార్కిక పద్ధతిని లెక్చరరులాగ ఒక వరుసలో చెప్ప యత్నించలేదు. మొత్తానికి నేను చెప్ప దలచుకున్నదే శీర్షికగా పెట్టాను. రెండు ప్రబలత్వాలూ పరంపరకు అందివచ్చే ధర్మ సంక్రమణమును గురించి మొత్తానికి తేల్చేదదే. స్వచ్ఛగుణమున్న రెండు రకాల్ని కలిపితే

45 వ పేజీ చూడండి

కరుణ



కొండముది శ్రీరామచంద్రమూర్తి

జరిగిన కథ

జమదగ్ని భార్య శారదాంబ తన కుమారుడు ప్రసన్నతోబాటు విశ్వనాథంగారమ్మాయి కరుణను కూడా పెంచి పెద్దచేస్తుంది. పెద్దకుమారుడైన మన్మథను జమదగ్ని తమ్ముడు సంపతి పెంచుకుంటాడు. మన్మథ పెళ్ళి విషయం ప్రస్తావిస్తాడు సంపతి. కరుణను మన్మథ [illegible] చేసుకోవాలని జమదగ్ని కోరినాకూడా, కరుణ ప్రసన్నలు ప్రేమించుకున్నందువల్ల ప్రసన్నకే కరుణ భార్య కావాలని పట్టుపడతాడు విశ్వనాథం. కరుణను ప్రసన్నకే ఇచ్చి చేయడానికి మన్మథ ఇష్టపడతాడు. ఈ పరిస్థితి పూర్తిగా విశ్వనాథానికి వివరిస్తాడు జమదగ్ని. అయినా విశ్వనాథం ప్రసన్నకే కరుణను [illegible] వివాహం జరిపించి సహాయకుడౌతాడు జమదగ్ని.

14

అప్పుడే కోసిన పచ్చి తాటాకులతో ఇంటి ముందు పందిరి వేయించాడు విశ్వనాథం. ఆ వూళ్ళోకల్లా చాలా బాగా [illegible], బ్యాండూ వాయిస్తారని పేరెన్నికగన్న వాద్యగాళ్ళనే మేళానికి కుదిర్చాడు. విడిదిలో ఏ లోపమూ రాకుండా అన్ని ఏర్పాట్లు స్వయంగా చూసుకున్నాడు. [illegible] పురోహితులను,— స్వచ్ఛమైన స్వరం పల్కేవాళ్ళను, శాస్త్రం తెలిసినవాళ్ళను— మాట్లాడుకున్నాడు. అందరు బంధువులనూ స్వయంగా వెళ్ళి పిల్చి ఆహ్వానించి, పెళ్ళికి తరలి వచ్చేట్లు చేశాడు. స్నేహితుల విషయంలో మరింత శ్రద్ధ తీసుకున్నాడు. పెళ్ళినాటి రాత్రి హో[illegible] కచేరీ ఏర్పాటు చేయించాడు. ఏర్పాట్లు [illegible] మధ్యలో కురిసిన వర్షం భంగం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నాడు. కరుణకూ, ప్రసన్నకూ వివాహం ఘనంగా జరిపించాడు.

ఎంత ఘనంగా జరిపించినా, లోకం కాదా, లోపాన్ని ఎత్తి చూపించక మానుతుంది గనుకనా?— వచ్చిన వాళ్ళు వీళ్ళూ, "అల్లుడికేం పెట్టారమ్మా?" అని అడగనూ అడిగారు, బోసి మెడ చూసి, పెదవి విరవనూ విరిచారు.

"అత్తారయితే అంత ఉన్నవారు కాదన్న మాట!" అన్నది ఓ ఇల్లాలు.

"పిల్లవాణ్ణి చూసి ఇచ్చి ఉంటారు. ఆఁ! ఏం పిల్లాడో!— పెళ్ళికూతురు ముందు దిగదుడుపే!" అన్నది మరో [illegible] వయస్కురాలు, పెదవి విరిచి.

"ఏమోలే! ఎవరో ఒకరు—వాళ్ళిద్దరూ తమ బ్రతుకులు తాము బ్రతికి, పిల్లా జెల్లాతో సుఖంగా ఉంటే అంతే చాలు." అని సమన్వయించాడు. తల నెరిసిన మరో పెద్దమనిషి.

ఆ మాటలన్నీ శారదాంబ చెవులకు కూడా వినబడ్డాయి. ఆమె తల పాతాళానికి క్రుంగిపోయింది. అవమానం విన్న క్షణంలో, ఆమె కోపం కట్టలు తెంచుకు బయటపడ్డది. జమదగ్ని పడుకున్న మేడమీదకు భద్రకాళిలా ప్రవేశించి, "బయటే ఎవ్వరు కాదు— ఎంత అవమానమో చూశారా? నగలు పెట్టలేక పోయామని, అందరూ మనను చిన్నచూపు చూసేవాళ్ళే! డబ్బు తినేసి, సంగనాచుల్లా కూచున్నామని అందరూ మనను దెప్పేవాళ్ళే!— ఏం ఖర్మ పట్టిందని మనకు?— పోనీ, ఆయన ఇవ్వలేదనుకొందామా అంటే, రెండు వేలకు పైగా లాంఛనాలకే ఇచ్చె కదా, మనది కాదూ తప్పు?— ఆరోజుదాకా, ఇదిగో వస్తోంది డబ్బు, అదిగో వస్తోంది డబ్బు అంటూ ఎన్ను మభ్యపెట్టారు. అయినా [illegible] పెళ్ళిలో వచ్చిన డబ్బు పెళ్ళి కాకుండానే [illegible]కోసం ఖర్చు పెట్టేసి, [illegible] పొందుదామని కాక పోతే దేనికోసం ఇదంతా?"

జమదగ్ని చెవు లోరగిల పెట్టుకొని విన్నాడు. ఆయనకు ఏమీ చెప్పడానికీ తోచలేదు. సర్వ రక్తనాళాలూ స్తంభించి పోయినట్లయింది. ఇంతవరకూ [illegible] ఇంత ఆవిధంగా తన యెదుట మాట్లాడలేదు. [illegible] ఎంత చెప్తే అంత. తన [illegible], తన ప్రాణం. ఇప్పుడా ఆమె తనకు ఎదురు తిరిగింది.

శారదాంబ పరిస్థితి కూడా అందుకు భిన్నంగా లేదు. మనసులోని కోపమంతా మాటల ద్వారా బయటపడిపోయిన తర్వాత, హృదయమంతా కాసేపు శూన్యమైపోయినట్లనిపించింది. మనస్సులో ఏ భావమూ కలగలేదు. భావాలన్నీ ఒక్కొక్కటిగా సర్దుకొని, స్థానానికి చేరుకున్న తర్వాత, ఆమెకు తన ఆవేశం ఎంతటిదో తెలిసి వచ్చింది. తెలిసివచ్చిన తర్వాత, గభాలున జమదగ్ని కాళ్ళమీద పడిపోయి, వాటిని చుట్టిపెట్టుకొని, వాటిపై తల వాల్చుకుని నిశ్శబ్దంగా [illegible]. ఆ [illegible] కొంత సేపటికి [illegible] మాటలు తుంపులు తుంపులుగా [illegible] జమదగ్ని హృదయా[illegible].

"నా కూతుర్ని ఏ ఇంజనీరుకో, డాక్టరుకో ఇద్దామనుకున్నాను. కొడుకు లిద్దరికీ, చూసేవారు అసూయ పడేట్లుగా పెళ్ళిళ్ళు చేద్దామనుకున్నాను. పెద్దవాడికి కాకుండా చిన్నవాడికి చేసినందుకే నా హృదయము పగిలిపోతోంది. దీనికి తోడు, అందరిముందూ ఈ అభాసు."

జమదగ్ని మెల్లగా, శారదాంబ తలను

లని వతుల్లోక తీసుకున్నాడు. కుడిచేతి బొటన వ్రేలితో ఆమె కన్నీరు తుడిచాడు. "ఇంతవరకూ నేను నీ మనస్సుకు కష్టం కల్గించే పని చెయ్యలేదు. ఇప్పుడు చేశాను. నన్ను క్షమించు" అన్నాడు గద్గదికంగా, ఆమెవేపు చూస్తూ.

శారదాంబ గభాలున ఆయన నోటిని తన చేత్తో మూసివేసింది. "అట్లా అన కండి. నాదే పొరబాటేమో! మీకు డబ్బు దొరికి వుండకపోవచ్చు. దొరికితే కళ్యాణి నగ మాత్రం ఎందుకు విడిపించుకురారూ ?''

కళ్యాణి నగ తను తీసుకువెళ్ళిన విషయం తమకు బయటపడేసరికి, అమరగ్ని ఇహ పూర్తిగా తల ఎత్తుకోలేక పోయాడు. "అమ్మాయి చెప్పిందా ?" అని అడిగాడు బలహీనంగా.

"అది చెప్పలేదు. 'నగ పెట్టుకోవేమే' అన్నప్పుడూ తప్పించుకు తిరుగుతుంటే, ఇటువంటి దేదో జరిగిఉంటుందనే అనుకున్నాను."

"అవును. ఆ లాంఛనాల డబ్బులో పొలం ఖర్చులు పోగా మిగిలింది, అమ్మాయి నగ తాకట్టు పెట్టగా వచ్చింది, నా నెయ్యి

'తీసుకువెళ్ళి, వీరభద్రాని కిచ్చి వచ్చాను.''

"ఎద్యాన్నా ?''

"సువ్వేమైనా అను. నీ వియ్యపురాలు కన్నీళ్ళు పెట్టుకు చెప్పింది. వీరభద్రం తను చదువుకుంటాననీ సాయం చెయ్యమనీ, మరీ మరీ ప్రాధేయపడ్డాడు. కట్నం అంటూఇస్తే ఎంత లేనికైనావాడి కో నాలుగైదు వేలన్నా యియ్యాలికదా అని సరే అన్నాను. మాట అన్నాను కదా అని, అతను విశాఖపట్నం వెళ్తానంటే



ఆ డబ్బు అవసరానికి ఉంటుందని ఇచ్చేసేను.''

ఇహ ఆ విషయాన్ని గూర్చి తరచితరచి ప్రశ్నించవలసిన అవుసరమూ, అందువలన ప్రయోజనమూ లేవని గ్రహించింది శారదాంబ. అయితే ఒక్క ప్రశ్న మాత్రం వేయకుండా ఉండలేకపోయింది. "మరి ఆ లాంఛనాల డబ్బు ఎట్లా సర్దుబాటు చేద్దామనుకున్నారూ ?''

"విశ్వనాథం, కట్నం డబ్బు రూపంలో ఇస్తాడేమో, అందులోంచి సర్దుదా మను కొన్నాను.''

విశ్వనాథమైనా నిజానికి డబ్బురూపం లోనే ఇచ్చి ఉండేవాడు. నలుగురూ జమ దగ్ని దంపతులను గూర్చి తేలికగా అన్న మాటలు అతని చెవిదాకా కూడా వచ్చాయి. అయితే అతనా విషయం వివాహము జరిగిం తర్వాత తెలుసుకోవడంతో, ఏమీ చెయ్యలేకపోయాడు. మొదట ఆయు నొక ఆరేడు వేలు కట్నం ఇవ్వాలను కున్నాడు. మళ్ళీ డబ్బు రూపంలోనే కాక భూమి రూపంలో ఇస్తే బిడ్డ, బిడ్డ తరాలూ అనుభవిస్తారు కదా అనుకొని, పల్లపుచేలో నో రెండెకరాలు ప్రసన్న పేర రిజిష్ట్రీ చేయించి, ఆ దస్తావేజు పెళ్ళి కాలంలో కట్నంగా చదివించాడు. వివాహ మంతా అయి, బంధువులంతా వెళ్ళిపోయి, ప్రసన్న శారదాంబతో కలిసి మామగా రింటికి వచ్చినప్పుడు, అప్పు డడిగాడు విశ్వనాథం అల్లుణ్ణి. "ఏమయ్యా! ఎట్లా ఉంది నేను చేసిన పని ?'' ప్రసన్న నవ్వుతూ అన్నాడు. "మీరు చేసిన పని ఎప్పుడూ బాగానే ఉంటుంది మాష్టారూ!''

"అది సరేలేవయ్యా!—నిజం చెప్పు—పొలం రూపంలో ఇయ్యడం నీకు నచ్చి నట్టేనా ?''

"నిజమే చెబుతున్నాను. నాకు పొలం నచ్చడమూ, లేదూ అనే ప్రశ్నే అసలు లేదు.'' అంటూ ప్రసన్న కరుణవేపు చూశాడు. ప్రసన్న తనవేపు కొంటెగా చూడడం చూసి, కొత్త పెళ్ళికూతురు సిగ్గుతో తలుపు ప్రక్కకు తప్పు కుంది. వంటింటి దగ్గర, వంట పుట్టికి పనులు పురమాయిస్తున్న శారదాంబ ఇదంతా చూసి లోలోపల పరమ సంతృప్తి ననుభవించింది. తాము కరుణకు నగలు పెట్ట లేదన్న కించ వారుభయులూ పడడంలేదని గ్రహించి మరింతగా సిగ్గుపడింది. విశ్వనాథం ఎదుటకే రావడానికి జంకిపోయింది. ఎప్పుడూ వంటిల్లో పట్టుకు దేవులాడింది. విశ్వనాథం అది చూసి నవ్వుతూ అనను కూడా అన్నాడు. "అక్కగారూ! మీ రిక్కడికి వియ్యపురాలి హోదాలో వచ్చారు. ఆ సంగతి మీరు మర్చిపోయినా మేము మార్చిపోనివ్వము.''

"హోదాలు నా కెందుకండీ! పూర్వ కాలపుదాన్ని! కరుణ, ఈనాటైతే కోడ లయింది గాని, కూతురుకన్న ఎక్కువగానే తిరిగింది చిన్నతనంలో మా ఇంట్లో! నాకా ఆ కరుణే జ్ఞాపకం ఉంటుంది. సుఖంగా

వాళ్ల కాపురం వాళ్ళు చేసుకుంటూ, పిల్లా పాపాలతో తిరుగుతుంటే చూసి సంతోషించడమే నాకు చాతనయిందల్లాను. ఈ వంటిల్లే నాకు స్వర్గం. పుట్టబోయే పిల్లలే నా పాలిటి దేవతలు.''

పిల్లలమాట వినగానే కరుణ అక్కడి నుండి పారిపోయింది. పేపరు తీస్తే గ్రైప్‌వాటర్ పిల్లవాడు కన్పించాడు. గోడలకేసి చూస్తే శ్రీకృష్ణుడు వెన్న తింటూ వెక్కిరిస్తున్నాడు. అట్లాగే కరుణ హాల్లో కూచుని ఉండగా నలుగురు స్నేహితురాండ్రూ వచ్చారు. నాలుగు రకాల బహుమతులూ యిచ్చారు. ఒకమ్మాయి ఒక పుస్తకం ప్రెజెంట్ చేసింది. ఆత్రుతగా అందుకుని చూస్తే 'పిల్లల పెంపకం' మీద ఇంగ్లీషులో వో ప్రొఫెసరు వ్రాసిన పుస్తకం అది. మరొక అమ్మాయి వో డ్రాయింగు వేసి తీసుకొచ్చింది. చిత్రం పేరు 'పిల్లల కోడి'. తల ఎత్తి చూస్తే ఆ పిల్ల విరగబడి నవ్వుతోంది. అందరూ ఆ అమ్మాయిని అనుసరిస్తున్నారు. ఒక్క రజని తప్ప. అందరూ కాఫీలు తాగి, కబుర్లు చెప్పుకుని వెళ్ళిపోయిం తర్వాత, రజనితో అన్నది కరుణ. "అందరు నన్ను చూసి అంతలా నవ్వుతోంటే, నువ్వేమిటే షేక్స్‌పియర్ మొహం పెట్టుకు కూచున్నావ్ ?''

రజనిది ఎంతో సుతిమెత్తని స్వరం. ఇంకా మెత్తగా అన్నది. "నిజంగా నువ్వు పిల్లలకోడై పోతావేమోనని నా భయం.''

"ఛా! ఛా !'' కరుణ పెద్దగా నవ్వేసింది. "భలేదానివి ! నేనంటే ఎంత ఇష్టమే నీకు ? అటువంటి సందేహాలేం అక్కర్లేదు. ఇప్పటిప్పట్లో ఆ ప్రమాదం రాదు. ముందు చదువు. తర్వాత పిల్లలు. తెలిసిందా ?''

రజని, కరుణ చెంపమీద, ఉన్నట్టుండి గట్టిగా ముద్దు పెట్టుకుంది. "ఎంత మంచిమాట చెప్పావ్ ! అయితే యూనివర్సిటీకి వస్తున్నావా ?''

"వో యస్ ! సీటు వచ్చినట్టు కమ్యూనికేషన్ కూడా వచ్చింది. అయితే ఒకటే సందేహం ?'' —

"ఏమిటో అది ?'' రజని కళ్ళు, మూసుకుని తెరుచుకున్నాయి.

"ఏం లేదు. ఆయన కూడా అప్లయి చేశారట !'' కరుణ మాట పూర్తిచేయకుండానే,

"అయితే ఇంకేం ?'' అని అందుకుంది రజని. "ఆలు మగ లిద్దరూ వొకే క్లాస్ చదవచ్చు. ఒకే గ్రూప్ కూడా అనుకొంటాను. బైదిబై, హాస్టల్లో ఉంటారా, కాపరం పెడతారా ?''

"...కొడుకుపేరు సోమలింగ మన్నట్టుగా ఉంది మనపని !'' అని పెదవివిర్చింది కరుణ. "అట్లా అనకు. అలుపు నువ్వన్నావు. చూలు కావాలంటే కష్టంలేదు. ఇహ కొడుకుపేరా ?''

"నోసి ! నోసి! ఎంత జాణవయ్యావే నువ్వు !'' కరుణ, స్నేహితురాల్ని తన జడ అంచుతో కొట్టబోయింది. ఆ అంచులు పట్టుకు అన్నది రజని. "ఈ జడ కుచ్చులు మా అన్నయ్యకోసం జాగ్రత్త చేయాలి కాని, మామీద ప్రయోగిస్తే ఎట్లాగు ?''

"ఏమైనా ట్రైనింగు ఇస్తావేమోనని!''

రజని నవ్వి "మనలో వయసు కన్నా, బుద్ధి పెరుగుతుంది మందు. ఇంకా ట్రైనింగు కూడా ఎందుకు ?'' అని వెళ్ళిపోయింది.

కరుణకు నిద్ర పట్టలేదు ఆ రాత్రి. ప్రసన్నకూ మనస్సులో కోటి కోటి సందేహాలు తలెత్తి నిద్రపట్టడంలేదు. జమదగ్ని సంగతి సరేసరి. సుఖంగా నిద్రపోగలిగిన వాడల్లా ఒక్క విశ్వనాథం మాత్రమే ! వీరభద్రం, చలపతి, మన్మథ, కళ్యాణి, అందరూ తలొక రకమైన సమస్యనూ ఎదుర్కొని సతమతమవుతున్నారు. ఆ సమస్యలకు పరిష్కారమార్గం మాత్రం ఇదమిద్ధమూ అని తేలడంలేదు.

* * *

మన్మథ అక్కడా ఇక్కడా తిరిగి ఆలస్యంగా కొంప చేరుకోవడం శారదాంబ వరుసగా మూడు రోజుల్నుంచి చూస్తూ వచ్చింది. ఆమె హృదయం అది చూసి ఎంతో బాధపడిపోయింది. ఒకరోజున, అతను వచ్చేవేళ వరకూ మేలుకుని ఉండి, రాగానే ఉండబట్టలేక అడిగేసింది. "ఏమిట్రా ?—ఇల్లు బట్టకుండా ఈ తిరగడం? వేళకు అన్నానికి రావు. ప్రొద్దున్న కాఫీవేళకు ఉండవు. కంటికీ కనిపించవు.''

మన్మథ ఆమె మాటలను విననట్లుగా "అమ్మా నాకీపూట ఆకలిగా లేదు. ఉంటే కాసిని మజ్జిగ ఆ పాకలోకి పంపించు. తాగి పడుకుంటాను.'' అన్నాడు, ప్యాంటు విప్పి దండెంమీద ఉన్న హేంగరుకు తగిలిస్తూ.

"మజ్జిగెందుకూ ?—పాలే తాగుదువుగాని, ముందు నే నడిగిన దానికి సమాధానం చెప్పు. ఈ తిరుగుళ్లేమిటి ?'' మన్మథ తలెత్తి చూశాడు. "ఎవరిమీద నీయీ కోపం ?''

మన్మథ కళ్లల్లో ఏ భావనమూ ద్యోతకం కాలేదు.

"చెప్పు, నేను, అమ్మ నడుగుతున్నానా ! చెప్పవా ? నీ మనసులో బాధ ఏమిటో !'' శారదాంబ కళ్ళల్లో నీళ్ళు, స్వరంలో బాధ కన్పించాయి.

మన్మథ తువాలు భుజంమీద వేసుకున్నాడు. దొడ్లోకి వెళ్లబోతూ, ఆగి తల్లివేపు చూస్తూ అన్నాడు.

"అమ్మా ! నీ మనస్సు కష్టపెట్టుకుని, నా మనస్సు కష్టపెట్టకు. నా కెవ్వరిమీదా కోపంలేదు. జరిగిపోయిందాంతో సరిపెట్టుకోవాలని ప్రయత్నం చేస్తున్నాను. అందుకే క్లబ్బుల్లో, సినిమాల్లో, నాటకాల్లో కాలం గడుపుతున్నాను. నన్ను గురించి నువ్వు దిగులుపడకు. దిగులుపడే మనిషి వేరే ఉన్నాడు. ఆయనకు నన్ను బుణపడేట్టు మీరే చేశారు ?''

శారదాంబ, కోపంగా అడిగింది. "ఎవ్వరా ఆయన ?''

"నేను తప్ప ఎవరూ లేని ఆయన. నన్ను తప్ప అందర్నీ వదిలేసిన ఆయన.''

మన్మథ అవిరిగడ్డిపాక వైపుగా ఆ చీకట్లో నడిచి వెళ్ళిపోయాడు. వెనగ్గా శారదాంబ ఉస్సురని నిట్టూర్చిన నిట్టూర్పు అతనికి విన్పించలేదు. మన్మథ పాకలోకి ప్రవేశించగానే, ఇంకా మేల్కొనే ఉన్న చలపతి అతనికి కనిపించాడు. చలపతి వెంకటేశ్వరుని పటం క్రిందుగా కూచుని, ఏదో పారాయణం చేసుకుంటున్నాడు. పటాల మూలలకు గ్రుచ్చిన పూడు కడ్డీలు పంచిన సుగంధం గదిలో నల్గడలనూ సువాసనా భరితం చేస్తోంది. మన్మథ చప్పుడు చేయకుండా వచ్చి, ఆయనకు ఎదురుగా నిలబడ్డాడు. ప్రశాంతంగా, రెండు కళ్ళూ మూసుకుని, చేతిలో భగవద్గీత పుంచుకుని, కాళ్ళు రెండూ ముడుచుకుని కూచుని, కంఠతా వచ్చిన శ్లోకాలు పఠిస్తున్న ఆయనను చూస్తే నమస్కారం చేయాలనిపించింది మన్మథకు. రెండు చేతులూ జోడించి నమస్కారం చేశాడు. "మనోవాంఛా ఫల సిద్ధిరస్తు''. ఆశ్చర్యపడి చలపతి వేపు చూశాడు. ఆయన

కరుణ

కళ్లు అప్పుడప్పుడే తెరుచుకుంటున్నాయి. తనకు నమస్కారం చేసిన కుమారుణ్ని చూసి, ఆనందంతో ఆశీర్వదించాడు చలపతి.

"మీ ధ్యానానికి భంగం చేశాను" అన్నాడు మన్మథ.

చలపతి మాట్లాడలేదు. పాకలో కొంచెంసేపు మౌనం. ఎలుకల కిచ కిచలు. "ఇతరుల కష్టాలు గుర్తించలేని ధ్యానం కాదు నాది." చలపతి లేచి నుంచుని, కృష్ణాజినం మడిచి మూల పెట్టాడు. గ్లాసెడు మంచినీళ్ళు త్రాగి, "భోజనం చేశావా ?" మళ్లీ అన్నాడు.

మన్మథ 'చేశాను' అన్నట్టుగా తల వూపాడు.

"ఎందుకూ ఆ అబద్ధాలు ?" అన్నది అప్పుడే వచ్చి ఆ సంభాషణ వింటూ గుమ్మంలో నిల్చున్న శారదాంబ.

మన్మథ ఉలిక్కిపడ్డాడు. మాట్లాడకుండా పాలు తాగి, గ్లాసు ఆమె చేతికి ఇచ్చేసి, పక్కకు పోడం మొదలుపెట్టాడు. అతనేమైనా మాట్లాడతాడేమోనని, శారదాంబ అక్కడే నిలబడింది కొంచెంసేపు. మన్మథ మాట్లాడకపోవడం చూసి, "ఒకే పరస. వేళకు భోజనం లేదు. మనిషికి మాట లేదు. ఎన్నింటికని చావను ?"

చలపతి ఆమెను వూరుకోమని సంజ్ఞ చేశాడు. శారదాంబ విసుక్కుంటూ వెళ్లి పోయింది.

మన్మథ పడుకోబోతూ ఉండగా మాట వినబడింది. "ఏమిటి తండ్రీ ! నీ వ్యధకు కారణం!!"

"వ్యధా లేదు. ఈ వ్యధకు కథా లేదు. మీరు పడుకోండి." అన్నాడు మన్మథ.

చలపతి పడుకోలేదు. మాట్లాడకుండా వూరుకోనూ లేదు. "వ్యధ ఉంటే కథ ఉంటుంది. వ్యధ లేకపోతే నీ తీరు ఈవిధంగా ఉండదు. యువకుల వ్యధలు అనేక రకాలు. ఒక్కొక్క వ్యధకూ, ఒక్కొక్క వ్యాధికీ ఒక్కోరకం మందు. నీ బాధకు నాకు మందు తెలుసు. చెప్పనా ?"

మన్మథ తల ఎత్తి చూశాడు. అతని కళ్ళలో నీళ్ళు నిల్చాయి. చలపతికి సర్వమూ తెలుసు ననిపించింది. ఆయన ముందు తాను దాగిఉండలే ననిపించింది. చిన్న పిల్లవాడిలా ఏడుస్తూ "ఈ రకమైన మానసిక సంక్షోభాన్ని నేను భరించ లేను. [illegible] నేను ప్రేమించిన కుండా ఉండలేను. నన్ను అవమానించిన కరుణ, ఇక్కడ అడుగుపెడితే ఆమె ప్రక్కన నేను నిలవలేను. నన్నెక్కడికన్నా పంపించెయ్ ! నా కేదన్నా మార్గం చెప్పు !"

'పిచ్చి తండ్రీ!' చలపతి, మన్మథ తలను ప్రేమతో నవరించాడు. "నీ బాధ ఒక రితో చెప్పుకోలేనిది. నాకు తెలిసినట్టిది. దీనికి మందు...."

"చెప్పండి. ఎక్కడున్నా సరే, ఇప్పుడే కొనుక్కు వస్తాను."

"షాపుల్లో దొరికే మందు కాదు నాయనా !—ఇది. ఆ మందు నీ మనస్సుకు పట్టాలి. అదే శాంతి. మరొకదాని మీదకు నీ మనస్సు మళ్ళాలి. నీ ధ్యాస దాని మీద పూర్తిగా లగ్నం కావాలి. నువ్వు మిగిలిన పరిస్థితుల్ని మర్చిపోవాలి."

"అందుకు ఏం చెయ్యమంటారు?—నిజమే—నాకు శాంతి కావాలి ఎట్లా దొరుకుతుంది అది ?"

"శాంతి దొరకదు నాయనా ! నువ్వు సంపాయించుకోవాలి. మళ్లా మళ్లీ చదువుకు పోకూడదూ ?—యూనివర్సిటీకి వెళ్ళు. పై చదువులు చదువు. ఈ వాతావరణానికి దూరంగా ఉండు."

మన్మథ ఆలోచించడం మొదలెట్టాడు. తనకు ఈ మనుష్యుల నుంచి, తన ఇంటి నుంచి, కరుణ నించి, నాటకాల నించి, సినిమాల నుంచి క్లబ్బులనుంచి, హోటళ్ళ నుంచి, ఆధునిక నాగరికత నుంచి పారిపోవా లనిపిస్తుంది. శాంతి! శాంతి ... శాంతి ! శాంతి కావాలి! నిజమేనేమో. అది చదువులో లభిస్తుందేమో ! పైగా తనని లోకం ఈసడిస్తోంది, కరుణ ఎకసక్కెం చేసింది, చదువులో మందబుద్ధి అనేగా ?--

ఒక నిర్ణయానికి వచ్చి, చలపతి ఒళ్ళో పసిపిల్లవాడిలా పడుకున్నవాడల్లా లేచి కూచుని, "అట్లాగే, తప్పకుండా వెళ్తాను, చదువుకుంటాను. నన్ను చూసి నవ్విన వాళ్లే సిగ్గుపడేట్లు చేస్తాను." అన్నాడు. మళ్లీ కొంచెంసేపు ఉన్న తర్వాత, అతనికి అనే నికి ఆలోచన తోచి, "అమ్మ నాన్నగారే ! నన్ను పంపరు. పంపించే పని ఎక్కడా నాకు కనిపించదే !" అన్నాడు నిరసంగా.

చలపతి ఉత్సాహంతో అన్నాడు. "ఆ విషయాలు నాకు వదిలెయ్ ! నిన్ను చదువుకు పంపించే భారం నాది. నువ్వింకా నిశ్చింతగా ఉండు."

మన్మథ చలపతి వేపు ఆశ్చర్యంతో చూశాడు. అదేటో సాధ్యమో అతనికి అర్థం

...లేదు. అన్నాడు ప్రద్యుమ్న లగా, చలపతి ఎంత వూహించుకుని, తనకు ఆ భరవాసా ఇచ్చాడో అతనికి తెలిసి రాలేదు తెలిసి వచ్చిన తర్వాత అతనికి చేయగల్గిందేమీ లేకపోయింది రైలు పట్టాలపై ఎక్కనంతవరకూ విడివిడి ఉండవచ్చు పట్టాలపైన ఉన్న తర్వాత మాత్రం, స్వేచ్ఛ అన్నది లేకుండా గమ్యస్థానం వైపు నిరంతరం యాత్ర సాగించవలసిందే. !

సూర్యుడు పైకి రాకుండా మబ్బులు కప్పేడుతున్నాయి. మనుష్యులు తిరక్కుండా వర్షం అడ్డుపడుతోంది. వృక్షాలు నిద్రపోకుండా గాలి భయపెడుతోంది. అందరూ హాల్లో కూర్చుని కాఫీ తాగుతున్నారు. చలపతి సోమూాల, తనకేమి పని అన్నట్టు, ముడుచుకుని కూచున్నాడు.

"నాన్నారూ !—వదినను మనింటికి ఎప్పుడు తీసుకు వస్తారూ ?" అని అడిగింది కళ్యాణి, ఉన్నట్టుండి.

"నీ పెళ్ళి కాగానే !" అన్నాడు ప్రసన్న జవాబుగా

"ఏం ?—నన్ను చూసి మీ ఆవిడ భయపడుతుందేమిటి ?—నే వెళ్ళేగాని రాదంటున్నావ్"

"ఉహూ, మీ వదినను చూసి నువ్వు భయపడాల్సి వస్తుందేమోనని !"

శారదాంబ, అందుకుంది "అది కాదే, వాడి చదువుపూర్తయితే కాని .."

"నాన్నారూ ! ఈ వారంలోపే కట్టాలి అప్లికేషన్ ఫీజు ఈ వారం వెళ్ళిపోతే మళ్ళీ మైను ఈ వారం లోపల చెల్లించి, చేరాలనే ఇంత డబ్బు కట్టాలనీ కమ్యూనికేషన్ వచ్చింది ?" తల్లిమాట వినగానే ప్రసన్నకు తన విషయం జ్ఞాపకం వచ్చింది. "విశ్వనాథం, కరుణను కూడా ఎం. ఏ కు నీతో పాటే పంపించాలని అనుకుంటున్నాడటగా ?" జమదగ్ని అడిగాడు. ఆయనకు ఆడపిల్లల పెళ్ళి విషయంలోనూ, చదువు విషయంలోనూ కొన్ని గొప్ప నిశ్చితాభిప్రాయాలున్న సంగతి అందరికీ తెలుసు. ఏమని ప్రసన్న సమాధానం చెప్తాడోనని, శారదాంబ ఆత్రుతగా అటువేపు చూసింది ప్రసన్న కాఫీ కప్పు క్రింద పెడుతూ, "సరే !" అన్నాడు.

ఏమో బంగారు పడకుండా, ఆ విషయం పెద్దగా చర్చించవలసిందికాదు అన్నట్టుగా.

జమదగ్ని కుర్చీలో నిటారుగా కూచున్నాడు "ఆడపిల్లను కూడా చదివిస్తారా ?" అని అందరివేపూ చూశాడు. "పెళ్ళిగాని యుక్తవయస్సులోనే ఆ పిల్లని ఎం. ఏ. కు పైగా చదువుకు ఎలా పంపడానికి సిద్ధపడు కుంటున్నట్టూ ?" అన్నాడు.

"నేను మామగారికి నా మాట ఇచ్చేశాను. పెళ్ళికి ముందే అయిన ఈ ప్రస్తావన చేశాడు తప్పకుండా చదివించమన్నాను"

జమదగ్నికి చెళ్ళుమని కొరడాదెబ్బ తగిలినట్లయింది అవమానం పొందినట్టుగా భావించాడు. అయితే పెద్దవాళ్ళయిన పిల్లలను ఏమనేట్టు ?

"అప్రనా ! మీకిప్పుడు రెక్కలొచ్చాయి" అన్నాడు నిష్ఠూరంగా.

"అది మనం సంతోషించవలసిన విషయమే అన్నగారూ ! ప్రసన్ననే కాదు, మన్మథను కూడా పంపించేద్దాం మనం. ఏమంటారు మీరు ?"

అందరూ తెల్లబోయి ఆ శబ్దం వచ్చిన వైపు చలపతి వైపు చూశారు. "మరి దగ్గర ఉండే దెవరు ?" శారదాంబ అనుమానంగా అడిగింది.

"ఎవ్వరూ ఉండక్కర్లేదు." చలపతి కంఠస్వరం కంచులా మ్రోగుతోంది. ఎవరి బ్రతుకు వాళ్ళది. ఎవరి సుఖం వాళ్ళది. ఈ లోకంలో మనం దేనికీ సంజాయిషీ చెప్పనక్కర్లేదు. ఒకాళ్ళకోసం ఒకాళ్ళను త్యాగం చెయ్యడం నాకు ఇష్టంలేదు."

జమదగ్ని కళ్ళు ఎర్రబడ్డాయి. "త్యాగం సంగతెందుకు ఇప్పుడు ? అయినా మనలో మనకు త్యాగాలూ, సేవలూ ఈ ప్రస్తావన ఎందుకూ ?"

"అప్పుడు మరి నాకు అన్నీ పోయి, మన్మథ అన్న ఒక్క ఆశాకిరణం మాత్రం మిగిలింది. ఆ ఆశతోనే బ్రతుకుతున్నాను. వాడికి పెళ్ళి అక్కర్లేదు. చదువు అక్కర్లేదు. వాడు నాటకాలేసుకుంటూ, తోచిన వేళకు తింటూ ఇంటిపట్టున ఉంటే చాలు మనకు. వాడి మనస్సు ఒక అగ్నిగుండం వంటిదని, మీలో ఎంతమందికి తెలుసు ?—అదెప్పుడూ జ్వలిస్తుంటుంది అని నాకు తెలుసు ఆ జ్వాల పవిత్రంగా ఉండటానికి నిప్పు మనం రాజేయవలసింది, కట్టెలతో, పిడకలతో, బొగ్గులతో కాదు విద్యతో. ఇక్కడ "నెయ్యి" అంటే విద్య అన్నమాట అందుచేతనే నా సంతృప్తికోసం, వాడి అభివృద్ధి కోసం, వాడు చదువుకోవాలి చదువుకొని తీరాలి. వాడి చదువు ఆపడానికి వీల్లేదు"

జమదగ్నికి, చలపతి చెబుతున్న ఒక్కొక్క మాటా, తనని ప్రత్యేకించి కొడుతున్నట్టు, చేయవలసిన దానిని గుర్తు చూపుతున్నట్టు అనిపించింది అక్కడికి తామందరూ ఏదో తప్పుడు అభిప్రాయంతో ఉన్నట్టు, ఆయన నొక్కడూ వాళ్ళని గురించి సరిగ్గా అర్థం చేసుకున్నట్టూ !

జమదగ్ని కాస్త కోపంగా అన్నాడు : "వాడి చదువు నాకు మాత్రం ఇష్టంలేదా ? వాడు నా బిడ్డ కాదా ? అయితే " ఆగి, అందరివేపూ చూసి మళ్ళీ అన్నాడు "ఇంటి పెద్దబిడ్డ. బరువు బాధ్యతలు పైన వేసుకో వలసినవాడు. ఇక్కడ నాకూ నీకూ కూడా అండగా ఉండవలసినవాడు"

శారదాంబ, భర్త మాటలకు వత్తాసుగా, తనూ అందులో కల్పించుకుంటూ అన్నది. "అది కాదయ్యా! మహానుభావా — పుట్టిన ప్రతి బిడ్డా ఎం ఏ లూ, బి ఏ లూ ప్యాసు చేయాలని ఎక్కడైనా ఉందేమిటయ్య. ఒకడు స్కూలుఫైనలుతోనే ఆగిపోతాం. అయితే వాడి అదృష్టం బాగుంటే, ఏ వ్యాపారమో పెట్టుకుని, లక్షాధికారి కావచ్చును ఎం. ఏ. ప్యాసైనవాడు ఎక్కడా ఉద్యోగం రాక గుమాస్తాగానే ఆఘోరించవలసి రావచ్చును ఆమధ్య ఎక్కడో విన్నాను—యమ్మేలు ప్యాసైనవాళ్ళు కూడా బస్సు కండక్టర్లుగా పనిచేస్తున్నారట"

"పైగా ..." ఒకళ్ళు వేసిన ప్రశ్నని మరొకాళ్ళు అంది పుచ్చుకొన్నట్టుగా, జమదగ్ని శారదాంబ మాటల నందుకున్నాడు. "ఒకళ్ళను చదివించటానికే నా పని అంతంతమాత్రంగా ఉంటుంది. పైగా పిల్లల విషయం ఒకటి నెత్తిన వేసుకున్నాను అంటే ఒకళ్ళకు ఇద్దరికి అడపా దడపా వందలు వందలు పంపిస్తుండాలి. ఎక్కడనుంచి తెచ్చేను ? ఇద్దరు కొడుకుల్లోనూ, ఒక్కరికే నేను పంపించగలను కాని, రెండోవాళ్ళకు పంపించలేను"


"అవునండీ అన్నగారూ !" చలపతి మాటలో ఎక్కడా ఆవేశం లేదు. నిప్పుకు నీరెత్తినట్టుగా ఉంది ఆయన ధోరణి "నేనూ అదే అంటున్నాను. రెండోవాణ్ణి మీరు పంపించలేరు. మన్మథనే పంపించమంటున్నాను." ప్రసన్నకు నెత్తిన పిడుగుపడినట్లయింది.

"నేను వద్దా ?.." ఆమాట ఎంతో నీరసంగా విన్పించింది. "పియ్యేలో క్లాసులో ప్యాసయ్యాను".

'క్లాసులో ప్యాసయ్యాను' అన్నది తన గొప్పతనాన్ని గురించి మాత్రమే కాదని, ఇతరుల తక్కువను గురించి కూడా చెప్పడమేనని మన్మథ అనుకొన్నాడు. అతని కళ్ళు ఎర్రబడ్డాయి.

"నాకీ అవకాశం ఇవ్వండి. క్లాసులో కాదు. యూనివర్శిటీ ఫస్టుగా వస్తాను"

(సశేషం)



తిరిగిరాని తనయుడు

జి. కృష్ణశేషు

టపాకాయల ఠాప్.... ఠాప్ చప్పుళ్ళతోటి, ఆటంబాంబుల ఢాం... ఢాం— శబ్దాలతోటి, చిచింద్రీల చిటపటలతో, వెన్నముద్దల వెలుగులతో లోకం నిండా వెలుగులు విరజిమ్ముతూ రానేవచ్చింది దీపావళిపండుగ. చిన్నపిల్లల సంతోషానికి, సరదాలకి అంతేలేదు. ఇంటింటా, ఊరూరా తోరణాలలా వరుసగా వెలిగేదీపాలు చూస్తుంటే, ఇవాళ అమావాస్యకాదు. ఈ దీపాల వెలుగులతో లోకాన్నే పూర్ణిమగా చేసాం, మోహో—!"అని చాటుతున్నాయా ఈ దివ్వెలు అనిపిస్తోంది జనసమూహానికి.

మానవుని జీవితంలో అలముకున్న నిస్పృహ, బాధ, భయం అనే చీకట్లను పారద్రోలి ఆశ అనే జ్యోతిని వెలిగించుకొని దానిసహాయంతో జీవితాన్ని వెళ్లదీయాలా? ఈ దీపాల వెలుగులు మానవునికి ఇచ్చే సందేశమిదేనా? ఇదే కనుక యదార్థమయిన సత్యమయినట్లయితే కామేశ్వరమ్మ జీవితంలో అలముకున్న తన కొడుకును గురించిన బాధ, ఏమయిపోయాడో? అనే భయం తాలూకు చీకట్లను పారద్రోలి, తన కొడుకు ఏనాటికయినా తిరిగి వస్తాడు అనే ఆశనే జ్యోతిగా వెలిగించుకొని జీవితాన్ని గడిపేస్తోందంటే ఈ సత్యాన్ని ఆవిడ బాగా అర్థం చేసుకుని ఉండాలి.

ఊరంతా మెల్ల మెల్లగా దీపాలు వెలుగుతున్నా, ఇంకా తనఇంటిముందు దీపాన్ని వెలిగించక వీధి గుమ్మంలో యోగ ముద్రలో ఉన్న కామేశ్వరమ్మను అల్లంత దూరం నుంచే గమనించారు బజారునించి తిరిగి వస్తున్న వెంకట్రామయ్య గారు. గుమ్మంలో అడుగు పెడుతున్న తన రాకని కూడా గమనించకుండా, పరధ్యాన్నంగా ఎటో చూస్తున్న కామేశ్వరమ్మను "కాముడూ కాముడూ— ఏమిటే అలా కూర్చుండిపోయావ్? త్వరగాలేచి దీపాలు వెలిగించు" అంటూ మెల్లిగా వెన్ను తట్టారు వెంకట్రామయ్యగారు. ఆవిడ కదలక పోవటంతో రెండవసారి కొంచెం గట్టిగాతట్టిలేపి "ఏంటి కాముడు అంత పరధ్యాన్నం? నువ్వు ఇలా కూర్చుంటే నాకేదో చెప్పలేని బాధగా ఉంటుంది. ఏమిటంత తీవ్రంగా ఆలోచిస్తున్నావు? " అంటూ ఆయన కూడా ఆవిడకి సమీపంలో గోడకి చేరగిలబడి కూర్చున్నారు.

రెండవసారి ఆయన పిలిచిన పిలుపుకి, ఆయన కరస్పర్శకి ఉలికిపడి తనప్రక్కన భర్త కూర్చుని ఉండటం చూసిన కామేశ్వరమ్మ, 'బజారుకు వెళ్ళిన ఆయన ఎప్పుడు తిరిగి వచ్చారా' అనుకుని ఆశ్చర్యంగా "ఆ! మీరు ఎప్పుడు వచ్చారు? మీరు రావటమే తెలియలేదు సుమా! ఎంతసేపయిందండి వచ్చి?"అని, తనుకూడా ఒక ప్రక్కగా సర్దుకూర్చుంది.

"ఏమిటి కాముడూ అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు? దేన్నిగురించి?"అంటూ ప్రశ్నించారు వెంకట్రామయ్యగారు

"దేన్నిగురించీలేదు." అని తల అడ్డంగా తిప్పింది కామేశ్వరమ్మ.

"దేన్నిగురించో ఆలోచిస్తున్నట్టు నిన్ను చూస్తూనే తెలుస్తోంది. నువ్వు లేదు అంటే

పోతుందేమిటి ? పండగకి అమ్మాయి, అల్లుడూరాలేదనేనా నీ ఆలోచన?"

"కాదు."

"అబ్బాయి రామం, కోడలు జానకి రాలే దని ఆలోచిస్తున్నావా? దేన్నిగురించి, ఎవ రిని గురించి ఆలోచిస్తున్నావో చెప్పుదూ?" అంటూ బ్రతిమలాడుతున్న ధోరణితోఅడగ సాగారు వెంకట్రామయ్యగారు.

"వాళ్లెవరి గురించీ కాదండీ. ఏవోకార ణాలవల్ల, ఇబ్బందులవూలంగా పిల్లలు రాలేకపోతే దానికేమీ బాధలేదు. అంతగా వెళ్ళాలని అనిపిస్తే మనమే వాళ్లదగ్గరికి వెళ్లచ్చు" అని సమాధానం చెప్పింది కామే శ్వరమ్మ.

"ఇంకదేన్ని గురించి నీబాధ, ఆలోచన?"

"అదే...—అదే..—మన ప్ర...సాద్." అంటూ మాటకూడా పూర్తిచేయ లేక ముఖం చేతులతోకప్పేసి ఏడవ సాగింది కామేశ్వరమ్మ.

వెంకట్రామయ్యగార్కి గుండెలలో పిడుగు పడ్డట్లయింది ఆక్షణంలో. ఆమెకి ఏమని చెప్పి ఓదార్చాలి? ఎలా ఓదార్చాలి! అనేదే ఆయనకి తీర్చలేని పెద్ద సమస్యగా తోచింది. చివరికి తనమనస్సుకి స్థైర్యం చేకూర్చు కుని ఆమెముఖాన్ని చేతులలోనుంచి తొల గించి తనవైపు త్రిప్పుకుంటూ "చూడు కాముడూ, ఇటుకేసి నాముఖంలోకి ఒక్క క్షణం చూడు, నీకెంత బాధఉందో నాకూ అంతేబాధగా ఉంది వాడిని తలుచుకుంటే. నీవు ఆడదానివి కాబట్టి బాధపడుతూ ఏడ్చి నీదుఃఖాన్ని నాముందు వెళ్ళగక్కావు. నీలా నేను ఏడవనంత మాత్రంలో నా మన స్సులో బాధ లేదనా నీఉద్దేశ్యము?"

"అదికాదండీ నాఉద్దేశ్యము. మన బాబు తిరిగి రాడంటారా" అంటూ మళ్లీ ముఖాన్ని చేతులతో కప్పేసుకుని రోదించ సాగింది కామేశ్వరమ్మ.

"కాముడూ నిన్నుచూస్తే ఎలా ఓదా ర్చాలో కూడా తెలియటంలేదు. నన్నుచూచి నీవు, నిన్ను చూచి నేను ధైర్యంగా ఉండాలి. అంతే నేచెప్పగల్గేది. లే.... మరి "అంటూ ఆయన లేచి నుంచున్నారు. "ఊ" అంటూనే అక్కడనుంచి కదలలేదు కామేశ్వరమ్మ.

"తీరుతున్నకొద్దీ కోరికలు, ఓదార్చు తున్నకొద్దీ దుఃఖం ఎక్కువవుతూయుంటాయి. నిన్ను చూస్తే అదినిజమేనేమో అనిపిస్తోంది. దా ముందు లోపలికి పోదాము"అంటూ ఆమెచేతిని మెల్లిగా అందు పుచ్చుకుని లోప లికి నడిపించుకెళ్ళారు వెంకట్రామయ్య గారు. బయటనుంచి లోపలికి వచ్చి మం చాలమీద నడుం వాల్చారేగాని, సరిగ్గా ప్రదేళ్లకితం ఇదే దీపావళి తమనుంచి కొడు కును వేరుచేసిందనే బాధ వారి ఆలోచ నలను గతంలోకి లాకెళ్లింది.

దీపావళి పండుగ రెండు రోజుల పండ గనటం జేసి కామేశ్వరమ్మ తనపిల్లలు ముగ్గురికీ నరక చతుర్దశిరోజున తలంటి స్నానం చేయించి, తను తెమిలి వంటపని పూర్తిచేసి భోజనాలు కానిచ్చేసరికి ఆరోజు మధ్యాహ్నము ఒంటిగంట దాటింది. కొంచెం అలసట అనిపించినా లెక్కచేయక ఆరోజు గడిపేసింది కామేశ్వరమ్మ. మర్నాడు అసలు పండగరోజవటంతో ప్రొద్దున్నేలేచి వాలుగు పనులు సవరించుకొని వంటలో ప్రవే శించేసరికి పదిగంటలు దాటింది. పండగ రోజున పనిదానికి, చాకలిదానికి అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో దండిగా రెండు కూరలు,పప్పు,పులుసు, పచ్చడి, ఒక తీపి పిండివంట, ఒక కారం పిండివంటతో మొత్తంగా వంటఅంతా కానిచ్చేసరికి పూర్తిగా అలసిపోయింది కామేశ్వరమ్మ. పిల్లలు 'ఆకలి —ఆకలి'అని గొడవ చేయ టంతో ముందు పిల్లలకి, భర్తకి భోజనం పెట్టి అన్నివస్తువులు సరిగ్గా సవరించు కుని తను భోజనానికి కూర్చోబోతే అన్నం సహించలేదు. అలసట వల్ల సహించలేదేమో అనుకొని కొంచెం మజ్జిగ త్రాగి వచ్చి మంచం మీద నడుం వాల్చిన కామేశ్వ రమ్మకి చలిగుబులుతో జ్వరం రావటం ప్రారంభించింది

"అమ్మా అన్నయ్యే, నువ్వు యిచ్చిన టపాకాయలు లాక్కుంటానని అంటుం న్నాడే" అంటూ తల్లితో ఫిర్యాదు చేయ టానికి వచ్చింది ఆరేళ్ల రాధ.

ఇంతలో బయటనుంచి వస్తున్న పదేళ్ల ప్రసాద్ రాధమాటలు విని "లేదమ్మా. నేను దాని టపాకాయలు లాక్కుంటానని అనలేదు. 'నీకు టపాకాయలు కాల్చట మంటే భయంకదే, నీవంతు టపాకాయలు నాకివ్వ'ని అడిగా నమ్మా. అంతే. చూడు ఎలా అబద్ధాలుచెపుతోందో.....!" అంటూ రాధకేసి కోపంగా చూస్తూ తనది తప్పు లేదన్నట్లుగా తల్లితో విన్నవించుకోసాగాడు ప్రసాద్.

పిల్ల గొడవతో మేల్కొన్న కామేశ్వరమ్మ "ఒరేయ్ ప్రసాద్, ఏదో అబద్ధాలు చెప్పి నంత మాత్రం చేత నేను నమ్మేస్తా నటరా నాకు నీసంగతి తెలియదా! దానిసంగతి తెలి యదా, వెళ్లి చక్కగా ఆడుకోండి గొడవ చేయక" అని పంపించేసింది పిల్లలని.

మళ్లీ ఇంకోగంటకల్లా "అమ్మా అన్నయ్యే మన ప్రక్కఇంటి పిన్నిగారి రామూని మనటపాకాయలు తీసుకుంటుంటే కొట్టాడే. వాళ్ల రామూ ఏడుస్తూ ఇంటికెళుతున్నాడే" అంటూ కామేశ్వరమ్మ ప్రక్కన జేరింది రాధ.

"కొడితే కొట్టాడులే. నువ్వు గొడవ చేయక వచ్చి నిద్రపో". అంటూ కూతుర్ని మంచంమీద పడుకోబెట్టి తను వేరేవేరే మంచంమీద కూర్చుంటున్నంతలో ప్రసాద్ లోపలికి వచ్చాడు.

"బాబు, ప్రసాద్ ఇలారా." అంటూ దగ్గరకి రమ్మనమని పిలిచింది కామేశ్వరమ్మ కొడుకుని.

"ఏమిటమ్మా" అంటూ తల్లిమంచం మీదే తనూ కూర్చున్నాడు ప్రసాద్.

"ఇందాక ప్రక్కఇంటి పిన్నిగారి రామూని కొట్టావట నిజమేనా?" అని ప్రశ్నించింది కామేశ్వరమ్మ.

"ఊరికెనే కొట్టలేదు. నన్నుకొడితే కొట్టాను." అన్నాడు ప్రసాద్.

"వాడు కొడితే నువ్వు తిరిగి కొట్టా లిటూ. తప్పుకదూ. మనగాంధీగారు ఏం చెప్పారు? ఒక చెంపమీద కొడితే రెండవ చెంపచూపమని చెప్పారని చెప్పానూ. జ్ఞాప కం లేదూ?" అని ప్రశ్నించింది కొడుకుని కామేశ్వరమ్మ.

జ్ఞాపకమున్నట్లుగా తల వూపాడు ప్రసాద్.

"మరి ఎందుకు వాణ్ణి కొట్టేసినట్లు?"

"మన టపాకాయలు లాక్కుంటే మాని ఎందుకు తీసుకుంటావ్! మీ ఇంట్లో ఉన్నాయిగా అనితీసుకో,అని వాడిచేయి గట్టిగా పట్టుకుని మన టపాకాయలు వాడిదగ్గర నుంచి తీసుకున్నానమ్మా. నేను అలాచేశానని ఉడుకుమోత్తనంతో నన్నుకొట్టి చెయ్యి వదిలించుకొని పారిపోబోతుంటే నేను వాడిని కొట్టానూ నాతప్పేమీ లేదు." అని తల్లికేసి చూడసాగాడు ప్రసాద్.

"వాళ్లరాము నిన్ను కొట్టడం తప్పే కాదనను. కానీ, నువ్వు వాడిని కొట్టకూడదు! వాళ్ల అమ్మకి చెప్పాలి. " అంటూ ప్రసాద్‌కి నచ్చజెప్పబోయింది కామేశ్వరమ్మ. తల్లి ఆవిధంగా చెప్పటం ప్రసాద్‌కి నచ్చలేదు. "సరేలె వెళ్ల ఆడుకో." అనేసి మంచం మీద పడుకుంది.

పిల్లలందరూ బయట - కోలాటా ఆడుకో

సాగారు. జ్వర తీవ్రత హెచ్చుతున్నందు వల్ల ఈ గొడవలేవీ కామేశ్వరమ్మ చెవి కెక్కటం లేదు. మగతగా మంచంమీద పడుకున్న కామేశ్వరమ్మను "కాముడూ కాముడూ? పడుకున్నావేం? ఎలావుంది నీకు?" అంటూ పలకరించి, ఆవిడవంటి మీద చేయి వేసిచూసిన వెంకట్రామయ్య గార్కి వళ్ళు వెచ్చగా తగిలింది. "మందు తీసుకువస్తాను. నువ్వు కాస్త ఓపిక తెచ్చు కుని లేచి ముఖం కడుక్కొని బట్టలు మార్చుకో. పండగ పూట నువ్వు ఇలా పడుకుంటే పిల్లలు బిక్కముఖాలు వేస్తారు. లే". అని చెప్పి మందుతీసుకు రావటానికి బయటికి వెళ్ళారు వెంకట్రామయ్యగారు.

సూర్యాస్తమయం మవటంతో ఇంటింటా మెల్లి మెల్లిగా దీపాలు వెలిగించటం ప్రారంభించారు. 'అమ్మలేచి దీపాలు పెట్టే ప్రయత్నంలో లేదేమో......' అని అనుకున్న రామమూర్తి, కామేశ్వరమ్మ మంచం దగ్గరకువచ్చి "అమ్మా పడుకున్నావేం? ఒంట్లో బాగా లేదా! మందుతేనా?" అని అడిగాడు.

"నాన్నగారు మందుతేవటానికి వెళ్ళారులే. నువ్వు కాస్త ప్రమిదలు అవీ సరిగ్గా మూడి నూనె వేసిఉంచు. నేను లేచి వెలిగిస్తాను." అని కళ్ళు మూసుకు పడుకుంది కామేశ్వరమ్మ.

బయటనుంచి గొడవగా అరుచుకుంటూ వచ్చిన రాధ "అమ్మా అందరూ దీపాలు పెడుతున్నారే....... లే......" అంటూ తల్లిని కుదుప సాగింది.

తిరిగిరాని తనయుడు

రాధ కుదుపుకి విసుగు పుట్టిన కామేశ్వరమ్మ "పో ఇక్కడనుంచి." అని ఒక్క కసురు కసిరింది. దానితో బిక్కముఖం వేసుకుని బయటికి వెళ్ళిపోయింది రాధ. అలా పడుకుని ఉండిపోయిన కామేశ్వరమ్మకి ఎంత సేపయిందో తెలియలేదు. గాలి దుమారంలా లోపలకి వచ్చిన ప్రసాద్ తల్లి పడుకుని ఉండటం చూచి పిల్లిలా తల్లిని సమీపించి "అమ్మా పడుకున్నావేం?" అని అడగటం తడవాయిగా "ఇందాకటినుంచి చూస్తున్నాను ఒకటే గోల. పో అవతలకి." అని కళ్ళు విప్పి చూడకుండానే విసుక్కుంది కామేశ్వరమ్మ. అలా విసుకున్న తల్లికేసి ఆశ్చర్యంగాచూచి కళ్ళనీళ్ళు కార్చ సాగాడు ప్రసాద్. ఇదంతా దూరం నుంచి చూచిన రామమూర్తి, ప్రసాద్‌ని బయటికి తీసుకుని వెళుతుంటే, వెంకట్రామయ్యగారు మందు తీసుకుని లోపలకిరావటం జరిగింది. ఇదేమీ తెలియదు కామేశ్వరమ్మకి.

మందుతాగిన తరువాత మెల్లిగా లేచి, దీపాలు వెలిగించి, పిల్లలు టపాకాయలు కాలుస్తుంటే గమనించ సాగింది కామేశ్వరమ్మ. ప్రసాద్ ముఖంలో ప్రొద్దున్నఉన్న హుషారు రాత్రి టపాకాయలు కాలుస్తుంటే కనిపించలేదు ఆవిడకి. 'ఎందుకని అల్లా ఉన్నాడా?'అని ఆలోచించ సాగింది. మధ్యాహ్నం తను చెప్పిన సమాధానము నచ్చలేదేమో, మెల్లిగా నచ్చచెప్పవచ్చులే అనుకుంది. రాత్రి భోజనం దగ్గరకూడా కెలికేసి లేచి పోయిన ప్రసాద్‌ను చూస్తే ఆశ్చర్యం వేసినా, ఆకలిలేక తినలేదేమో అని సరిపెట్టుకుంది. పండగ అలసటతోటి, ఒంట్లో బాగుండని అలసట వల్ల పడుకున్న వెంటనే నిద్రపట్టింది కామేశ్వరమ్మకి. ఆమెతోపాటు ఇంటిల్లిపాదీ అంతా నిద్ర పోయారు.

ప్రొద్దున్నే పనిమనిషి పిలుపుతో మేల్కొన్న కామేశ్వరమ్మ ప్రసాద్ మంచం ఖాళీగా ఉండటం, మిగతావాళ్ళందరూ పడుకుని ఉండటం, తలుపులు తీసి ఉండటం చూచి నోటమాటరాక నిర్ఘాంత పడి అలాగే చూడసాగింది. కొద్దిసేపటికి తేరుకుని "ప్రసాద్.... ప్రసాద్........" అని గట్టిగా పిలుస్తూ ఇల్లంతా కలయజూచిన కామేశ్వరమ్మకి ఆమె పిలుపేతప్ప సమాధానం వినపడలేదు. "ఏమండీ మన ప్రసాద్ ఎక్కడికి వెళ్ళాడో కనిపించటంలేదు" అంటూ వెంకట్రామయ్యగార్ని లేపింది కామేశ్వరమ్మ.


"ఏమిటీ!"అంటూ లేచిన వెంకట్రామయ్యగారు కూడా ఇల్లంతా వెదికారు కానీ, ప్రయోజనం లేక పోయింది. అందరిళ్ళకీ వెళ్ళి "మా ప్రసాద్ మీఇంటికి వచ్చాడా?"అని అడిగిన ఆయన ప్రశ్నకి "లేదు". అన్నసమాధానమే వచ్చింది. చుట్టుప్రక్కల అంతావెదకటానికి అందరూ తలోమూలకి వెళ్ళారు. ఎక్కడా ప్రసాద్ జాడ కనిపించలేదు.

పల్లెటూరు అవటంతో అందరూ కామేశ్వరమ్మ చుట్టూ చేరారు పరామర్శకి.

"చూడు కామేశ్వరమ్మ ఒదినా? పిల్లనాడు ఎక్కడికి వెళ్ళినట్లు? రాత్రి నువ్వు వాడిని ఏమయినా కేకలేశావా?"అని ప్రశ్నించింది ప్రక్క ఇంటి పుల్లమ్మ.

"లేదండీ" అని కళ్ళనీళ్ళు పెట్టుకో సాగింది కామేశ్వరమ్మ. "మహావెళితే మటుకు ఎక్కడికి వెళతాడులే. మీ మీద కోపంతో మేనత్తగారి ఊరువెళ్ళాడేమో? డబ్బులు ఏమైనా తీసుకు పోయాడో— ఏమో— చూసుకోండి. నేవస్తా."అంటూ అక్కడనుంచి జారుకుంది ఎదురింటి మీనాక్షమ్మ.

"ఏం పిల్లలోనమ్మా, వేలెడంత లేక పోయినా పౌరుషాలు మటుకు మూరెడంత ఈ పిల్లలకి. ఏంపోయేకాలమో......పౌరుషం ముందుపుట్టి పిల్లలు తరువాత పుట్టేలా ఉంది చూడ..లే." అంటూ వ్యాఖ్యానిం



చింది నాలుగిళ్లవతల ఉంటున్న వెంకమ్మ.

వచ్చేపోయేవారి పరామర్శలతో అలసి పోయింది కామేశ్వరమ్మ. ప్రక్కనే ఉన్న బస్తీకివెళ్లి, చెల్లెలి ఇంట్లో కొడుకు లేక పోవటం చూచి తెలిసున్న బంధువులందరికీ టెలిగ్రామ్‌లు ఇచ్చి వచ్చారు వెంకట్రామయ్య గారు.

ప్రొద్దుట నుంచి వంటఇంట్లో పిల్లి పొయ్యిలోంచి కదలలేదు. సాయంకాలమయినా వంట చేసేసూచనలు ఏమీ కనిపించలేదు వెంకట్రామయ్యగార్కి. కామేశ్వరమ్మ మతిపోయిన దానిలా అలా మంచం మీద పడుకుని ఏకధారగా కళ్ల వెంట నీళ్లు కారుస్తూనే ఉంది. ఇల్లంతా నాలుగు మూలలా వెదికారు. వెంకట్రామయ్యగారు భార్యకోసం. కామేశ్వరమ్మ ఉన్న గదిలోకి వచ్చి ఆవిడ ఉన్న స్థితిని చూచిన వెంకట్రామయ్యగార్కి కూడా కళ్ల నీళ్లాగలేదు. పెద్దవాళ్లు తామిద్దరే అలా అధైర్యపడితే పిల్లలు అసలే ఉండలేరని ధైర్యంతెచ్చుకుని, కామేశ్వరమ్మని ఓదార్చే ప్రయత్నంలో మెల్లిగా వెళ్లి ఆవిడ పడుకున్న మంచం పట్టెమీద కూర్చుని "కాముడూ—ఇలా బాధపడితే ఎలా చెప్పు ? నువ్వు కొంచెం ధైర్యంతెచ్చుకొని ఇంట్లో తిరుగుతేనే, నేనయినా, పిల్లలు అయినా ఈ ఇంట్లో ఉండగలుగుతాము. నిన్ను ఈ స్థితిలో చూస్తూ మేముండలేము. మనవాళ్లందరికీ టెలిగ్రాములు యిచ్చాను. ఎవరిదగ్గర కెళ్లినా మన ప్రసాద్‌ని వాళ్లు తిరిగి పంపించేస్తారు. మన బాబు తప్పక తిరిగి వస్తాడు. లే." అని అనేకవిధాల వెంకట్రామయ్యగారు ఓదార్చినమీదట,ఆపూటకి ప్రక్కయింటి పుల్లమ్మగారు ఇచ్చిన కూర, పచ్చడితో భోజనాల తతంగం ముగించింది కామేశ్వరమ్మ.

* * *

మంచంమీద పడుకునిఉన్న కామేశ్వరమ్మ వెంకట్రామయ్యగార్లకి గతంలో జరిగిన దంతా కళ్లకు కట్టసాగింది.

* * *

కాలచక్రం ఆగకుండా తన గమనాన్ని అది సాగిస్తూనే ఉంటుంది. వారం రోజులు గడిచాయి. ప్రతిరోజూ పోస్టుమేన్ రాకకోసం ఉత్తరాలకోసం ఎంతో ఆదుర్దాగా ఎదురు చూచిన కామేశ్వరమ్మ దంపతులకి నిరాశే మిగిలేది. బంధువులు అందరి దగ్గరనుంచీ "ప్రసాద్ మా యింటికి రాలేదు" అని



తిరిగిరాని తనయుడు

సమాధానం వచ్చింది. ఆఖరిసారిగా వచ్చిన ఉత్తరం చూసుకున్న కామేశ్వరమ్మ దుఃఖానికి అంతేలేదు.

"బాబూ ఈ వారం రోజులు బతికున్నానంటే ఏవూరయినా వెళ్ళావేమో, ఎవరింటికయినా వెళ్ళావేమో తిరిగి వస్తావు అనే ఆశతోనే బాబు. ఇవాళ్టితో ఆ ఆశ కూడా వృధా బాబూ, ఎందుకు నాకింత శిక్ష విధించావు? మొన్న రామం చెపితే తెలిసింది. నిద్రమత్తుతో, జ్వర తీవ్రంతో నేను పడుకునివుంటే నీవు నా దగ్గరికి వచ్చి "అమ్మా పడుకున్నావేం?" అని అడిగితే పాపిష్టిదాన్ని విసుక్కున్నానుట. బాబూ ... నువ్వు అని అనుకోలేదురా. కళ్ళు విప్పిచూడనైనా చూశానుకాదు. నువ్వు అని అనుకుని ఉంటే అలా కసురుకునేదాన్నే కాదురా. నీవు మాటపడని అభిమానధనుడవని తెలిసుండీ నిన్ను అనవసరంగా, కారణంలేకుండా ఎందుకు విసుక్కుంటాను? నా బాబుకదూ .... అమ్మ తెలియకచేసిన ఈ తప్పుని మన్నించి తిరిగి రావూ! నీకు ఏం కావాలన్నా ఇస్తాను బాబు. ఈ ఒక్కతప్పు మన్నించు. తెలియక చేశానురా. నేను లేకుండా, మమ్మల్నందరినీ విడిచిపెట్టి నీవు ఒక్కడివీ ఎలా ఉండగలవు బాబు? నా బాబుకదూ? నన్ను మన్నించి తిరిగిరావూ ....!" అంటూ ఏడ్చి ఏడ్చి మూర్ఛపోయింది కామేశ్వరమ్మ. ఆరోజు ఆమెని మళ్ళీ మామూలు మనిషినిచేసేసరికి ఇంటిల్లిపాదికీ శోష వచ్చినంత పనయింది.

* * *

ప్రసాద్ పసివాడుగా ఉన్నప్పటినుంచీ ఎంతో తెలివిగా మసలటం కామేశ్వరమ్మకి బాగా తెలుసు. ఒకరోజు కామేశ్వరమ్మ నీళ్ళు పారపోస్తున్న ఏడాది నిండని ప్రసాద్‌ను కోపంగా చూచి "హాయి! అమ్మా! నీళ్ళు పారపోస్తే కొడతా" అని అనటం తడవాయి ఆ అల్లరిపని మానేసి నిజంగా కొట్టినట్టు ఏడవసాగాడు. తరువాత ప్రసాద్‌ను సముదాయించేసరికి కామేశ్వరమ్మకి నీరసం వచ్చినంత పనయింది. కొంచెం, కొంచెం పెద్దవాడు అవుతున్నకొద్దీ తల్లి సంతోషంగా ఉందా, కోపంగా ఉందా అని కనిపెట్టి మరీ మసులుకునేవాడు. స్కూల్లో చేర్చింది మొదలు శ్రద్ధగా చదువుకుంటూ మాష్టర్లచేత మాట పడకుండా మెలిగేవాడు. తోటి పిల్లలు మాష్టర్లచేత చివాట్లు తింటూ, దెబ్బలు తింటుంటే అవనీ తనకే తగులుతున్నట్లుగా బాధపడేవాడు. ఒకరోజు తల్లితో "అమ్మా మా స్నేహితులే మాష్టర్ల చేత తిట్లుతింటూ, దెబ్బలు తింటారే. చక్కగా చదువుకుంటే దెబ్బలు తినరుగా. అలా చేయరు. నన్నుమటుకు ఎవరయినా ఉట్టినే తిడితే నేను వూరుకోలేను" అని చెప్పాడు ప్రసాద్. కామేశ్వరమ్మ తన కొడుకు అభిమానధనుడు అని పొంగిపోయింది ఆరోజు. ఆ అభిమానమే ఇంట్లోనుంచి వెళ్ళిపోయేలా చేసిందని బాధపడింది ఈరోజు.

* * *

ఒకరోజు ఇంట్లో ఉన్న వస్తువులు, బట్టలూ సవరించుతున్న కామేశ్వరమ్మకి ప్రసాద్ బట్టలన్నీ ఒక్క జత కూడా పోకుండా పెట్టినవి పెట్టినట్లుగా కనిపించాయి. కనిపించనిది అల్లా ఒక్క పది రూపాయలనోటే. ఆరోజు కామేశ్వరమ్మ నిర్ఘాంతపడి అలా చూస్తూ ఎంతసేపు కూర్చుండిపోయిందో ఆమెకే తెలియదు. స్కూలు నుంచి వచ్చిన రాధ "అన్నంపెట్టవే ?" అనటంతో ఈ లోకంలోకి వచ్చింది. "చూడు రాధా! మా అన్నయ్య, అదే—అదే— నా బాబు, నామీద అలిగి ఒక్కజత బట్టలయినా తీసుకెళ్ళకుండా వెళ్ళాడు. బాబూ, నీవు కట్టుబట్టలతో, పది రూపాయల నోటుతో, పదేళ్ళయినా నిండని నీవు ఈ ప్రపంచంలో ఎలా బ్రతుకుతావు బాబూ? నేను నిన్ను విసుక్కున్నానే అనుకో, దానికి నాకు ఇంత శిక్ష విధించాలా? నిన్ను కన్నతల్లిగా, నీ బాగోగులు చూసేదానిగా నిన్ను విసుక్కునేపాటి అధికారం లేదా బాబూ? నవమాసాలు కష్టపడి కని పెంచిన తల్లిని కానా? నిన్ను గురించిన బాధ నాకు కాకపోతే ఇంకెవరికుంటుంది చెప్పు? ఎక్కడ ఉన్నావో? ఏం అగచాట్లు పడుతున్నావో? అనే ధ్యాసేగాని వేరే ఏమీ ఆలోచించలేకుండా ఉన్నానురా బాబు. ఆత్మాభిమానం ప్రతి మనిషికీ ఉండవలసిందే. కాదనను. కానీ, ఎదుటివారు మనని ప్రేమిస్తున్నారా? లేదా? అనే విషయం ఆలోచించాలి. అవసరమైతే ఎదిరించి నిలబడి నీ తప్పేమీ లేదని చెప్పి ఎదుటివారు క్షమాపణ చెప్పుకునేలా చేయాలి. అంతేకాని, నీవు పారిపోతే ఎలా చెప్పు? అయినా నీకు ఆలోచించేటంత వయసు కూడా లేదు. 'అమ్మ కోప్పడింది. అమ్మకి ప్రేమ లేదు' అని అనుకున్నావే గాని నీకోసం మేము బాధపడతామని అనుకోలేదు. మేము నీకోసం ఇంతగా బాధపడతామని నీవు ఆలోచించి ఉండవు. ముఖ్యంగా నేను నీకోసం ఇల్లా ఏడుస్తానని నీవు ఆలోచించలేదు. నాకు తెలుసు. నీవు ఏమాత్రం ఆలోచిం

చినా ఇల్లు వదిలి వెళ్లేనావు. బాబూ నిన్ను ఎప్పటికి చూడకల్గుతానో ?" అంటూ ఏమిటేమిటో మాట్లాడుతున్న తల్లిని చూస్తే రాధికి కాళ్లు చేతులు గజగజ వణకసాగాయి. వెళ్లి తండ్రిని పిలుచుకువచ్చింది. లోపలికి వచ్చిన వెంకట్రామయ్యగారు కామేశ్వరమ్మతో "కాముడూ—నిన్ను చూస్తే మూర్తీభవించిన శోకదేవతలా ఉన్నావు. ఇప్పటికే చిక్కి సగం అయ్యావు. మన ఆఖరి ప్రయత్నము, పేపరులో ప్రకటన కూడా వేయిస్తాను ఏమంటావ్ ?" అన్న ఆయన ప్రశ్నకి సరే నన్నట్లుగా తల వూపింది కామేశ్వరమ్మ, కళ్ల నీళ్లు తుడుచుకుంటూ.

పేపర్లో వేయించిన ప్రకటన ఫలితంగా ఎవరో ఒకరు వచ్చి "మీ అబ్బాయిని ఫలానా చోట చూశాము" ని చెప్పేవారు. ఆశగా ఆ ఆ వూర్లు పరుగెత్తిన వెంకట్రామయ్యగారికి నిరాశే మిగిలేది. తన భర్త ప్రసాద్‌ని తప్పకుండా తీసుకువస్తాడు అని ఎదురుచూచే కామేశ్వరమ్మ, భర్త ఒంటరిగా తిరిగి రావటంతో హతాశురాలయ్యేది.

* * *

ఇరుగు పొరుగు చెప్పిన సలహాలను అనుసరించి దేవుళ్లకి మ్రొక్కుకుని, గ్రహశాంతులు చేయించి, పూజలు చేయించేది కామేశ్వరమ్మ. తన కొడుకు ఈ లోకంలో బ్రతికి లేడేమో—అన్న సందేహం రాగానే మనిషి నిలువెల్లా గజ గజ వణికిపోయేది. అలాంటి దుష్ట ఆలోచన వచ్చినందుకు పరిహారంగా దేముడి పటం దగ్గరకెళ్లి, దీపం వెలిగించి "నా బాబు నా దగ్గర లేకుండా దూరంలో ఉన్నాసరే నాకు కొంత సంతోషమే. కానీ, నా బాబు ఈ లోకంలో ఎక్కడో అక్కడ సుఖంగా ఉండేలా చూడు భగవాన్" అంటూ ప్రార్థించేది.

ఎవరయినా వచ్చి "మావాడు మీ ఇంటికి వచ్చాడా ?" అని అడిగితే చాలు కామేశ్వరమ్మకి దుఃఖం ముంచుకువచ్చేది. ఆ పిల్లవాడు తల్లిదండ్రుల దగ్గర స్థిమితంగా ఉన్నాడు అన్న కబురు తెలుసుకునేదాక తోచేదికాదు కామేశ్వరమ్మకి.

* * *

మంచి సంబంధం కుదరటంతో కూతురు రాధ పెళ్లి చేశారు కామేశ్వరమ్మ దంపతులు. పందిట్లో అంతా సందడిగా ఉన్నా కామేశ్వరమ్మ హృదయం మటుకు శూన్యంగానే ఉంది. పందిట్లో [illegible] పెట్టుకుంటున్న కామేశ్వరమ్మను అటువైపు పనిఉండి వచ్చి చూచిన క్రొత్త వియ్యపురాలు "అయ్యో ! వదినగారూ ! అలా బాధపడుతున్నారు ఏమిటి ? మీ అమ్మాయి గురించా? ఆడపిల్లలు పెళ్లిళ్లు చేశాక పరాయి ఇళ్లకు వెళ్లరూ ? మీరు రాలా, అలాగే మీ అమ్మాయి మా ఇంటికి వస్తుంది. ఏం బాధపడకండి. ఇది లోకంలో రివాజు" అంటూ వోదార్పు మాటలు చెప్పింది. కామేశ్వరమ్మ తన బాధ అంతా తిరిగిరాని కొడుకుని గురించని, కూతుర్ని గురించి కాదని చెప్పలేకపోయింది ఆరోజు.

* * *


రాంమూర్తి చదువు పూర్తయి ఉద్యోగం దొరికిన వెంటనే మంచి పిల్లను చూచి పెళ్లి చేసి వాళ్ల బాధ్యత తీర్చుకున్నారు కామేశ్వరమ్మ, వెంకట్రామయ్యగార్లు. రాంమూర్తి ఉద్యోగం వూరు వెళుతూ "అమ్మా, మీరిద్దరూ మాకూడా వచ్చి మాతోటే ఉండండి. అందరమూ ఒకచోటే ఉందాము" అని బ్రతిమలాడాడు.

కామేశ్వరమ్మ మటుకు అందుకు అంగీకరించక "మేము ఇక్కడే ఉంటాము. మన ప్రసాద్ ఏనాటికయినా తిరిగివస్తే ఇక్కడికే వస్తాడు. వాడికి ఈ వూరు, ఈ ఇల్లు గుర్తు. మీరు వెళ్లిరండి" అని కొడుకుని, కోడల్ని సమాధానపరచి, వాళ్లని సాగనంపింది.

* * *

మంచంమీద పడుకుని గతాన్ని తల్చుకుంటున్న కామేశ్వరమ్మ, వెంకట్రామయ్యగార్లకి, ఒకదాని వెంట ఒకటి లోగడ జరిగిన సంఘటనలన్నీ వరుసగా సినిమారీళ్లలా జ్ఞప్తికి వచ్చాయి. అలా మంచంమీద పడుకునిఉన్న కామేశ్వరమ్మకి పరాకుగా ఒక్క కునుకు పట్టిందో లేదో, ఇంతలో ఎవరో తలుపు చప్పుడు చేయటం వినిపించింది. "ఎవరు వారు ?" అంటూ తలుపు దగ్గరకెళ్లిన కామేశ్వరమ్మకి, చేతిలో సంచీతో ఒక నూతన వ్యక్తి దర్శనమిచ్చాడు. "ఎవరు కావాలండి ? మీరు ఎవరు ?" అని ప్రశ్నించిన కామేశ్వరమ్మకి "వెంకట్రామయ్యగారి ఇలు ఇదేనాండి ? నేను వారి అబ్బాయిని. హరిప్రసాద్‌ని" అని సమాధానం చెప్పాడా నూతన వ్యక్తి. దీపపు వెలుతురులో ఆ వ్యక్తిని తన ప్రసాద్‌గా గుర్తించిన కామేశ్వరమ్మ "బాబు ప్రసాద్— వచ్చావా! ఎన్నాళ్ల కెన్నాళ్లకి నిన్ను చూశానురా ! రా బాబు—లోపలికిరా" అంటూ కలవరిస్తున్న కామేశ్వరమ్మని "ఏంటి కాముడూ—కలకన్నావా ? కలవరిస్తున్నావులే ..." అని లేపారు వెంకట్రామయ్యగారు.

"అయ్యో కలా ! ఎంత మంచి కల. నా బాబు నా దగ్గరికి వచ్చినట్లు కల గన్నాను. ఈ కల నిజమయితే బాగుండు" అనుకోసాగింది కామేశ్వరమ్మ. ●



వ ని తా లో క ం

ఒంటిపూట భోజనం...!

"ప్రతి సోమవారం ఒక పూట ఉపవాసం ఉండమని మన ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి దేశ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశాడు." అన్నాను డైనింగు టేబిలు దగ్గర కూచుంటూ.

"ఆ పోదూ! అదంతా అజీర్ణ రోగం ఉండి అరగనివాళ్ళకిగానీ, మనకి కాదు ఒక్క పూట తినకపోయామంటే కాళ్ళుగజగజా, కళ్ళు గిరగిరా తిరిగి క్రింద పడిపోతాను" అన్నాడు తమ్ముడు

మా తమ్ముడి మాటను ఖండించటమే అలవాటుగా పెట్టుకున్న మా మరది—

"బయపడకు భయ్యా! శనివారంలాగా ఒక పూట ఉపహారంతో ఉండచ్చుతే"అని తమ్ముడి వెన్ను చరిచి ధైర్యం చెప్పాడు.

అరడజను చపాతీలు, ఆరు అరటిపళ్ళు, అర్ధసేరు పాలు అల్పాహారంగా తీసుకుని శని వారం ఏకభుక్తం ఉండటం మా మరదికి అలవాటు మా మరిదే కాదు, చాలామంది శనివారం, శనివారం అని భోజనంగాన్నా ఎక్కువగా టిఫిన్ దట్టిస్తారు. ఇంకా కొందరు మా తమ్ముడి కోవకు చెందినవాళ్ళు ఒక్క పూట అన్నం మానేస్తే ప్రాణాలు మునిగి పోయినంతగా హడావుడి చేస్తారు నిజానికి ఒక్కపూట భోజనంమానేయటం ఏమంత కష్టమయింది కాదు పట్టుదల ఉండాలే గానీ చేయలేని పనంటూ ఉండదు.

మా చిన్నతనంలో మా అమ్మమ్మ ఏకాదశులనీ, కార్తీక సోమవారాలనీ, మాఘపాది వారాలనీ ఇలా ఎప్పుడూ ఉపవాసాలు ఉండేది.

ముప్పొద్దులా గడ్డ పెరుగు పోసుకుని అన్నం తిని మధ్య మధ్య చిరుతిళ్ళు తినే మాకు ఆవిడ ఉపవాసాలు చూస్తే వింతగా ఉండేది. 'అమ్మమ్మా, నీకు ఆకలి అవదా? రోజుల్లా అన్నం తినకుండా ఎలా ఉంటావు!' అని మేము అడిగేవాళ్లం.

"ఉదయం లేస్తూనే ఇవాళ అన్నం తినను అని మనస్సులో అనుకుంటాను, ఆమాటే ప్రతి నరానికి ప్రసారమై పోతుంది. దాంతో కడుపులో పేగులుఆకలి ఆకలిఅనిఅరవకుండా నిద్రపోతాయి ఇక ఆకలీ ఉండదు, అన్నం తినాలనీలనిపించదు."అనేది మాఅమ్మమ్మ

నిజం కూడా అంతేను తినాలనుకుంటే ఆకలేస్తుంది గానీ, మానేద్దా మనుకుంటే తిండిమీదికే దృష్టి పోదు రోజుల తరబడీ ఏమీ తినకుండా ఉండటం కష్టంగానీ ఒక్కపూట మానేయటానికి పెద్ద రాద్ధాంతము చేయక్కరలేదు.


చాలారోజులుగా మాఇంట్లో సకుటుంబంగా శనివారాల ఏకభుక్తం అలవాటు సాధారణంగా శనివారం సాయంత్రం ఏదన్నా టిఫిన్ చేస్తుండేదాన్ని కానీ ఇటీవల అలా టిఫిన్ చేయటం ఎందుకనో నాకు ఇష్టం లేకపోయింది. ఒకపూటభోజనం భగవదార్పితము చేయాలనుకున్నప్పుడు మళ్లీ ఈటిఫిన్ అనే తగిలాటం ఎందుకు? శుభ్రంగా మానేస్తే ఏం! ఒక్క పూట ఏమీ తినక పోతే ప్రాణం పోదుగా అనిపించింది అనుకున్నదే తడవుగా అది అమల్లో పెట్టేసాము. పెద్దవాళ్ల దగ్గిర్నుండీ, ఏడేళ్ల చిన్నపిల్లదాకా అందరం శనివారం సాయంత్రం నిరాహారంగానే ఉంటాము. మొదట్లో పిల్లలు కాస్త ప్రతిఘటించారు కానీ— .

"ఒక్కొక్క సంవత్సరం కొన్ని ప్రాంతాలలో వానలే కురవవు. మరికొన్నిచోట్ల ఎక్కువగా కురిసి పంటలు కొట్టుకుపోతాయి అలాటప్పుడు ఆహారపదార్థాలుతక్కువగా పండి అందరికీ సరిపోవు. దొరికినయ్యి కదా అని మనలాటివాళ్లు చాలా కొనుక్కుని మూడుపూటలా తింటుంటే—దొరకనివాళ్ళు ఆకలితో అలమటించిపోతారు వాళ్ల పిల్లలు అమ్మా ఆకలే అని ఏడిస్తే అన్నం పెట్ట లేక వాళ్లమ్మ కూడా ఏడుస్తుంది అందుకని మనం ఒకపూట అన్నం మానేసి బియ్యం నిలవచేస్తే అవి దొరకనివాళ్లకు ఇవ్వచ్చు. అందుకనే భగవంతుని పేరు చెప్పుకుని ఉపవాసం చేయాలి వారానికి ఒకపూట మనం అన్నం మానేస్తే మీలాటి చిన్న పిల్లలెందరో వారానికి ఒక్కపూటైనా కడుపునిండా తినగలుగుతారు" అన్నాను మా పిల్లలతో

ఆమాట వింటూనే మా చిన్నమ్మాయి కళ్లనిండా నీళ్లు నింపుకుని "అమ్మా నిజమేనా! మనం ఒక్కపూట అన్నం మానేస్తే—అన్నంలేక ఏడ్చే చిన్న పిల్లలకి అన్నం పెడ్తారా? అలాగైతే మేము వారానికి రెండుపూటల అన్నం మానేస్తాం" అన్నది

అప్పటినుండీ శనివారం సాయంత్రం మా పిల్లలు ఏమీ తినరు ఉంటే రెండు అరటిపళ్లు తీసుకోటం, లేకపోతే గ్లాసెడు మజ్జిగతో సరిపెట్టుకోటం, రెండు నెలలుగా మా ఇంట్లో ఈ పద్ధతి అమల్లో పెట్టాం. మొదట్లో చిన్నపిల్లల్ని ఆకలితో పడుకోబెట్టటం కష్టంగా, జాలిగా ఉండేది. కానీ, ఆరోగ్యపు దృష్ట్యా అది చాలా మంచి పద్ధతి అన్న ఉద్దేశ్యంతో మనస్సు దిటవు పర్చుకున్నాను

ప్రతి ఒక్కరూ ఈవిధంగానే పట్టుదలగా వారానికి ఒకపూట ఉపవాసం ఉన్నట్లయితే ఆహారపదార్థాలు పొదుపు చేయటమే గాక, మన ప్రధాని మాటని గౌరవించి, మనకున్న దేశభక్తిని నిరూపించుకున్నవాళ్లమే గాక, ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చినవాళ్లమవుతాం. యస్ యస్ ప్రసూనా శ్రీ



హాండ్ బాగ్


ఆధునిక యువతుల చేతుల్లో మనం అందమైన డిజైన్లు, రక రకాల హాండిల్స్‌తో మిలమిలలాడే హాండ్‌బాగ్స్ నెన్నిట్నో చూస్తుంటాము. కానీ నేనిప్పుడు చెప్పబోయేది యింకొక రకం హాండిల్స్ గల ప్లాస్టిక్ హాండ్‌బాగ్. సాధారణంగా హాండ్‌బాగ్ లన్నిటికీ హాండిల్ చివరికి పూర్తిచేస్తారు. కానీ నేను దీనికిమాత్రం హాండిల్స్ దగ్గర్నుంచే పని ప్రారంభించాల్సి ఉంటుంది.

ఇక దీనికేమేమి కావాల్సి ఉంటుందో పరిశీలిద్దాం. మొదట లోహంతో (బంగారం మాత్రంకాదు) తయారుచేయబడిన గాజుల జత ఒకటి, మీ కిష్టమైన రంగు గల ప్లాస్టిక్‌వైర్ 100 మీటర్లు. ఈ ప్లాస్టిక్ వైర్ పొడవు మీరు తయారు చేసుకునే సైజ్‌ని బట్టి మారుతూ ఉంటుంది

తర్వాత సమచతురస్రాకారంగానున్న కార్డ్‌బోర్డ్ ముక్కను తీసుకోవాలి. ఈ కార్డ్‌బోర్డ్ ముక్క మీరు తయారు చేసుకోదలచుకున్న సంచీ పరమాణంకన్నా పెద్దదిగా ఉండాలి ఉదాహరణకు 6×3 అం. సైజ్ బాగ్ తయారు చేసుకొనేందుకు ×6 అం సైజ్ గల కార్డ్‌బోర్డ్‌ని తీసుకోవాలి

ఇప్పుడు కార్డ్‌బోర్డ్‌కి రెండువైపులా తయారుగా ఉంచుకున్న గాజులను సరిగ్గా ఒక దానిక్రింద మరొకటిఉండేట్లు అమర్చి, సూది దారంతో వాటిని కార్డ్‌బోర్డ్‌కి కలిపి గట్టిగా కదలకుండా అక్కడక్కడ కుట్లువేసి ముడి వేసుకోవాలి. గాజులు సరిగ్గా ఒకదానికింద మరొకటి ఎదిరినప్పుడే సంచీ బాగా తయారవుతుంది. అనంతరం మీరు కోరుకున్న సంచీ డిజైనును 1 వ బొమ్మలో చూసిన విధంగా కార్డ్‌బోర్డ్‌మీద గీసుకోవాలి. బొమ్మలో చూపిన డిజైను 'హనీకూంబ్'ని పోలి ఉంటుంది అలా గీసుకున్న డిజైన్‌మీద మధ్యదూరం సమానంగా ఉండేట్లుగా పుస్తకాలు కుట్టుకునే సూదితో రంధ్రాలు చేసుకోవాలి. ఈ రంధ్రాలలోనించి ప్లాస్టిక్ వైర్‌ని సులభంగా పోనిచ్చేందుకు వీలుగా ఉండాలి. ఇలా 100 బెజ్జాలు పొడవాలి

తర్వాత చాలినంత వైర్ ముక్కని తీసుకుని ఒకవైపు గాజు దగ్గర ముడితో ప్రారంభించి వైర్‌ని మొదటిరంధ్రంగుండా గాజుని కలుపుతూ పోనివ్వాలి. తర్వాత వైర్‌నిరెండో వైపుకు తీసుకొచ్చి, అటువైపు ఉన్న గాజు చుట్టూ పోనిచ్చి మరల రెండవరంధ్రంగుండా పోనివ్వాలి. ఇలా రంధ్రాలన్నీ పూర్తిఅయేదాకా



ప్లాస్టిక్ వైర్‌ని కార్డ్‌బోర్డ్‌లో చేసుకున్న రంధ్రాలద్వారా గాజులను కలుపుతూ నిలువుగా పోనివ్వాలి

నిలువుగా చేసుకుంటూ రావాలి నిలువు పూర్తి అయింతర్వాత గాజు దాదాపు సగం ప్లాస్టిక్‌వైర్‌తో కప్పబడి మిగతా సగం ఖాళీగా ఉంటుంది వైర్‌ని ముడి వేసుకుని జాయింట్లను చేసుకోవచ్చు. అలా ముడి వేసుకున్నప్పుడు కొసలు లోపలి వైపుకుపోయేట్లు చేసుకోవాలి

ఇంతకుముందు మాదిరిగానే యిప్పుడు అడ్డంగా పని ప్రారంభించాలి. ఈసారిమాత్రం గాజులోనించిగానీ, గాజుని కప్పుతూగానీ ప్లాస్టిక్ వైర్‌పోదు. ఇప్పుడు నిలువు వైర్లమీద ప్లాస్టిక్ వైర్‌ని వలను అల్లిన విధంగా అడ్డంగా అల్లుతూపోవాలి. అలా మొదలుపెట్టి ఒక వరస పూర్తికాగానే కార్డ్‌బోర్డ్‌ని రెండోవైపు తిప్పి, రంధ్రంగుండా ప్లాస్టిక్‌వైర్ యీ వైపుకు తెచ్చి యిటు వైపు కూడా అల్లిక చేసుకుంటూపోవాలి ఇలా చేస్తూ మొత్తం అడ్డం అల్లికను పూర్తి చేసుకోవాలి.

ఇప్పుడు సంచీ తయారైంది కానీ అట్ట ముక్క మాత్రం లోపలే ఉండిపోయింది



తర్వాత అడ్డంగా అల్లిక చేసుకుని హాండ్ బ్యాగ్‌ని పూర్తి చేసుకోవాలి నీటిలో తడిపి కార్డ్‌బోర్డ్‌ని తీసేయాలి

కదా! దీన్ని కత్తిరించి తీయటానికి కొంత మాత్రం ప్రయత్నించకండి! అలాచేస్తే ప్రమాదవశాత్తు ప్లాస్టిక్ వైర్ తెగిపోయి, పడ్డ శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరు కావచ్చు. ఒక బక్కెట్‌నిండా నీళ్లు తీసుకుని తయారైన సంచీని కార్డ్‌బోర్డ్‌తో సహా దాంట్లో ముంచండి. కొంతసేపైంతర్వాత కార్డ్‌బోర్డ్ బాగా నాని మెత్తబడ్తుంది తర్వాత దాన్ని చిన్న చిన్న ముక్కలుగా విరిచి జాగ్రత్తగా బయటికి తీసేయవచ్చు. నీళ్లలో ముంచినందువల్ల గాజులుకానీ, ప్లాస్టిక్ వైర్ గానీ పాడయేదిలేదు

ఇప్పుడు తయారైన సంచీ చూడటానికి కొస్త ముతకగా కన్పిస్తుంది. పువ్వులతో, అతుకులతో ఉన్నా అందుకు సన్నటి పొడుగాటిగుడ్డపేలికతో కప్పుతూ కుట్టేయాలి ప్లాస్టిక్ వైర్ రంగుతో కలిసే గుడ్డతో లోపల లైనింగ్ చేసుకుంటే చూడటానికి అందంగా ఉంటుంది. దీన్ని తయారు చేయటానికి దాదాపు అయిదు రూపాయలు ఖర్చవుతుంది. ఒకటి రెండు రోజుల్లో సంచీని పూర్తి చేసుకోవచ్చు. సంచీని 2 వ ఫోటోలో చూపినట్లు లైనింగ్ చేయకుండా వదిలేయవచ్చు.

ఇలా తయారైన సంచిలో వస్తువులను రెండు గాజుల మధ్యనున్న ఖాళీలోనుంచి పెట్టుకోడానికి, తీసుకోడానికి వీలవుతుంది.

వ్యాసం: శ్రీమతి ఎన్. రామకృష్ణ.
ఫోటోలు: శ్రీ ఎన్. రామకృష్ణ

ఇంగ్లాండంటే ఇంతేనా!



జంధ్యాల రుక్మిణీ రామకృష్ణ

ఇంగ్లండు వెళ్తున్నానంటే ఎంతో సంబరం వేసింది. ఆ ముచ్చటంతా క్రిందటిసారి వ్రాసిన వ్యాసంలో వ్రాశాను (21-5-65) ఎలా ఉంటుందో, ఎలా ఉంటుందో అనుకొంటూ, విదేశాలకు వెళ్లే అవకాశం రావటం ఎంత అదృష్టం అని కులుకుతూ, పెళ్లాన్ని పుట్టింట్లో వదలి విదేశాలు వెళ్లి కూచునే బాపతు కాని శ్రీవారిని యిచ్చినందుకు దేవుడికి దణ్ణంపెట్టుకుంటూ, యీ చలిదేశం చేరాను వణుక్కుంటూ వచ్చిన కొత్తల్లో యిక్కడి పరిసరాలు, కుటుంబ జీవితం, ముఖ్యంగా స్త్రీ పరిస్థితి వగైరా గురించి ఏర్పడిన అభిప్రాయాలు, అనుభవాలు వ్రాశాను యిదివరలో వచ్చి యిప్పటికి చాల కాలం కావటంతో యిక్కడి వాతావరణం, మనుషులు, పద్ధతులు వగైరా అన్నీ బాగా తెలిసినాయి అందుకని యీసారి యిక్కడి సంగతులు ముఖ్యంగా సరదాగా ఉండేవి రాద్దామని కూచున్నాను ఈ పాశ్చాత్యదేశాలు ఎంతో గొప్పవని మనలో చాలమంది మోజుగా ఉంటారు అదిపూర్తిగా నిజంకాదని యిక్కడికి వచ్చాక తెలిసింది ఇక్కడ మా అనుభవాలు, స్నేహితుల అనుభవాలు, చదివిన పుస్తకాలు నేర్పిన విషయాలు వగైరా ఆధారంగా యీసారి వ్రాస్తున్నాను. ఇందులో ఉద్దేశ్యం ఏమిటంటే కాస్సేపు నవ్వి, నవ్వించటమే కనుక దీనిని రాజకీయ నాయకుల ఉపన్యాసాలకు మల్లే తేలిగ్గా తీసుకోవాలి

ఇక్కడికి కొచ్చేముందు మాకేదో కాస్త ఇంగ్లీషు వచ్చని అనుకొన్నాం తీరా వచ్చాక వూళ్లో దిగిన వో గంటసేపటికే తెలిసిపోయింది—మా కిక్కడ ఒక్క మాట గూడా అర్థంకావటంలేదని! తర్వాత వో వారం పది రోజుల్లో వోమాదిరి పని గడుపుకొనేందుకు సరిపోయే ఇంగ్లీషు నేర్చుకొన్నాం. అప్పటి నుంచీ యిప్పటిదాకా మా ఇంగ్లీషు అలాగే ఉండిపోయింది ఇది చాల విచారకరమైన విషయము. ఇంత విచారంలోనూ ఒక్కటే వోదార్పు కనిపిస్తుంది. అదేమిటంటే మనమే కాదు ఎవరూ కూడా ఇంగ్లీషు తప్పులు లేకుండా మాట్లాడలేరులే అని అసలు సంగతేమిటంటే మాట్లాడగా, మాట్లాడగా ఇంగ్లీషు నెమ్మదిగా బాగుపడుతుందిలే అనుకొన్నాం. తీరా చూస్తే బాగుపడటం మాట దేవు డెరుగు ఇండియాలో నేర్చుకొన్నదంతా మర్చిపోవటం మొదలుపెట్టాం. ఇక్కడ మేము తెలిసికొన్న దేమిటంటే, ఇంగ్లీషు భాషలో 'నైస్' అనే మాట తప్ప మరో విశేషణము లేదని. ఎందుకంటే యిక్కడ అది తప్ప ఇంకొకటి యింతవరకూ వినలేదు. వాతావరణం నైసుగా ఉంది. హోటలు నైసుగా ఉంది స్మిత్ నైస్‌మాన్, స్మిత్ భార్య బట్టలు నైస్‌గా ఉన్నాయి మీరు శలవలు నైస్‌గా గడిపారనుకొంటాను. ఇదంతా కూడా నైస్‌గా మాట్లాడటం క్రిందే లెక్క. తర్వాత ముఖ్యమయిన విషయం—ఉచ్చారణ, ఎంతో నైస్సైన ఉచ్చారణ ఉన్నట్లు చూపటం చాల తేలిక యిక్కడ పళ్లమధ్య (ఆరిపోయిన) పొగగొట్టం కరిచి పట్టుకొని గొణగటం—తరువాత ప్రతి వాక్యం చివరా ఈజ్ ఇన్‌ట్ ఇట్? (అవును కదూ) అని అనటం ఎదిటి వాళ్లకు పెద్ద అర్థంకాదు. అయినా మీ ఇంగ్లీషు ఉచ్చారణ ఉత్తమ స్థాయిలో ఉందని మెచ్చుకొంటారు.


ఊళ్లోకి రాగానే చూసిన రెండో విషయం వూరు స్వరూపం. పూర్వకాలంలో వీరులు కవచాలు ధరించేవారట. అలాగే ఫాదరీలు బొచ్చుతో నిండిన చొక్కాలు తొడుక్కునేవారట. మన యోగీశ్వరులు నేలమీద, ముళ్లమీద పడుకొనేవారట—ఇదంతా ఎందుకు? శరీర సౌఖ్యం ఎక్కువయితే శరీరం చెప్పిన మాట వినదని. ఈ సత్యం గ్రహించి ఇంగ్లీషు వాళ్లు వాళ్ల వూళ్లు నిర్మించుకొన్నారు. పైన చెప్పిన వాటిని తలదన్నే పద్ధతిలో శరీరానికి, మెదడుకు వ్యాయామం యిచ్చేందుకు. మరో తమాషా, మన దేశంలో డాక్టర్లు కానివ్వండి, లాయర్లు కానివ్వండి, వూరంతా ఉంటారు. కనుక ఏ ప్రాంతంలో నయినా సరే, వో మంచి డాక్టరు కావాలంటే దొరుకుతాడు. ఇక్కడ మనిషి గొప్పతనాన్ని నిర్ణయించేది అడ్రసు. డెంటిస్టులంతా బీమాంట్ స్ట్రీట్‌లో ఉంటారు. కనుక బీమాంట్ స్ట్రీట్‌లో ఉన్న డెంటిస్టులే గొప్పవాళ్ళు. పొరపాటున యింకో రోడ్డులో డెంటిస్టు లెవరైనా ఉంటే వాళ్ల పళ్ళు వాళ్లు పీక్కోవలసిందే కాని— ఒక్క పేషెంటు గూడా రాడు

ఇంగ్లండు బాగా అభివృద్ధి చెందిన దేశం కనుక—మనంకూడా వాళ్లమాదిరిగా వూళ్లు నిర్మించుకొంటే బాగుంటుందని—మన పెద్ద తలకాయలు అనుకొంటూ ఉండవచ్చును. కనుక ఇంగ్లీషువారు వూరు కట్టే పద్ధతి క్లుప్తముగా చెబుతాను — ఇందులో ముఖ్య సూత్రం ఏమిటంటే, వూరిస్తానుగాని, వూళ్లో

ఎక్కడేముందో కాని ఎవరికీ తెలియకూడదు! ముఖ్యంగా ఫారిన్ వాళ్లకి ! 1. సూటి రోడ్లు ఎప్పుడూ వేయకూడదు. ఇంగ్లీషు వాళ్లు రోడ్లమీదే ప్రేమ ప్రదర్శనాలు యిస్తూ ఉంటారు కనుక మరుగు ఉండడం అవసరం ! కనుక రోడ్లను వీలయినంత వంకర టింకరగా, వీలయితే S,V,Y,W,O వగైరా ఆకారాల్లో తిప్పాలి. పది గజాల దూరంలో ఏముందో కనిపించకూడదు.

అలాగే రష్యాతో స్నేహానికి గుర్తుగా N రోడ్డుగూడా వేయవచ్చును. అన్నిటికంటె, ఏం భాషలో ఉన్న వంకరటింకర అక్షరా లన్నీ ఏరి రోడ్లు వేస్తే మరీ బేషుగ్గా ఉంటుంది.

2. ఒకే రోడ్డుకి పది గజాలకో పేరుపెట్టాలి వంగినా, వెడల్పయినా, సన్న పడినా వగైరా వగైరా ప్రతి దానికి పేరు మార్చాలి. తీరా రోడ్డు V వంకర తిరిగి వెనక్కి పోతే మటుకు పేరు మార్చకూడదు,



ఖర్మకాలి రోడ్డు సూటిగా ఏడిస్తే వీలయి నన్ని పేర్లు పెట్టాలి. (హై హోల్‌బర్న్, న్యూ ఆక్స్‌ఫర్డ్ స్ట్రీట్, నట్టింగ్‌హిల్ గేట్. హాలాండ్ పార్క్ మొదలగునవి.) ఇన్ని రకాలుగా రోడ్లను చిన్నాభిన్నం చేసినా కొంత మంది మొండి ఘటాలకు వంట పట్టు వచ్చును కనుక ఒకే పేరును బోలెడు రోడ్లకు పెట్టండి—తిక్క కుదుర్తుంది. (మాడ్‌లేన్ స్ట్రీట్,మాడ్‌లేన్ రోడ్ వగైరా) ఎవెన్యూ, పార్క్, క్రెసెంట్ ఇలా రోడ్ల పేర్లకు పర్యాయపదాలున్నాయట. ఇవన్నీ వాడితే ఎంత పెద్ద బుర్రయినా బోల్తా కొట్టాల్సిందే లండన్‌లో మాప్ లేకుండా యీ చివర నుంచీ ఆ చివరదాకా తిరగగలిగిన మొనగా డింతవరకు పుట్టలేదట !

3. ప్రతి రోడ్డు పేరు పెద్ద బోర్డు మీద వ్రాసి ఎవరికీ కనుపించకుండా ఆకాశ మంత ఎత్తున పెట్టాలి. లేదా భూమిలో పాతేయాలి. అదీ కాకపోతే ఎవరింటి గోడకో అతికించి దాని నిండా తీగలు, - లతలు పాకించాలి.

4. మినిస్ట్రీ ఆఫ్ టౌన్ అన్డ్ కంట్రీ ప్లానింగ్ అని యిక్కడ ఒకటుంటుంది. అది మన దేశంలో కూడా తయారయితే యీ చికాకులన్నీ పరాకాష్ఠ నందుకొంటాయి వూళ్లో దిగాం. వూరు చూశాం. వూళ్లో భాషను 'విన్నాం'. కాస్సేపు వూరివాళ్లను చూద్దాం. ఇక్కడ అనేక కొత్త విషయాలు తెల్సుకోవచ్చని ఆశపడుతూ వచ్చాను తీరా చూస్తే తెలుసుకొన్న విషయాలు రెండు వీళ్లకు లైఫ్‌లో టేస్ట్ లేదని. ఉన్నది 'షో' ఒకటేనని. థియేటర్సుకు వెళ్లటం ఫ్యాషను! ఇంట్లో లైబ్రరీ పెట్టుకోవటం ఫ్యాషను ! లైబ్రరీ అల్మారా రంగుతో సరిపోయే బైండు పుస్తకాలు కొనటం పెద్ద టేస్టు ! ఆ పుస్తకాలలో ఏముందో మాట్లాడగూడదు. 'షేక్స్‌పియర్ గొప్పవాడు.' 'ఎందుకని?' 'ఏమో!' లైబ్రరీలో ముఖ్యమైన పుస్తకాలు, 'ఏ వాల్యూమ్ ఆఫ్ ఇంగ్లీష్ బర్డ్స్', 'ఆర్ట్ ఆఫ్ మిడ్ఐవల్ ఏజెస్' అంటే షుమారు బొమ్మల పుస్తకాలు. ఏమిటి దీనికి కారణం, అంటే—లైబ్రరీ ఫ్యాషను కనుక కొనాలి—అంతే !

ఏ దేశంలోనూ మాట్లాడనిది, యీ దేశంలో అది తప్ప యింకొకటి మాట్లాడ నిది ఒక విషయ ముంది. అది ఏమిటంటే—(నవ్వకూడదు,) వాతావరణం. మన దేశంలో ఇద్దరు కలుసుకొంటే కుశలప్రశ్నలు, సినిమాలు, దేశం, ఆఫీసు విషయాలు వగైరా ఏవో ఒకటి మాట్లాడుకొంటాం. ఇక్కడ ఏ యిద్దరు కలిసినా మాట్లాడుకునేది వాతావరణం గురించి. వాతావరణం గురించి మాట్లాడడం చేతకాకపోతే (మాబోటి పారి నర్లు) వాళ్ల నాగరిక సంఘంలో చోటు దొరకదు. (మనలో మన మాట—వీళ్లకు వాతావరణం అంటూ ఏం ఏడిసింది కనుక—ఎప్పుడూ చలి, వణుకు తప్ప.)

అయినా మచ్చుకు—శీతాకాలంలో ఒకటి, ఎండాకాలంలో ఒకటి సంభాషణలు వ్రాస్తాను. ప్రతి రోజూ యిదే సంభాషణ జరుగుతుంది! కాని ఎంతో నిత్య నూతనంగా ఉన్నట్లు అందరూ అభినయిస్తూ మాట్లాడాలి—అదే నాగరికత !

శీతాకాలం సంభాషణ—

"ఇవాళ చాల చల్లగా ఉంది కదూ !"

"అవును చాల చల్లగా ఉంది. ఈ చలి అంటే నాకు విసుగు !

"అవును చలి అంటే నాకూ విసుగే. ఈమధ్య గత ఐదు సంవత్సరాలలో యింత చల్లని రోజు లేదట." (ఇలా ప్రతిరోజూ అనుకోవాలి.)

"అవును. సరిగ్గా నాకు గుర్తు. జనవరి 1960లో 23వ తారీఖు యిలాగే ఉంది. చచ్చే చలి, మంచు "

"అవును. నాకూ గుర్తే జనవరి 23వ తారీఖా—25వ తారీఖు అనుకొంటాను..."


"అవునవును. నాకు యిప్పుడు గుర్తు వస్తోంది. 25వ తారీఖే !"

ఇలా మాట్లాడుకొంటారు. ఇద్దరికీ తారీ ఖులతో సహా గుర్తున్నట్లే. తీరా జనవరి 1960లో ఆరోజున హాయిగా ఉండి ఉంటుంది.

ఎండాకాలం సంభాషణ సరిగ్గా దీని మాదిరే కాస్త ఎండను గురించి ఉంటుంది. ఈ సంభాషణబట్టి ఒక విషయం ఈపాటికి గుర్తించే ఉంటారు. అది అందరూ చెప్పు కొనే విషయమే. ఇంగ్లీషువాళ్లు 'హిపోక్రిట్స్' అని. వీళ్లలో మనుషుల మధ్య ప్రవర్తనలో నటన విపరీతంగా కనుపిస్తుంది. మర్యాద, మాటలు నోటిలోనుండి రావల్సిందేగాని మనసులోంచి రావు. (వీళ్లలో చాలామందికి అది ఉండదు)

ఇక్కడ మనుష్యుల మధ్య ప్రేమకన్న మనుషుల, కుక్కల మధ్య చెప్పలేని ప్రేమ! ఇది పూర్తిగా నిజం. అతిశయోక్తి లేదు. దేశంలోకి జబ్బుతో ఉన్న మనిషినయినా రానిస్తారు కాని—చచ్చినా పరీక్ష చేయ కుండా కుక్కలను రానివ్వరు. ఇక్కడో

(46వ పేజీ చూడండి)



మళ్లా మనింటికే వచ్చేసినట్టుంది!

వధువు మెచ్చిన వరుడు

అనంతభొట్ల వరలక్ష్మి శర్మ



పెళ్లిపందిరినిండా జనం కిటకిటలాడి పోతున్నారు. అసలే ఎండాకాలం! ఎన్ని ఫాన్లు పెట్టినా, ఎన్ని కూల్‌డ్రింక్స్ సప్లై చేసినా అధితులను సంతృప్తిపరచలేక పోతున్నారు. రుమాళ్లతో విసురుకునేవారు, మరికొంచం ఐసువేసి మంచినీళ్లు తెమ్మనేవాళ్లు, ఎటువైపు చూచినా ఎండబాధకు తట్టుకోలేక సతమతమైపోతున్నారు బంధువులంతా! యిక పిల్లల సంగతి చెప్పనే అక్కర్లేదు. వేసిన టెరిలిన్, నైలాన్ డ్రస్సులంతా విప్పి పారేయాలని విశ్వప్రయత్నంచేసి తల్లుల దగ్గర సన్నగా చివాట్లు తింటున్నారు. తల్లులకు మాత్రం ఏం సుఖం? కట్టుకున్న పట్టుచీరలు చెమటకు తడిసి ముద్దలైనా, తమ 'డిగ్నిటీకి ఎక్కడ లోపం' వస్తుందోనని మరికొన్ని నగలు దిగేసుకొని పెళ్లికి హాజరైయ్యారు. 2 గం. లకు ముహూర్తం. ప్రొద్దున్నే పెళ్లికూతురు గౌరిచేత గౌరీపూజ, వెంకటేశ్వర సమారాధన చేయించారు. పెళ్లి కొడుకు పీటలపైన కూర్చొని బ్రాహ్మలు చెప్పే మంత్రాలు పఠిస్తూ గౌరీ సాక్షాత్కారం కోసం ఎదురుచూస్తున్నాడు....

ఇంతలో అక్కడికి రాంబాబు వచ్చాడు రాంబాబు గౌరికి మేనత్త కొడుకు. చిన్నప్పటినుంటి ఎంతగానో ప్రేమించాడు కానీ గౌరికి అతనియందు గౌరవము, అభిమానమేకానీ ప్రేమలాంటి భావం ఏనాడు కల్గనందున అతని ప్రేమను నిరాకరించింది. కానీ రాంబాబు ఆ కోపాన్ని మనసులో వుంచుకోక పెళ్లిలో అంతా తనై తిరుగుతున్నాడు . పెళ్లివారికి అన్ని మర్యాదలు స్వయంగా తానే చేస్తున్నాడు పెళ్లి కొడుక్కి కూడా అతనంటే చాల యిష్టం.

"ఏమండీ అన్నయ్యగారూ . చాల పరధ్యాన్నంగా ఉన్నారు...?" పెళ్లి కొడుకు ఉలిక్కిపడ్డాడు ...రాంబాబు మాటతో.

"గౌరి యింకా రాలేదని పాపం." ఈసారి చెవి దగ్గరికివచ్చి చిలిపిగా అన్నాడు పెండ్లికొడుకు సమాధానంగా చిరునవ్వుతో రాంబాబువైపు చూచాడు.

పెండ్లి పందిట్లో అందరూ కులాసాగా కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు "అబ్బాయికి ఎక్కడున్నారు ఉద్యోగం ?" కుతూహలంగా ప్రక్కనున్న అతన్ని ప్రశ్నించేడో పెద్ద మనిషి.

"బి ఇ చదివాడట కానీ మిలటరీలో యింజనీరుగా ఉంటున్నారట మరి చూస్తూ చూస్తూ ఎలా చేస్తున్నారో ఈ సంబంధాన్ని జానకిరామయ్యగారు"

"వధువు తానై మెచ్చిన వరుడయ్యా .. మరింక చెయ్యకేంజేస్తాడు?"

"అబ్బాయి ఎర్రగా బుర్రగా వున్నాడని చూసుకుందేకానీ మిల్ట్రీవాడ్ని కట్టుకుంటే ఏం సుఖం? ఏ క్షణాన్ని యుద్ధం అన్నా వీళ్లు వెళ్లి రోడ్లు, అవీ పరీక్ష చెయ్యాలట ..... అలాగని ఎవరో చెప్పారు లెండి మనకేం తెల్సు అయినా జానకిరామయ్యగారు వస్తున్నారు యిక ఆవిషయం ఎత్తకండ్రా" టక్కున అంతటితో ఆగిపోయిందా సంభాషణ .

జానకిరామయ్యగారిది బాగావున్న సంసారం. పైగా ఒక్కగా నొక్క కూతురు గౌరి. చక్కటి సంబంధాన్నితెచ్చి, అల్లుడ్ని యిల్లరికం ఉంచుకోవాలనుకున్నారు అసలు గౌరి యిష్టపడితే రాంబాబునే తమ అల్లునిగా చేసుకొనేవారు .... గౌరి, రాంబాబునేకాక, అసలు ఏ యితర సంబంధాలను ఒప్పుకోలేదు. ఆమెకు 'యిల్లరికం' అంటే ఎంత

మాత్రం యిష్టంలేదు. వ్యక్తిత్వం వున్నవా డెవ్వడూ యిల్లరికానికి ఒప్పుకోడని, అలా ఒప్పుకోనివాడినే పెళ్లాడాలనే భావం ఆమెది. జానకిరామయ్యగారు తెచ్చే సంబంధాలన్నీ. ఇల్లరికానికి యిష్టపడే అబ్బాయిలే! మాటన్నిటిని త్రోసిరాజని 'హిందూ' పేపర్‌లో 'మెట్రిమోనియల్' కాలంలోని 'వధువు కావాలి' అని ప్రకటించిన సుధాకర్‌ను సెలక్ట్ చేసి, ఆ అడ్రసుకు ఓ కవరు రాసి పడేసింది

సుధాకర్ యింజినీరింగ్ పాసై ప్రస్తుతం మిలిటరీలో ఉద్యోగం చేస్తున్నాడు. అందగాడు అతనికి తండ్రితప్ప యితర బంధువులులేరు.. అతని తండ్రి రెండవ ప్రపంచ యుద్ధంలో మిలిటరీ పనిచేసి, ప్రస్తుతం రిటైర్‌అయి ఇంటివద్దనే వుంటున్నారు. అందువల్లనే కొడుకు మిలిటరీలో చేరటానికి ఆయన అభ్యంతరం చెప్పలేదు.

సుధాకర్ అడ్వర్‌టైజుమెంటుచూచి ఎవరో యిద్దరు ముగ్గురు ఉత్తరాలు రాశారు. ఆవేం అతనికి అంత సంతృప్తిగా లేకపోయింది గౌరి వ్రాసిన ఉత్తరం గూడా అసంతృప్తితోనే చేతికితీసి కవరు విప్పాడు. ముచ్చటగా, ముద్దులొలికే అక్షరాలతో ఇంగ్లీషులో వ్రాయబడి వుందా ఉత్తరం. దాని సారాంశం యిది

'తను ఎమ్. ఏ ప్యాసైనట్లు, మిలిటరీ ఉద్యోగమైనా తనకేం అభ్యంతరంలేదని పెద్దవాళ్లు తెచ్చే యిల్లరికపు సంబంధాలు యిష్టంలేక తానే స్వతంత్రించినట్లు, తన్ను చూడను లానారోజువస్తే పెద్దలతో మాట్లాడవచ్చని...'

సుధాకర్‌కు ఈ ఉత్తరం ఎంతో నచ్చింది ఇంతటి స్వతంత్రభావాలు కల్గిన అమ్మాయి కోసం తన నిరీక్షణ ఫలించిందనుకున్నాడు. తండ్రికీ ఉత్తరం చూపి, ఆయన అభిప్రాయం పైన, గౌరి ఉత్తరానికి జవాబిచ్చేడు సుధాకర్.

డియర్ గౌరీ,

నీ ఉత్తరం అందింది. నీ స్వతంత్ర భావాలు, విద్య అన్ని నాకు నచ్చాయి. కానీ 'పెళ్లి చూపులు' అనే సాంఘిక ఆచారం నా కంతగా నచ్చదు. ఎంత చదువుకున్న వాళ్లమైనా అందరిముందు, మనల్ని బొమ్మల్లా కూర్చోపెట్టి, వెయ్యి ప్రశ్నలెయ్యటం నాకు నచ్చదు. నువ్వు కూడా నాతో ఏకీభవిస్తావని తలుస్తాను

ఆదివారంనాడు మద్రాసుకువస్తే సాయంత్రం $5\frac{1}{2}$ గం. లకు పీపుల్స్‌పార్క్‌కు వస్తాను. అక్కడ మనం కల్సుకొని ఒకరి భావాలు ఒకరం తెల్సుకున్నాక పెద్దలతో మాట్లాడుదాం.

అంతమంది జనంలో మనం ఒకర్నొకరం ఎలా కల్సుకుంటామో ఏదో కథల్లోల్లాగా నువ్వనుకొని మరో అమ్మాయి దగ్గరికి వెళ్తానేమో. దయచేసి ఎర్రచీర కట్టుకొని వేరుగా కూర్చుంటే నిన్ను పోల్చగలను..... నేను సూటు వేసుకొని తెల్లరుమాలుకోటు జేబులోంచి కనపడేలా వుంచుకుంటా.....

మరిసెలవ్ ..సుధాకర్

ఆ ఉత్తరం పదే పదే చదువుకుంది గౌరి. . ..

*   *   *

గౌరి ఒక్కతే పార్క్‌కు బయలుదేరి వచ్చి ఒక మూలగా బెంచీపైన కూర్చుంది చుట్టు చాల జతలు హుషారుగా తిరుగుతూ వున్నారు. పిల్లలంతా కేరింతాలు కొడ్తూ ఆడుతున్నారు ఒక్కసారి ఆమెకు తను చేస్తున్న పని మంచిదికాదేమోనని పిస్తుంది. పెద్దవాళ్ళు తెచ్చే సంబంధంకాదని, తనంత తానే వెదకిన ఈ సంబంధం మంచిదని నమ్మక మేమిటి? ఒకవేళ అతను కానీ మంచివాడు కాడేమో?. తీరా చేసుకొని విడిచిపోతాడేమో అసలు అది నిజంగా పెళ్లికని చేసిందా, లేక సరదాకు మగవాడిలా రాసిన ఆడపిల్లో.. .ఛాఛా. అలాంటి రకం అనిపించదు అతని మాటలు చాల నిజాయితీగా ఉన్నాయి. గౌరికి అతనంటే ఎంతో నమ్మకం కల్గుతోంది సుధాకర్ అలాంటివాడుకాదు గట్టి నిశ్చయానికి వచ్చింది ...

'నేనిలాటి పని చేశానని అమ్మ, నాన్న ఏమంటారో! అతనేకులమో తను విచారించనేలేదు అయినా దానికంత పట్టింపులు లేవు. అమ్మ నాన్న నా మాటను కాదనరు. .. ఐనా యింతసేపైంది. ఇంకా అతను రాడేమిటి చెప్మా' అనుకొంది నిమిషాలు గడిచేకొద్దీ ఆమెకు అతన్ని చూడాలనే ఆత్రుత జాస్తవుతోంది 'అతను సూటు వేసుకొని, తెల్లరుమాలు కోటు జేబులో కనపడేలా పెట్టుకుంటానన్నాడుకదూ. మరి ఎక్కడా కనిపించడేం?' చుట్టు మరోసారి కలయజూచింది గౌరి అతనుచెప్పిన టైముకు యింకా 15 నిమిషాలు జాస్తి అయింది. పార్కులో దీపాలు వెలిగాయి. 'అయినా తన కేమిటి యింతతొందర? అరగంట ముందుగా వచ్చికూర్చుంది తను అతన్ని ప్రేమిస్తోందా? ఎందుకతని పేరు చెప్తే శరీరంలో ఏదో తియ్యని బాధ కల్గుతుంది? తన పిచ్చిగాని అతను వస్తాడో రాడో.. అసలు అతను ఎలా ఉంటాడో....తీరా అతను కథల్లోలాగా వికృతంగా ఉండటమో, లేక అంగవికలుడుగా వుండి, "క్షమించండి. .మీరింత అందంగా ఉన్నారు నేను వికలాంగుణ్ని" అంటూ నా మనసులో లేని పోని బాధను కల్గచెయ్యడు కదా? ఛాఛా అదంతా కదల్లో జరిగేవి. అయినా యితను యింకా రాలేదే. కూడా ఏ ఫ్రెండ్సునైనా వెంటేసుకొనివస్తాడేమో. వాళ్లముందు ఎలా మాట్లాడటం?

ఒకవేళ యిక్కడికివచ్చి నాకోసం వెదుకుతున్నాడేమో? వెదకటం దేనికి? అతను చెప్పినట్లు ఎర్రచీర కట్టుకొని వేరుగా కూర్చున్నాగా! అసలు నన్నుచూస్తే ఎవరైనా పోల్చేయగలరు ఎవరికోసమో నిరీక్షిస్తున్నానని'. అనుకొని విసుగ్గా వాచివైపు చూచింది 6 గం దాటబోతోంది....

"ఎక్స్యూజుమీ మేడం ." తియ్యటి కంఠం వినిపించి వెనక్కి తిరిగిచూచింది గౌరి ....

"మీపేరు గౌరికదూ.. "

"అవును మీరు . మీరు సుధాకర్ కదూ" గౌరి కంఠం వణికింది. తడబడుతూ ఒక్కొక్కమాటే అనసాగింది సుధాకర్‌ను చూడగానే అంతవరకు తనకు కల్గిన పిచ్చి ఆలోచనలకు నవ్వు వచ్చింది. "అంత చదువుకున్నారు . పెళ్లికొడుకునుచూస్తే అంత సిగ్గెందుకండీ మీ ఆడవాళ్లకు ...అయితే స్త్రీ తన సహజ లక్షణాలను మరుగుపర్చలేదు లేవండి . .మీకేం అభ్యంతరం లేకుంటే అలా కూర్చుందాము రండి"

నెమ్మదిగా ఇద్దరు నడుస్తు జనసమర్దం లేని ప్రశాంత వాతావరణంలోకి వెళ్లారు. వసంత రుతువుకావటంవల్ల పార్కులోని చెట్లన్నీ రంగు రంగు పూలతో మత్తైక్క వాసనలను ప్రసాదిస్తోన్నాయి. రంగు రంగు లైట్ల కాంతిపడి, సిగ్గుతో కందిపోయే గౌరి బుగ్గలు మరింత ఎర్రనైనాయి.

గౌరి ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తోందికాని, మనసు మనసులోలేదు. అతడు మంచివాడేనని, తన్ను మోసం చెయ్యడని సమర్థించుకోను ప్రయత్నిస్తున్నా, మనసు శంకిస్తోంది. యిద్దరూ చాల దూరం నడిచి బాగా వత్తుగా పెరిగిన గడ్డిమీద కూర్చున్నారు.

"ఏమండీ యింతదూరం ఒక్కమాటన్నా మాట్లాడకుండా నడిచారు."

"ఓహో! యిదే కాబోలు అబ్బాయి గారి ప్రశ్నల జాబితాలోని మొదటి ప్రశ్న" అనుకొని నవ్వుకుంది గౌరి...

"అదేమీలేదండీ .... క్రొత్తవాళ్లతో మాట్లాడితే....అదీకాక ... ఏమిటో ..... భయంగా . .." చుట్టూ కలయజూచింది.

"గౌరీ" సుధాకర్ తన్మయత్వంతో గౌరి చేతులను తన చేతిలోకి తీసుకోబోయాడు.

గౌరి గుండెలు వేగంగా కొట్టుకున్నాయి ఆకాశమంతా చీకటి పులుముకొనివుంది. . వాళ్లు కూర్చున్నచోట అట్టే దీపాలు కూడా లేవు.... 'ఒకవేళ ఇతను ఏమైనాచేస్తే' ఆ తలంపు రాగానే అతని చేతిలోని తన చేతిని లాక్కొని కొద్దిగా దూరంగా జరిగి కూర్చొని తన తొందరపాటుకు విచారించింది.

"గౌరీ....ఎందుకింత భయం నీకు నేను ఏ నీచభావంతోను యిలా రాలేదు. అంత చదువుకున్నదానివి .నువ్వు కూడా అందరిలా అనుమానపడితే నేనేమనుకోను? నిజమే! ఎంతైనా నువ్వు స్త్రీవి .నీ శీలాన్ని కాపాడుకోవలసిన బాధ్యత నీకువుంది నాలాంటి వాళ్ళు కొద్దిగా చొరవ తీసుకున్నా, మందలించాల్సిన అవసరం నీకు వుంది పరే పెళ్లయేవరకు నిన్ను తాకను లే! యిక ధైర్యంగా నాతో మాట్లాడు యిలా చూడు.. అసలు నావైపు సరిగా

వధువు మెచ్చిన వరుడు

కన్నెత్తి అయినా చూచావా? నేను నచ్చానా గౌరీ. .. .నువ్వు నాకెంతో నచ్చావు . స్త్రీ సహజమైన లావణ్యం నీలో మూర్తీభవించి వుంది. నీకళ్లలోని కాంతితో ఎంత దూరమైనా, ఏ కష్టాలనైనా ఎదుర్కోగలను గౌరీ. నీ కిష్టమైతే మీవాళ్లతో వచ్చి మాట్లాడుతాను."

గౌరి కళ్లెత్తి అతనివైపు చూడలేక పోతోంది. కానీ ఏమీ మాట్లాడకపోతే బాగుండదని, "మీరు నాకు నచ్చారు" అంటూ కళ్లెత్తి సుధాకర్‌వైపు చూచింది. అతను తనవైపే కళ్లప్పగించి చూస్తున్నాడని తెలియగానే సిగ్గుతో కుంచించుకొనిపోయి, మెల్లగా ప్రక్కనున్న గడ్డిపరకలను చేతితో తుంచుతూ ఒక్కొక్కమాటే చెప్పసాగింది.


"మా నాన్నగారితో మీరుగానీ, లేక మీ నాన్నగారుకాని వచ్చి మాట్లాడితే బాగుంటుంది. యిప్పటికే నేను చాల స్వతంత్రించాను. అసలు నేను మా బావను చేసుకోనందుకే నాన్నగారు చాల బాధపడుతున్నారు నాన్నగార్కి అల్లుడ్ని యింట్లో వుంచుకోవాలని కోర్కె. ఆయన భావాలతో ఏకీభవించలేక నే నీ ప్రయత్నం చేశాను భగవంతుడు నన్ను చిన్నచూపు చూస్తాడనుకోను."

"సెభాష్ గౌరీ.....నీ భావాలతో ఏకీభవిస్తున్నాను. నాకు కట్నం అనుకో ... ఇష్టం లేదు. మీ నాన్నగారు కాదు తీసికోవాలని పట్టుబడితే అది దేశరక్షణనిధికి విరాళంగా యిచ్చేద్దాం. నాకు పెద్ద ఆస్తి, పాస్తుల మీద ఏనాడూ ఆసక్తి లేదు.. . మా ఆస్తిని మా అమ్మను కూడా దేశం కోసం త్యాగం చేశారు మా నాన్నగారు. ఆయన అడుగుజాడలలోనే నడవాలనేది నా ఆశయం... నా ఆశయాలకుమా ప్రేమ ... నీవెన్నడూ అడ్డుగా నిలవకూడదు గౌరీ నీ ప్రేమలోపడి, నా కర్తవ్య నిర్వహణలో ... లోపం వచ్చినా, నీవే దానికి పరిష్కారమార్గం చెప్పాల్సి వుంటుంది.

దేశంకోసం మన బాధ్యత ఎంతగానో వుంది. దానికి వివాహబంధం అడ్డుగా నిలవకూడదు నేను మిలటరీ ఉద్యోగస్తుణ్ణి..... అవసరంవస్తే వాళ్లు ఎప్పుడు పిలిచినా వెళ్లాల్సి వస్తుంది. దానికి నువ్వేం బాధపడకూడదు. చూడు గౌరీ....! ప్రతి ఒక్కరూ స్వార్థం చూచుకుంటే దేశం ఏమైపోతుంది ? స్వరాజ్యం వచ్చాక యింకా యుద్ధాలు జరగకున్నా ఎప్పటికైనా రావని నమ్మకమేమిటి ? అందుకని వీలయినంతవరకు మనంచేసే ప్రతి పని మన చుట్టుప్రక్కల వారికీ, దేశానికి ఉపయోగపడేట్లు చేస్తే భగవంతుడు మనల్ని ప్రేమతో ఆదరిస్తాడు 'అయితే మీ కీ పెళ్లెందుకు?' అని నువ్వు అనుకోవచ్చు. ప్రతి మానవుడికి కోర్కెలు ఉండటం సహజం. తను కూడా పెళ్లి చేసుకొని భార్యతో స్వర్గసుఖాలు అనుభవించాలని వుంటుంది జీవితాంతం ఇంద్రియ నిగ్రహశక్తి వుంటుందనుకోను. పెళ్లి చేసుకకుంటే ఏ క్షణాన నేను ఏ బలహీనతకు లోనౌతానో? మా మేజర్ బలదేవ్‌సింగ్ చేసిన పని . ...తల్చుకుంటే ఎంతో బాధ అనిపిస్తుంది... ."అంటూ కళ్లనీళ్లు గిర్రున తిరగగా మాట అంతటితో ఆపివేశాడు ..

"ఏమైంది ?" ఆత్రంగా అడిగింది గౌరి...

"మేజర్ బలదేవ్‌సింగ్‌కు 40 ఏండ్లు ఉంటాయి. ..అతన్ని విగ్రహంమాసి పొడలి పోనివాళ్ళు ఉండరు .అతను స్త్రీని జీవితంలో నమ్మడు. జీవితాంతం పెళ్లి చేసుకోనని పట్టుపట్టి తన జీవితాన్ని దేశం కోసమే వినియోగిస్తాననే దృఢ సంకల్పం గలవాడు అంతటి ఉన్నత ఆశయాలు గల్గినా ... ... ఆడవాళ్లు కనిపిస్తే అవసరం ... కట్టుతూనే ఉన్నాడు,



కాశ్మీర్‌తో ప్రేయసిరింగ్ సెంటర్‌తో అందరికీ తర్ఫీదు యిస్తున్నాడు బలదేవ్‌సింగ్'' ఒక్కసారి అతని కళ్లముందు గతం గిర్రుని తిరిగింది.

*   *   *

సుధాకర్‌వాళ్లు కూడా అప్పుడు కాశ్మీర్‌లోనే ఉన్నారు. ఒకరోజు అందరూ సరదాగా బైట కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు ఉన్నట్టువుండి బలదేవ్‌సింగ్ రైఫిల్ తీసుకొని లేచి, సుధాకర్‌ను తనతో రమ్మని సైగ చేశాడు ఏమిటో అర్థం కాకున్నా, అతని మాటను కాదనే శక్తిలేక అతన్ని అనుసరించాడు సుధాకర్ ...

"ఇంతదూరం నిన్ను పిల్చుకొని వచ్చినా కారణం అడగవేం?" అన్నాడు మేజర్.. .

"అవసరమైతే మీరే చెప్తారుగా" సంభాషణ ఇంగ్లీషులోనే జరిగింది.

"దూరంగాచూడు ప్రకృతి ఎంత బాగుందో! దాన్నిచూస్తే నీలో తియ్యని భావాలు కల్గటం లేదూ ? ఇప్పుడు ప్రక్కన హో ప్రేయసి వుంటే యింక స్వర్గం చేరువలోనే ఉన్నట్లు వుంటుంది"

"ప్రేయసా? మీకు కూడా ప్రేమ, ప్రేయసిలాంటి మాటలు తెల్సా?" అంత వరకు అతని అలవాట్లు తెలియని సుధాకర్ ఆ మాటలకు ఆశ్చర్యపోయాడు "ప్రేయసి అంటూ, జీవితాంతం ఒకే వ్యక్తిని ప్రేమిస్తూ కూర్చోని మనసు పాడు చేసుకునేలాంటిది కాదు. నాలో ఉద్వేగం కల్గినప్పుడు నాకు ఎదురు వచ్చిన ఏ స్త్రీ ఐనా నా చేతుల నుండి తప్పించుకోదు ..."

ఆమాటలు విన్న సుధాకర్‌కు మేజర్ పైన, ఎక్కడలేని ఆగ్రహం ముంచుకొచ్చింది ఆ క్షణాన్నే అతన్ని అక్కడే 'షూట్' చేసేయాలన్నంత ఆవేశం కల్గినా, యిద్దరి మధ్యా, ఆ కొద్ది కాలంగా కల్గిన స్నేహం వల్ల ఆ పని చెయ్యలేకపోయాడు

"కావాలంటే నువ్వు కూడా హో పిల్లను వెదుక్కో" నవ్వుతూ సిగరెట్ వెలిగించాడు సింగ్.....

"ఇంకా నాలో అలాంటి భావాలు కలగటం లేదులెండి" వ్యంగ్యంగా అన్నాడు సుధాకర్ ఒక్కమారు సుధాకర్‌వైపు తీక్షణంగా చూచి, చూపు మరల్చుకున్నాడు మేజర్ .

అలా యిద్దరూ చాల దూరం నడిచి వచ్చారు మేజర్ కళ్ళకి ఎవరూ యింకా కనపడ్లేదు అతనిలో ఆవేశం జాస్తవుతోంది సుధాకర్‌కి విసుగు పుడ్తోంది .అతనసంగతి ఏమాత్రం తెలిసినా కూడా రాకపోను...కాని వెనక్కి తిరిగిపోవటం సభ్యతకాదని, అతన్ని అనుసరిస్తూ ఒక్కొక్క అడుగే ముందుకు వేస్తున్నవాడల్లా మేజర్ ఆగగానే తాను టక్కున ఆగిపోయాడు.

"బ్యూటిఫుల్..... మిస్టర్ సుధాకర్... నువ్విక్కడేవుండి మనవాళ్లెవ్వరూ యిటు రాకుండా చూడు.. వస్తే నన్ను కేకెయ్. . బై ది బై! నీకు వంటరిగా కూర్చుంటే తోచదేమో. ఈ బుక్ చదువు చాల బాగుంటుంది" అంటూ వేగంగా వెళ్లిపోయాడు.

సుధాకర్‌కు నోట మాట రాలేదు. ఈరోజు యితని పశువాంఛకు బలిఅయ్యే దెవరా? అని దూరంగా చూపు నిలిపాడు. . క్రింద లోయలోంచి హుషారుగాగెంతుతూ, తుళ్లుతూ హో 20 ఏళ్ల పడుచు లోయ ఎక్కి పైకివస్తోంది . ఇంతదూరం నుండి ఆ పిల్లను పసికట్టిన మేజర్ దృష్టిని అభినందించాల్సిందే అనుకున్నాడు 'ఎతే ఈ పిల్ల శీలం కొంత సేపటిలో నాశనం కాబోతోందా? దీన్ని ఆపు చెయ్యటం నా విధి కాదా?' అని తన్ను తానే ప్రశ్నించుకున్నాడు సుధాకర్ .

అప్పటికే మేజర్ లోయలోకి దిగేస్తున్నాడు అక్కడ అసలు జన సంచారమేలేదు

"మేజర్‌సాబ్" గట్టిగా కేకేసాడు 'ఏమిటన్నట్లు' వెనక్కి తిరిగేడు సింగ్ ."వెయిట్ ఎ మినిట్ ప్లీజ్" అన్నాడు .

మేజర్ కళ్లల్లోని విసుగు కొట్టవచ్చినట్లు కనుపించింది. గబ గబ లోయలోకి వెళ్లి, "మేజర్‌సాబ్. . ఆ పిల్ల జీవితం పాడు చెయ్యటం మీకు న్యాయమేనా?" కొద్దిగా భయపడుతూనే అన్నాడు. ఆ మాటకు పక పక నవ్వేడు సింగ్. "అనుభవం లేనివాడివి. . వీళ్లంతా యిటువంటి వాటికి అనుభవం ఉన్నవాళ్లోయ్. .నీకేం తెల్సు నన్ను వెళ్లనీయి"

"అదికాదు. ఆ పిల్ల ఏం అందంగా వుందని....."నీళ్లు నమిలేడు ."

"నాకు కావాల్సింది ఆ పిల్ల యవ్వనం. అందంకాదు .యిక నువ్వు యిక్కడనుండి వెళ్లిపో. ..నువ్వసలు నాకు కాపలా కాయక్కరలేదు. .." విసురుగా వెళ్లిపోయాడు. అయిదునిమిషాలు గడిచాయి. లోయలోంచి 'వెళ్ళు'మని కేక వినిపించింది. సుధాకర్ కాళ్ళు చేతులు వణుకుతున్నాయి. వెళ్లి అతన్ని ఆ ప్రయత్నంనుండి విరమించను తనకు శక్తిలేదు...కాని...ఒక ... ఈ అన్యాయానికి బలి అవుతూంటే చూడలేకపోతున్నాడు ... లోయలోంచి ఘర్షణ ప్రారంభమైంది. వదలమని ఆపిల్ల కేక లేస్తోంది. అరవనీకుండా మేజర్ గట్టి ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉంది.. . ఆ పిల్ల గొంతు అంతకంతకు క్షీణించసాగింది. .యిక అక్కడ నిలవలేకపోయాడు సుధాకర్... కాని ఆ సమయంలో తనేం చేసినా మేజర్ ఆగ్రహానికి గురి కావలసి వస్తుంది. మళ్లీ క్షణం ఆగాడు . ఈసారి మళ్లీ కేకలు గట్టిగా వినిపించాయి సుధాకర్ అటుకేసి పరిగెత్తాడు.. లోయలో ఆకుల గలగలలు వినిపిస్తున్నాయి. తన కళ్లబడిన దృశ్యం అతన్ని కలవరపెట్టింది. ఆ పిల్ల మేజర్ యినప హస్తాలలో నలిగిపోతోంది ."మేజర్‌సాబ్" మళ్లీ కేకపెట్టాడు మేజర్ అది వినిపించుకునే స్థితిలోలేడు ఆ పిల్లమాత్రం ఆ గొంతు విని తల పైకెత్తి తన్ను రక్షించమని చేతులూపింది . సుధాకర్ మళ్లీ కేకపెట్టాడు ఈసారి మేజర్ తన పట్టు సడలించి పైకి చూచాడు అదే అదనుగా ఆ పిల్ల లేచి వేగంగా పరిగెట్టసాగింది. మరుక్షణం మేజర్‌కసిగా, ఆ వైపు రైఫిల్ పేల్చటం, ఆపిల్ల కుప్పగా కూలి గిలగిలకొట్టుకోటం జరిగిపోయాయి.

మేజర్ విసుగ్గా సుధాకర్‌వైపు చూచి లోయ ఎక్కి వచ్చేశాడు. సుధాకర్ కుప్పగా కూలిన ఆ పిల్ల దగ్గరికి వెళ్లాడు బాధతో మెలికలు తిరిగిపోతోంది కాళ్ళు చేతులు కొట్టుకుంటోంది .. ఆ పిల్ల అనాథగా చనిపోతుంటే చూడలేక ఆ శరీరాన్ని తన చేతిలోకి తీసుకున్నాడు .. ఆ పిల్ల కృతజ్ఞతగా ఒక్కసారి చూచి సుధాకర్‌ను పెనవేసుకుపోయింది. సుధాకర్ ఆ పిల్లను రెండుచేతులతో పొదివి పట్టుకొని, ఆ అమాయకమైన కళ్లను తన పెదిమలతో స్పృశించగానే ఆ కళ్ళు శాశ్వతంగా మూసుకొనిపోయాయి. ఆ శవాన్ని అక్కడేవుంచి భారంగా అడుగులేస్తూ పైకివచ్చిన సుధాకర్, దూరంగా సింగ్ జరిగిందంతామరచిపోయి, ఇంకో పిల్లతో సరసాలాడటం గమనించి నిశ్శబ్దంగా అక్కడినుండి నిష్క్రమించాడు.

*   *   *

ఆనాటి సంఘటన కళ్లముందు జరిగింది జరిగినట్టు చెప్పేడు సుధాకర్. "అప్పటి నుండి స్త్రీ అంటే నాకు చాల పవిత్రభావం ఏర్పడింది....ఆ పిల్ల కన్నుల్లో కన్పించిన

వధువు మెచ్చిన వరుడు

కృతజ్ఞత తెల్పుకుంటే....నాతో దుఃఖం పెల్లుబుకుంది గౌరి. నాకో చెల్లెలుంటే ఆమె ఈవిధంగా బలి గావింపబడివుంటే మేజర్‌ను ఏం చేసేవాడినో! కానీ....''

''బాధ పడకండి....ఇంతకూ ఆ పిల్ల చాల అదృష్టవంతురాలు. అతని పశువాంఛకు బలికాకుండా ప్రాణాలు విడిచింది'' నిట్టూర్పు విడిచింది గౌరి.

''బాగా చీకటి పడింది గౌరి.... మీ నాన్నగారి ఫోను నెంబరిస్తే, మేము రేపు మీ యింటికి వస్తామని ఫోన్ చేస్తా! అన్నట్టు మా నాన్నగారు కూడా నాతో వచ్చివున్నారు....రేపు యిద్దరం మీ ఇంటికి వస్తాం....ఈలోగా మీ నాన్నగారితో ఈ విషయం చెప్పేయి'' అంటూ గౌరి చేతులను తన చేతిలోకి తీసుకొని ''తొందరలో మన యిద్దరినీ ఒకటి జెయ్యమని భగవంతుణ్ణి ప్రార్థిస్తాం గౌరి'' అన్నాడు. అతని మాటను కాదనలేక ఆ చేతులతో తన చేతులను కలిపి 'ఈ చేతులను విడదీయకు ప్రభూ' అని మనస్ఫూర్తిగా ప్రార్థించింది.

* * *

మధుపర్కాలతో గౌరి వచ్చి పీటలమీద కూర్చుంది. తెరలోంచి కన్పిస్తున్న గౌరి అందమైన ముఖం చూస్తున్న సుధాకర్‌కు రాంబాబు మాటలు వినపట్టంలేదు.... ''గ్రీటింగ్స్ వచ్చాయండీ అన్నయ్యగారూ...'' అన్నాడు. విసుగ్గా వాటి నందుకొని పక్కన పెట్టేశాడు....గౌరి తెరచాటునుండి చిలిపిగా నవ్వుకుంది....బ్రాహ్మలు మంత్రాలు చదివి తెర తీసేసారు....తృప్తిగా వధూవరులు ఒకరి నొకరు చూచుకున్నారు. కొంతసేపు గడిచింది .... ఈ మంత్రాలు ఎప్పుడయిపోతాయా, ఎప్పుడు తను గౌరి ఏకాంతంగా కూర్చుని కబుర్లు చెప్పుకొందామా అని ఆతృతపడుతున్నాడు సుధాకర్.....


ఇంతలో మామగారు అతని చేతికి ఎక్స్‌ప్రెస్ టెలిగ్రామ్ అందించారు. ఇచ్చింది మామగారు కనుక కవరు విప్పక తప్పలేదు. చైనా యుద్ధ సూచనలవల్ల అందరి లీవు కాన్సిల్ చేసినట్టు, అర్జంటుగా చెయ్యవలసిన పనులున్నందున వెంటనే బయలుదేరి బెంగుళూరు వచ్చేస్తే మరుసటిరోజు ప్లేన్‌లో ఢిల్లీలో చేరాల్సి ఉంటుందని దాని సారాంశం. ''ఇది చదవండి మామగారూ....'' గుడ్లనీరు గిర్రుమని తిరుగుతుండగా టెలిగ్రామ్ మామగార్కి అందించాడు....

''నాకు తెల్సు యిలాంటిది ఏదో జరుగుతుందని. అసలు యిది నిజంగా వచ్చిన టెలిగ్రామా....లేక....నువ్వు, నీస్నేహితులు కలసి పన్నిన పన్నాగమా? అమాయకురాలు గౌరి నీ వల్లో పడినందుకు తగిన శాస్తి చెయ్యగలవని నాకు తెల్సు....అయినా ఆ పిల్ల యిష్టానికి వ్యతిరేకించలేక ఈ పెళ్ళికి వప్పుకున్నాను. ఇంతవరకు గౌరి అదృష్టవంతురాలే! తీరా తాళికట్టి, ఆమె జీవితాన్ని నాశనం చేసి వెళ్ళకుండా ముందే తెలిసింది, మంచిదైంది. గౌరి లేమ్మా. యింట్లోకి వెళ్ళు'' అన్నాడు. ''ఏమిటినాన్నా....'' ఆశ్చర్యంగా అడిగింది.

''క్షమించండి మామగారూ...నన్ను మీరింత అపార్థం చేసుకుంటారని నేను కల్లో కూడా అనుకోలేదు....నిజమే! మేము ఎంతో ఉన్నత భావాలతో, ఒకర్నొకరం అర్థం చేసుకొని, పెళ్ళి చేసుకోదలచింది తప్పే! మీ మాటవిని గౌరి యిల్లరికానికి యిష్టపడ్డవాడ్నే భర్తగా స్వీకరించాల్సింది.... కాని ఒక్కటిమాత్రం గుర్తుంచుకోండి జానకిరామయ్యగారూ! నాలో ఏమాత్రం మోసభావంవున్నా, మీకీ టెలిగ్రామ్ చూపేవాడ్నిగాను. తాళికట్టి, గౌరి శీలాన్ని పాడు చేసి, ఆపైన యిక్కడనుండి వెళ్ళిపోయేవాడ్ని.....'' కోపంగా అడగదల్చుకున్నదేదో సూటిగా అడిగేశాడు.

''నాన్నా....ఏమిటినాన్నా మీమాటలు... మీరెంతో ఉన్నత హృదయులని, నేటి యువతీ యువకులను అర్థం చేసుకుంటారని అనుకొన్నానేకానీ, యింత నీచ అభిప్రాయం మాలో కల్గుతుందనుకోలేదు.... పెళ్ళి పీటలమీద కూర్చున్ననాడే నేను వారి భార్యనయ్యాను. మీరు కాదన్నా, వీళ్ళెవ్వరూ కాదనరు....'' అంటూ కూర్చున్నబంధువుల వైపుచూపించింది. బంధువులంతా గుసగుసలు మాట్లాడుతున్నారు. అది చూచిన జానకిరామయ్యగార్కి కంపరం పుట్టింది. ఇంత జరిగాక తనకూతుర్ని ఎవ్వరూ పెళ్ళాడను యిష్టపడరు ..... పైగా సుధాకర్ చెప్పిన మాటలు సమంజసంగానే తోచినై.

''మామయ్యా.... పెళ్ళి మండపంలో నిల్చొని అల్లుడిని అంత హీనంగా మాట్లాడను నీ మనసెలా ఒప్పుతోంది. అయినా సుధాకర్ నువ్వనుకున్నంత నీచుడుకాడు. గౌరికి అన్ని విషయాలు తెల్పే ఈ పెళ్ళికి సిద్ధపడ్డాడు. గౌరి నాకు ఆనాడు పార్కులో జరిగిన అన్ని సంగతులు చెప్పింది. అదీ కాక సుధాకర్ యుద్ధానికి వెళ్ళటంలేదుగా.... అత్యవసరంగా ఏదైనా ట్రెయినింగ్ యిస్తారు కాబోలు..... వెళ్ళి మళ్ళీ వచ్చెయ్యడూ..... యిలా నలుగురిలో అవమానించటం న్యాయంకాదు.'' చిన్నవాడైనా రాంబాబు చెప్పినమాటలు అందరికీ నచ్చాయి.



"సరే కానియ్యండి" అన్న జానకిరామయ్య గారిమాటతో గౌరీ సుధాకర్‌లు దంపతు లైయ్యారు. రాత్రి మెయిల్‌కు సుధాకర్ ప్రయాణమౌతున్నాడు. వెళ్లేలోగా గౌరిని చూచి, మాట్లాడి వెళ్లాలని వుంది. కానీ తామిద్దరికీ మధ్య ఏదో చెప్పలేని అఘాతం ఏర్పడింది. మధ్యాహ్నం పీటలమీద మామ గారి ప్రవర్తనతో, "నిజమే యుద్ధమేవచ్చి, తను చచ్చిపోతే గౌరి జీవితం పాడవుతుంది." ఏ తండ్రి అయినా ఆలోచించేదేగా. ముందుగా ఈ ఆలోచన రానందుకు తన్ను తానే తిట్టు కున్నాడు. మెల్లగా గౌరి గదిలోకి వచ్చాడు సుధాకర్. గౌరి టేబిల్‌పైన తలవాల్చి ఏడు స్తోంది. తండ్రి ఆమెను సముదాయిస్తు న్నాడు.....ఒక్క క్షణం అక్కడే ఆగాడు. యింతలో రాంబాబువచ్చి "గౌరిని చూద్దా మనా అన్నయ్యగారూ..." అన్నాడు. రాంబాబునుచూస్తే సుధాకర్‌కు ఎంతో అభి మానం......గౌరి తనను కాదన్నా, ఆమె కోసం యితను ఎంతో ప్రాకులాడుతాడు. యింత ఉన్నతమైన హృదయం కలవాడ్ని గౌరి ఎందుకు కాదందా అని బాధపడ్డాడు.

"రండి వెళ్దాం" అంటూ "మామయ్య గారూ కొంచం బైటకి వస్తారా" అన్నాడు జానకిరామయ్య నుద్దేశించి.

"రానాయనా...." అని బైటకి వెళ్లి పోయారు. "సుధాకర్...." కళ్లనీళ్లు తిరుగు తుండగా రాంబాబు, "అన్నీ సక్రమంగా జరిగితే ...ఈ రోజు" అపైన చెప్పలేక బైటకి వెళ్లిపోయాడు. "గౌరీ యింత మంచివాడిని ఎందుకు కాదని నాకోసం యింత బాధపడుతున్నావ్.....అతన్నిచూస్తే నాకెంతో బాధగావుంది" అన్నాడు సుధాకర్. "క్షమిం చండి....రాంబాబు నాకు మొదటునుండి సోద రుడిగా, గురువుగా, స్నేహితుడిగా మెలుగు తుండేవాడేకానీ, నా అటువంటి భావన ఏనాడూ కలిగించలేదు....."

"గౌరీ.....నేనే పరిస్థితిలోనైనా తిరిగి రాకపోతే, సువ్వుమాత్రం రాంబాబును కాదనకు. అతనితప్ప నిన్ను సుఖపెట్టేవాళ్లు ఎవరూ ఉండరు...." అతని మాటల కడ్డువస్తూ గౌరి అతని నోరు మూసేసింది.

"ఎందుకు నన్ను బాధపెడ్తారు? రాం బాబును నేను సోదరునిగాతప్ప యింక ఏ భావంతో చూడలేను. అతను జరిగింది మరచి పోయి సంతోషంగానే వున్నాడు. యింక మీరు అలాంటి మాటలు నా దగ్గర తేవద్దు. మీరు క్షేమంగా తిరిగి వస్తారు....." అంటూ భుజంపైవాలిపోయి వెక్కి వెక్కి ఏడ్చింది. సుధాకర్ ఆమె బుగ్గపై తొలిసారిగా తన పెదవులనుంచి బైటకి వచ్చాడు.

* * *

ఆరు నెలలు గడచిపోయాయి. సుధా కర్‌నుంచి, వెళ్లగానే, వెంట వెంటనే వచ్చిన రెండు ఉత్తరాలుతప్ప మళ్లా ఉత్తరాలు లేవు. రెండో ఉత్తరం తాను ప్రస్తుతం హిమాలయాలలో ఉన్నట్లు, చలిలో ఉండ లేక పోతున్నట్లు సూర్యరశ్మికి మంచు కరిగి పడటం ఎంతో అందంగా ఉన్నదని, కానీ అది చాల అపాయమని రాశాడు. తరు వాత అతని క్షేమం తెలియలేదు. ఆలోచి స్తున్న గౌరికి, రాంబాబు, జానకిరామయ్యల మాటలు వినిపించాయి. "నాస్నేహితుడు తిరిగి వచ్చే ఈ కబురు చెప్పాడు....అతను వచ్చే సరికి సుధాకర్‌కు చాల సీరియస్‌గా ఉందట. గౌరినిగూర్చి కలవరిస్తున్నాడట. యింక బ్రతకడని డాక్టర్లు పెదవి విరిచేశారట. ఈలోగా అతనికి వళ్లు నయమై హాస్పిటల్ నుండి డిస్చార్జి అయి, సెలవు తీసుకొని వచ్చాడట." కొంచం ఆగి చుట్టూ కలయ జూచి మళ్లీ మొదలెట్టాడు.

"మరి గౌరికి ఏమని చెప్దాం మామయ్యా! ఇది వింటే గౌరి ఏమవుతుందో భయంగా వుంది....పోనీ మనం ఢిల్లీ వెళ్లి హాస్పిటల్ వాళ్లను అడిగి తెల్సుకుంటే" అన్నాడు రాంబాబు. గౌరి ఈ మాటలు విని.....తన మాంగల్యాలను చేతిలోకి తీసుకొని దేముడికి నమస్కరిస్తు ప్రక్కకు వాలిపోయింది.

ఆరోజే గౌరీ, రాంబాబు జానకి రామయ్య గారు ఢిల్లీ వెళ్లి ఎన్‌క్వయిరీ చెయ్యగా, సుధా కర్ చాల ప్రమాదకర స్థితికి వచ్చినట్లు, కానీ సడెన్‌గా అతను కోలుకుంటున్నాడని, అది భగవదనుగ్రహంతప్ప, మానవ ప్రయత్నంతో జరిగింది కాదని చెప్పారు.

గౌరిని చూడగానే సుధాకర్‌కు వెయ్యి ఏనుగుల బలం కల్గింది. గౌరి ఆత్రుతగా అతని శరీరంఅంతా పరీక్షగా చూచుకొంది. అతని చేతిని తన చేతిలోకి తీసుకొని భగ వంతుని ధ్యానిస్తూ, కళ్లు మూసుకుని అతని వక్షంపై వాలిపోయింది.

ఆ దృశ్యం చూచిన రాంబాబు, జానకి రామయ్యగారు కండ్లు తుడుచుకొని, తృప్తిగా నిట్టూర్పు విడిచారు. ●

వారఫలం

28-1-1966 శుక్రవారం మొదలు
3-2-1966 గురువారం వరకు.

మేషం : కొన్ని వ్యవహారాల్లో మీరు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వ్యవహరించడం వలన ప్రస్తుతం పొందవలసిన ప్రయోజనాన్ని పొందలేని పరిస్థితి యేర్పడుతుంది. వ్యాపారంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. మీకంటే పెద్దలు కూడా మీ అభిప్రాయాన్ని గౌరవిస్తారు. వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. రాజకీయనాయకులకు యోగవంతమైన సమయం.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు యిదివరకటి కంటే బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో వ్యయ ప్రయాసలకు గురి కావడం వలన తరువాత బాగానే ఉన్నా, యీ వారం సంతృప్తికరంగా ఉండదు. సామాన్యమైన వ్యవహారాలకు కూడా విశేషమైన ప్రయత్నం చేయువలసి వస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికొనడం తగదు. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. వ్యాపారంలో మీకు ముందు ఉపయోగించగల వ్యక్తులను కలుసుకొంటారు. కోర్టు వ్యవహారాల్లో కొంచెం శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు. నూతన విషయాలను తెలుసుకొంటారు.

మిధునం : ఈ వారం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. కొన్ని పనులు సులువుగా నెరవేరినా, మరి కొన్ని వ్యవహారాల్లో చాలా శ్రమ పొందవలసి వస్తుంది. వ్యాపారంలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయుడానికి ప్రయత్నిస్తారు. రావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానం చేయుడం వలన తరువాత యిబ్బంది కలుగుతుంది. ఉద్యోగంలో అకారణంగా అధికారులతో భేదాభిప్రాయాలు రావచ్చును. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా, నిర్లక్ష్యం చేయుతగదు.


స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో చికాకులు వచ్చి సర్దుకొంటాయి. మీ తాలూకు వస్తువులు పోవచ్చును.

కర్కాటకం : వృత్తి వ్యాపారాల్లో యిప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల తాత్కాలికంగా లాభాన్ని పొందినా ముందు యిబ్బంది కలగవచ్చును. వృత్తిలో ఆదాయం బాగానే ఉంటుంది కాని పోటి వారితో మాటపట్టింపులు రాగల సూచనలు ఉన్నాయి. నూతన వ్యాపారాల్లో ప్రయోజనం కంటె ప్రయాస అధికంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరగడం వలన మీరే వెనుకకు తగ్గవలసి వస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం : వృత్తి వ్యాపారాల్లో మీరు ఘనవిజయాల్ని యేమీ సాధించ లేకపోయినా, యిదివరకు కొన్ని వ్యవహారాల్లో యేర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగిపోవడం వలన మీకు ముందు లాభించగల వ్యవహారాల్లో దృష్టిని కేంద్రీకరించడానికి అవకాశం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. ఉద్యోగంలో అనుకూల వాతావరణం యేర్పడుతుంది. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు మాత్రం అంతబాగా ఉండవు. ఆరోగ్యం బాగా ఉంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంఘసేవికులకు మంచి సమయం.



కన్య : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు యేర్పడతాయి. దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే భారీ వ్యవహారాలను ప్రారంభించడానికి యిది సమయంకాదు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు మాత్రం కొంచెం బాగా ఉంటాయి. వారాంతంలో చేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. కోర్టు వ్యవహారాల్లో అనుకూల వార్తలను వింటారు. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు రావచ్చును.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో మీ ప్రయత్నాలకు బంధువుల సహకారం లభిస్తుంది.

తుల : ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరు వరకు నిలవదు కాబట్టి వృత్తి వ్యాపారాల్లో సామాన్యమైన ఫలితంతో సంతృప్తి పొందడం మంచిది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో యితరుల జోక్యం వలన ఆలస్యం జరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన లాభించే వ్యవహారాలను కూడా వదులుకోవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం మాత్రం బాగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

వృశ్చికం : వృత్తి వ్యాపారాల్లో మీరు యిప్పుడు చేసే ప్రయత్నాలు కొన్ని వ్యర్థమైపోయినట్లు కన్పిస్తాయి గాని వాటి ఫలితాన్ని ముందు మీరు తప్పకుండా పొందగలరు. కొన్ని వ్యవహారాల్లో మీరు మొగమాటాలకు లొంగిపోవడం వలన మీకు సంబంధంలేని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది. వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. ఉద్యోగంలో పోటీవారితో వాదప్రతివాదాలకు దిగడం మంచిదికాదు. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద లాభిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కంట్రాక్టర్లకు మంచి సమయం.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు : వృత్తివ్యాపారాల్లోమీకార్యక్రమాలకు యేవో ఆటంకాలు వచ్చేటట్లు కన్పిస్తాయి గాని మీరు చాకచక్యంతో వ్యవహరించడం వలన వాటిని అధిగమించి అన్ని వ్యవహారాల్లోను తగిన అభివృద్ధిని సాధించ

గలరు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో పోటీదారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

మకరం : ఆర్థిక వ్యవహారాల్లో కంటే ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా ప్రోత్సాహకరంగా ఉంటాయి. అధికారుల వలసి జరగవలసిన వ్యవహారాల్లో మీకు కొంతమంది మిత్రుల సహకారం లభిస్తుంది. దూరప్రయాణాలు చేయడం మంచిదికాదు. ఉద్యోగంలో మీ మంచితనమే మీకు ఇబ్బంది కలిగిస్తుంది. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు కొంచెం శ్రమమీద నెరవేరుతాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. అధిక వ్యయం జరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కుంభం : వృత్తి వ్యాపారాల్లో ఆదాయమూ వ్యయమూ కూడా పెరుగుతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చినా వాటివల్ల యే కార్యక్రమమూ ఆగిపోదు. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వృత్తిలో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని మోసం చేసే ప్రమాదం ఉంది. వ్యాపార రీత్యాచేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో ఇదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా, నిర్లక్ష్యం చేయతగదు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.


స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు యథాతథంగా ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం : ఈ వారం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉన్నా, అకారణంగా పోటీదారితో మాటపట్టింపులు రాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో నూతనావకాశాల కోసం చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వ్యాపారంలో మీకు ముందుముందు లాభించగల మార్పులు వస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరిగినా, మీ కృషిని అధికారులు గుర్తించగలరు. సాహిత్య కళారంగాల్లో మీకృషికి స్వల్పాటంకాలు వస్తాయి. శుభకార్యాల విషయంలో మీ ప్రయత్నాలు ఫలించగల అవకాశం ఉంది. కుటుంబ సంతోషం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

—మహేష్







మూసిన కిటికీ

సుమిత్రాదేవి



అప్పుడే మాధవి బండిలోంచి దిగింది.

"అమ్మ ఒక్కత్తేవచ్చిందో" అంటూ గుమ్మంలోకి పరుగెత్తుకొచ్చింది, శాంతి.

ఇంట్లోని సామానంతా, లోపలికి సర్దుకుని మాధవి, భారతి లిద్దరూనూ.

"అమ్మా! ప్రయాణం కులాసాగానే జరిగిందా ?" అంది తల్లి అప్పుడే అరుగుమీదికి వస్తూ.

"బాగానే జరిగిందమ్మా !" అంటూ గంగ్రదం ఉండే గదివైపు చూసింది. ఆశించిన పిలుపు రాలేదు లోపలినుంచి. "బావున్నావమ్మా ?" అంది ఆవేళప్పుడు గాన్న ఇంట్లో ఉండేవాని పలిపే కూడా.

"ఏమిటి వచ్చావమ్మా !.... నీళ్ళు పోసుకుంటే కాళ్ళు కడుక్కో." అంది కాగుడికి నీళ్ళు పోస్తూ

మంగరం చంద్రదం గదివైపు దృష్టి సారించింది. అక్కడి నుంచి ఎలాంటి కదలిక లేదు. తను కాళ్ళు కడుక్కుంది.

మాధవికి ఉత్సాహం ఎక్కువయింది. గబగబా కాళ్ళు కడుక్కుని చంద్రదం గదిలోకి వెళ్ళింది.

గది శూన్యం. మంచం ఖాళీగా ఉండి బావురుమన్నట్లుగా ఉండిపోయింది ఎప్పుడూ కనిపించే వాల్చిన మంచంగానీ, అతని బట్టలు గాని లేవు.

"బావేడే భారతీ ?" అంటూ వెనుదిరిగి చూసింది భారతి కళ్ళనిండా నీళ్ళు క్రమ్ముకున్నాయి. ఏమీ మాట్లాడకుండా గిరుక్కున తిరిగిపోయింది.

మాధవి కిదేం అంతుపట్టలేదు

అమ్మ వంటపని చేస్తుందేమో లోనే ఉండిపోయి వంటింట్లో నుండి బయటికి రాకుండా ఉన్నది కూతుర్ని.

పక్కలో దూరి వెక్కివెక్కి ఏడుస్తున్న భారతిని మళ్ళీ అదే ప్రశ్న అడిగింది మాధవి

"అక్కా !" బావురుమంది శాంతి. "బావ పోయాడక్కా !" అంది అక్కను బిగ్గరగా కౌగిలించుకొని.

మాధవికి లోకమంతా గిర్రున తిరిగి నట్టయింది. క్షణంపాటు మూర్ఛపోయినట్లయింది.

"ఏమిటి ? బావ పోయాడా ?" తనకు తానే మళ్ళీ మళ్ళీ పరామర్శించుకుంది భారతి ఇంకా అక్కను వదల్లా. మాధవి భుజంమీద తల వాల్చి ఏడుస్తూ కూర్చుని ఉండిపోయింది.

మాధవికి తన హృదయం స్పందనలో ఎవ్వరు తనతో చిత్రవధ చేస్తున్నట్లనిపించింది. ఏమీ నమ్మలేని నిజాన్ని, చేదు అనుభవాన్ని అర్థం చేసుకోవాల్సి వచ్చింది ఆమెకు.

"భారతీ ! నిజంగానా ? బావ నన్ను పోయాడా ?" అంది ఎక్కిళ్ళ మధ్య లాగేస్తున్న పతి, ఎలుకుతూ. అవిడకూ, వళ్ళ నీళ్ళు ఆగలా. చెలియలికట్టని దాటిపోయి సాగరంపై పొంగి వచ్చే సముద్ర కెరటాల్లాగా, కన్నీళ్ళు కొంత సేపట్లో అలాగే నిల్చిపోయాయి

"ఔనక్కా! పది ప్రొద్దుటి నుంచి నీకు పరీక్షల హడావిడి ఉంటుందని, అమ్మ నీకు వ్రాయలేదు. అదంటే అమ్మ ఆరోగ్యం చాలా పాడైపోయింది "

"భారతీ ! ఎప్పుడు జరిగిందే' అని పిచ్చిదానిలా అడిగిన మాటల మధ్య లోనే వినిపించింది.

గిరుక్కున కళ్ళు తుడుచుకుని "ఏమిటో, బావ పేరు పలికితేనే అమ్మ ఏడ్చిపోతుంది అక్కా! నీకు కన్నీళ్ళు

పెద్దకథ ప్రారంభం!

"చూస్తే, మరీ శివమెక్కి పోతుంది." అంటూ వెళ్ళిపోయింది.

మాధవి నిస్త్రాణ అయిపోయింది. గత జీవితం అంతా జ్ఞప్తికి వస్తూంటే కదల కుండా కూర్చుండిపోయింది.

తనకు ఏడేళ్ల వయస్సు రోజులు. అకస్మాత్తుగా నాన్న ఎక్కడికో వెళ్ళాడు. వెళ్ళినాలుగైదు రోజుల వరకూ రాలేదు. వారం రోజుల తర్వాత అత్తయ్యా, వెంట బోడి గుండు చేసిన చంద్రం బావతో తిరిగి వచ్చాడు.

పదేళ్ల చంద్రాన్ని చూడగానే మాధవికి ప్రాణం లేచివచ్చినట్లయింది. భారతి చెల్లెలన్నమాటే గాని తన జట్టసలు బొత్తిగా ఉండదు. ఎప్పుడూ పోట్లాడ్డమో ..... బొమ్మల పెళ్ళిళ్ళు చెరిపేయడమో .... బొమ్మరిళ్ల క్రూలద్రోయటమో.....చేస్తుండేది. కనుక భారతిని తన ఛాయల కేస్సైనా రానిచ్చేదికాదు.

తన కసలు బావను చూడటం అదే మొదలు. అంతకుముం దెప్పుడో వచ్చారుట. కాని తనకు జ్ఞప్తికిలేదు.

"నీపే రేమిటి ? చంద్రం కదూ ?" అని అడిగింది. క్రొత్తగా అవుపిస్తున్న ఆ ఇంట్లో తనను గురించి అడిగేసరికి చంద్రం బెరుకు కాస్త తగ్గింది. "అవు"నన్నాడు.

"నా జట్టుంటావా ? ఆడుకుందాం."

'సరే' నన్నట్లు తలూపాడు చంద్రం.

"మరే. ఈ బోడిగుండేమిటి ? ఎంచక్కా క్రాపు చేసుకుని వంకులజుట్టుతో ఉండాలి కాని."

"మా నాన్న...చనిపోయాడు" అన్నాడు చొక్కాకొసతో కళ్ళుతుడుచుకుంటూ.

తనకూ బాధ కలిగింది. "ఏడ్వకు చంద్రం చంద్రం, మా నాన్నున్నాడుగా. అది పోనీలే, మన మాడుకుందాం రా" అంటూ పిలిచింది.

ఇద్దరూ కలిసి రోజూ బాగా ఆడుకునేవారు. భారతిని తమ జట్టు రానిచ్చేవారు కాదు. బాగా ఏడిపించేవారు దాన్ని.

"పొలాలేపు వెళ్దామా చంద్రం ?" అని వోరోజు తనంటే, "అదేమిటే .... చంద్రం నీకు బావ అవుతాడు. బావ అనాలి తెలిసిందా ?" అంది అమ్మ.

"బావా ?" సర్లే అలాగే అంటాను లెమ్మనుకుంది.

అంతా నిన్న మొన్నటి సంఘటనలాగా. దొర్లుకుపోయాయి, మాధవి వూహాపథంలో,

చేలు, పొలాలు, మైదానాల వెంబడి తిరిగేవారు. ఏ క్రొత్త వింత ఎవరికి తోచినా, ఇంకొకరు అందులోని ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని పాలు పంచుకునేవారు.

బళ్లో కూడా వకే క్లాసు. ఆనాటి స్నేహితులెందరో మాధవికి జ్ఞప్తికి వచ్చారు.

బావ.... అన్న పదమే హృదయంలో సుడులు తిరుగుతున్నది.

'బావ కీగతి పట్టడంలో తనెంతవరకు బాధ్యురాలు ' అన్న వూహ రాగానే, మాధవి మనస్సు పిండుకుపోయి, బాధతో గుండె మెలికలు తిరిగింది.

చివరకి చావుకు కూడా తనే కారకురాలేమో .... తనవల్ల గ్రుడ్డివాడైన బావ, తననే తన కళ్ళుగా భావిస్తే .... ఆ కళ్ళే బావను మోసగించితే .... కాళ్ళు గోతిలో దూకక మానుతాయా ?

"బావా !" అని ఆక్రోశించింది హృదయము.

బావ కళ్ళు పోయిన ఉదంతం. విచిత్రం.

ఆమధ్యే వూరికి క్రొత్త వైద్యశాల తెరిచారు. బడికి వెళ్తూ వస్తున్నప్పుడల్లా, తనకూ బావకు, అలా లోనికి చూడ బుద్ధయ్యేది. మెడలో ఏదో తీగలాంటిది వేసుకుని అందరినీ తట్టిచూసే డాక్టరు, రంగు రంగుల మందులు కలిపి యిచ్చే నర్సు, తమకో వింతగా కనిపించేవారు. ఇంజక్షన్ సంగతి సరేసరి. అసలు డాక్టరు దేముడేమో .... కాకపోతే, చస్తారన్న వాళ్లను బ్రతికించట మేమిటి ? ఆ కాసిన్ని రంగు నీళ్ళతో జబ్బు నయం చేయటమేమిటి ?

వోరోజు ఆదివారంపూట బడికి సెలవు. తనూ, బావ,నాన్నారితో పొలంవేపు వెళ్ళారు. తనకు బావంటే ఎంతో ఇష్టం. ఎప్పుడూ తమ ఇద్దరికీ ఆడుకోవాలనే అనిపించేది. ఆదివారంమాట చెప్పాలా ?

పాత ఆటలతో విసుగెత్తిపోయింది తమిద్దరికీ .... డాక్టరాట ఆడుకుందామనుకున్నారు.

"బావా ! నేను నర్సును."

"నేను డాక్టరును."

"మరయితే, మందులు తీసుకునేవాళ్లో ?"

భారతిని తమ వెంట తీసుకురానందుకు విచారించారు.

"పోనీ మధూ ! నువ్వు మందు తీసుకు రావటానికి రా. నేను మందిస్తాను. డాక్టరు వూరెళ్లారనుకో...."

"లేదు బావా నేనే నర్సును."

"కాదు నేను."

"బావా ! నర్సులు ఆడవాళ్ళుంటారుకాని మగవాళ్ళుంటారా ? కనుక నువ్వు మందుకు రా."

చివరకు తన బలవంతంమీద బావకు ఒప్పుకోక తప్పిందికాదు.

"నర్సమ్మా, కాల్లో నొప్పి .... కాదు. కంట్లో నలకబడి ఎర్రబారిందమ్మా" అంటూ వచ్చాడు చంద్రం. ఒకచేతో కన్ను బాగా తెరిపించుతూ.

"ఏదీ చూడనీ ...." అబ్బా ! చాలా రోజులైందే ... మందు తీసుకోవాలి. అలా పడుకో మందు వేస్తాను" అంటూ దగ్గరలో ఉన్న ఏదో ఆకు తుంచి పాలను బావ కళ్లలోకి జారవిడిచింది.

"అబ్బా ! మధూ ! ఏంచేసావే ! మండుతోంది" అన్నాడు కళ్ళు నులుముకుంటూ.

"ఉత్తుత్తి మందే బావా !"

"మాధవీ !" అని అరిచాడు బావ. ఆనాటి ఆ కేక తలుచుకుంటే, వళ్ళు కంపరమెక్కింది మాధవికి. "అబ్బా ! అమ్మా ! నా కళ్ళు మండుతున్నాయే. కాసిని నీళ్లు తీసుకురా."

తను గాభరాగా బావిలోకి దిగి నీళ్ళు పట్టుకువచ్చింది. కళ్లను బాగా, కడిగింది. ఐనా కళ్ళు తెరపిడి పళ్లేదు.

తనకు భయం వేసింది. బావ ఇంకా మంటలంటూ విలవిల్లాడి పోతున్నాడు.

పాలేరు రంగడ్ని పిలిచింది. వాడు ఏడుస్తున్న బావను ఇంట్లోకి తీసుకువచ్చాడు.

తను భయపడుతూనే జరిగిన సంగతంతా, అత్తయ్యకి చెప్పింది.

"ఏంటమ్మా ! ఆ బాయి ప్రక్కన ఆకులు త్రెంపి కళ్లల్లో పోసారా !" అన్నాడు పాలేరు గాభరాగా.

"ఔను అదే .... తెల్లగా పూస్తున్నది లేదూ ? అదే. దాని పాలు." అంది తన కేమీ తెలియక అయోమయంగా.

"అమ్మగారూ !" అని అరచాడు

లంగడు. "అవి తొర్లేడు పిదలం. త్వరగా పదండి డాక్టరు దగ్గరికి" అంటూ ఎవ్వరి సమాధానం ఆశించకుండానే బావను ఆస్పత్రికి మోసుకెళ్ళాడు.

పాత సంఘటనలన్నీ గూడు కట్టుకుని ఉన్న మాధవి మెదడు మొద్దుబారి పోయింది.

ఆరోజు అత్తయ్య గుండె చెరువయ్యేలా ఏడ్చింది కారణం ? డాక్టరు అప్పటికే లాభంలేదన్నాడు. కలర్ పిగ్మెంట్‌ను తిన సించేమో .. కనుపాపలు తెల్లగా మారి పోయాయి.

అంతటికీ కారణం తను ....

ఒకరి జీవితంలో ప్రధాన పాత్ర వహించే అంగాల్ని పోగొట్టింది తను. తనకి క్షమ అన్నది దొరుకుతుందా ?

అమ్మ నుండి చీవాట్లు తింది. కాని అత్తయ్య ఏమీ అనలేదు.

అవును. ఏముంటుంది ? ప్రపంచంలో విలువైన అయిదవతన మేనాడో పోయింది. ఆనాడే తన వెలుగంతా నశించిం దనుకుంది. కాని మిణుగురులా ఆమె జీవితంలో బావఉన్నాడు. దాన్నే పెద్ద దీపం చేసుకుని, ఆ వెలుగులో బ్రతుకును చక్క దిద్దుకుని, తనకున్న లోటు మరుద్దామనుకుంది. కాని తనవల్ల విధి ఇలా ప్రేరే

మూసిన కిటికీ


పించి ఆ ఒక్క మిణుగురును కూడా ఆర్పేసిన, ఆ విధిని ఏమనాలి ?

అమ్మ కొన్నాళ్ళు రోజులు తనని తిడుతూండేది.

కాని ... అత్త బావ లిద్దరూ దీనివల్ల చాలా మారిపోయారు.

అత్తయ్యలోపూర్వం వుండేఉత్సాహం, వెలుగూరేకుండా హరించుకుపోయాయి. ఇక తనకు మిగిలిందల్లా అర్థంలేని మనుగడే అనుకుందేమో .. ఉద్వేగరహితంగా, తన ఆరిపోయిన ఆశల తాలూకు ఛాయల్ని కొడుకులో వెలుక్కుంటూ కనిపెట్టుకొని ఉండేది.

బావ చాలా మారిపోయాడు నవ్వుతూ, నవ్వించే బావ గంభీరంగా మారిపోయి ఎప్పుడూ ఏదో ఆలోచింపేవాడు. కొడిగట్టిన దీపంలా వెలిగే బావ ముఖంలో, తన కెప్పుడూ చూసినా దైన్యం, నిరాశల తాలూకు నీడలు పర్చుకుని దిగులుగా ఉండేది. నల్లటి కనుపాపల బదులు లోతుకు పోయిన రెప్పల్లో కనుపించీ కనుపించకుండా దాక్కుపోయిన ఆ తెల్లని స్వప్న పటలాన్ని చూసేసరికి తనకు కన్నీళ్ళు తిరిగేవి.



అని అర్థవంతంగా ఆలోచించలేని తనమైనా, బావ గురించి తన మనసెప్పుడూ ఆలోచించేది

తన వల్లనే బావ కళ్ళు పోగొట్టుకున్నాడు తనే బావ కళ్ళయితే అవును. తనకు చంద్రం వాసే . తను అతని అంధకారమయమైన జీవితంలో అతను చూడగలిగే జ్యోతిని వెలిగించి తను చేసిన పాపానికి పరిహారం ఈ పనికి భగవంతుడు అన్నివిధలా సాయపడా అనుకునేది.

ఆ ఆలోచన వచ్చినప్పటినుండి బావను అనేన్నోవిధాల కనిపెట్టుకుని ఉండేది

"మధూ ! నీ కెందుకులేవే ... శ్రమ" అని బావ అంటూంటే,

"బాగుంది బావా! నాకు శ్రమేమిటి? నీ శ్రమా, నా శ్రమా ఒకటి కాదా ?" అనేది

"మధూ నేనిలా నీకు చాలా కష్టం కలిగిస్తున్నాను కదూ!" అనేవాడు భారంగా,

"బావా ! నా కొకరు భారం కలిగించడ మేమిటి ? నేనే నీ కన్ను నుకో .. నా టి బోటును, నేను ఫర్ వస్తాను ..."

ఈ మాటలు అంటున్నప్పుడు బావ కళాకాంతులు లేని కళ్ళల్లో మెరిసిన సంతృప్తిరేఖ ప్రత్యక్షంగా కనిపించేది అని ఆశించేది.

కాని, విధి విచిత్ర, తన ఆశలన్నీ ఏకే గమ్యంలో ఎయినింపలేదు బావకి తను రెండో ప్రాణ మయింది

బళ్ళు తెరిచాక బడికి వెళ్ళేది తను.

"ఇదేమిటి మధూ! నువ్వు ఇంకా ఎన్నో చదువుకోవాలి నా కెంత నమ్మకమో తెలుసా ! నా కళ్ళు ఎదురుకోకుంటే, రేపు నాకు తగినంత విజ్ఞానాన్ని సమకూర్చుకునే దెట్లా?" అని అంటూ బావ తను స్కూల్లో చదవడానికి కారణ మయ్యేడు

బళ్ళో జరిగిన విషయాలు, జరిగిన వింతలు, విశేషాలు ఒకటి కూడా దాచకుండా బావకు తను చెప్పేది ఎంతో ఆసక్తితో వినేవాడు.

"అంత ఐతే మధూ! నిన్ను మాష్టర్లు మెచ్చుకునార్న్మాట. ఏమన్నారు నిన్ను" అనేవాడు చిరునవ్వుతో.

అబ్బ ! ఎంత నిర్మలమైన చిరునవ్వ అది ! ఆయులో, 'అయ్యో ! నాకు భాగ్యం మధూ లాగ్ పోయింది ' అన్న కల్మషం ఏమాత్రమైనా, కనిపించేది కాదు

ఇలాంటి పవిత్రతమైనాన్నికి తనింత

ద్రోహం చేసానే' అన్న విచారం కలిగేది తనకు.

బావ విజ్ఞానం అపారం. తనతోటే చదివించుకు విని, తనకే బోధించేవాడు. 'ఫలానా పానిపట్టు యుద్ధం, ఎప్పుడు, ఎవరికి జరిగిందబ్బా' అని తను ఆలోచిస్తుండగానే బావ నుండి తక్కున వచ్చేది సమాధానం. పరీక్షలప్పుడు కూడా ఎంతో సహాయం చేసేవాడు. తను స్కూలుఫైనల్లో ఫస్టులో ప్యాసయినందుకు కారకుడు ముమ్మాటికీ బావే ....

"బావా, నావల్లనే కదూ నీకీ నిర్భాగ్య జీవితం. నామీద కోపం ఎందుకు లేదు." అనేది.

"పిచ్చి మధూ ! నా కళ్ళు పోయినా, అంతకంటే అందమైన కళ్ళున్న మొత్తం మనిషినే సంపాదించుకున్నానా ? ఇప్పుడు చెప్పు. నా జీవితం నష్టపోయిందా ? లాభ పడిందా ?"

విజ్ఞుడైన బావకు, తనేం చెప్పగలదు ?

"మరోమాట మధూ ! నీమీద నాకెందుకు కోపం ? కొన్ని జరగవల్సిన సంఘటనలు విధి మానవుల్ని నిమిత్తమాత్రులుగా పెట్టి జరిపిస్తుంది. దానికి నువ్వు బాధ పడకూడదు మధూ !" అని అంటూంటే .. తన కళ్ళు కృతజ్ఞతతో మెరిసేవి.

అసలు బావ నిజంగా దేముడిలాంటివాడు. స్కూలు ఫైనలు తరువాత నాన్న చదివించనన్నాడు. కారణం ! ఆర్థిక పరిస్థితి, తను ఆడపిల్ల అవటమూను

'ఈ చదు వింతటితో ఆగిపోయింది' అని తను అనుకుంది.

కాని అమృతమూర్తి బావవల్ల అలా జరగలేదు. "మామయ్యా ! నాదో మాట వింటారా ? ఏటా ఏటా మా పొలంనుండి వచ్చిన డబ్బు బ్యాంకిలో వేయటం తప్ప, అది ఉందని అనుకోవటం తప్ప, మనం దానివల్ల పొందుతున్న ప్రయోజన మేమీ లేదు కనుక నా అభిప్రాయం ప్రకారం అది మధు చదువులకు వెచ్చిస్తే బాగుంటుం దని నా అభిప్రాయం" అన్నాడు.

కాని అత్తయ్య ఒప్పుకోలేదు.

"అమ్మా ! మన జీవితాల్లో వెలుగేనాడో నశించిపోయిందమ్మా. అది ఆశించడం కూడా మన తెలివితక్కువతనమే. బిందుపిల్ల మనకు సాధ్యమైనంతవరకు ఇతరుల బ్రతుకుల కాంతివంతం చేద్దాం" అంటూంటే, అత్తయ్య కళ్ళల్లో, బావ కళ్ళల్లో కన్నీళ్ళు ఆగలేదు.

తను పి. యు. సి. మొదలెట్టింది. బావ కాలేజీ సంగతులు ఎంతో శ్రద్ధతో వినేవాడు.

"కాలేజీ మనిషి జీవితంలో యౌవనదశ లాంటిది. అది అందరికీ అందదు. అందినవాళ్ళు సద్వినియోగ పర్చుకోవాలి. అక్కడినుండే, మన జీవన మార్గానికో గమ్యం నిర్ణయమయ్యేది. మధూ ! బాగా చదువుకో" అని తల త్రిప్పుకొనేవాడు. తనకు కన్నీళ్ళగుపడకూడదని.

తనది పి. యు. సి., బై. పి. సి గ్రూపు. ఒకరోజు తనలో ఆశాకిరణం తళుక్కున మెరిసింది.

కన్ను జ్ఞానేంద్రియాల క్లాసులో లెక్చరరు 'వైజ్ఞానిక ప్రమాణాలవల్ల కన్నుల్ని మార్చవచ్చు' నన్నారు.

తనలో ఆశ మొలకెత్తింది. లేచి నిలబడి అడిగింది. "అలా ఏ పరిస్థితులలో మార్చవచ్చు మాష్టారు" అని అడిగింది. 'కంటియొక్క నర్వస్ సిస్టంపాడయి పోకుండా ఉంటే మార్చవచ్చు' నన్నారు.

"బావ మళ్లీ లోకంలోని వెలుగుని చూసేవా డెందుకు కాగూడదు ? అదృష్టం బావుండి బావ నర్వస్ సిస్టం బావుంటే కళ్ళు మళ్లీ వస్తాయి"

ఆ అదృష్టాన్ని పరీక్షించా లనుకుంది తను. ఎల్లాగూ, తనది బై పి సి గ్రూపే. తనవల్ల పోయిన కళ్ళు మళ్లీ తనే రప్పిస్తే . బావకు ఋణం తీర్చుకునే మార్గం ఇదే ననిపించింది.

ఆ తర్వాత బావ ఎప్పుడూ తన్ను "డాక్టరమ్మగారూ !" అంటూంటే, తన ముఖం గర్వంతో వెలిగిపోయేది

"అయితే .... మరెవ్వరికీ వైద్యం చేసినా 'నీ చేతి మాత్ర, వైకుంఠ యాత్ర' అన్నట్లు చేయకు మధూ !" అన్నాడు నవ్వుగా నవ్వుతూ.

మానిపోతున్న పుండును పొడిచినట్లయింది. "బావా !" అంది తను వికలమవుతున్న హృదయాన్ని కూడగట్టుకుని.

అంత దృష్టిలేని బావైనా, తన మాట వచ్చిన ధ్వనిని గుర్తించాడు. "ఏదో పరిహాసాని కన్నాను మధూ!" అన్నాడు, చేతులతో తడుముతూ. దగ్గరిగా వెళ్లి కూచుంది తను. తడియైన తన కళ్ళు తుడుస్తూంటే ఏదో అనిర్వచనీయమైన ఆనందం కలిగింది

ఆస్పర్శ .... ఆ సాన్నిధ్యంలోనే ఉంటుందేమో .... ఆ చల్లదనం. ఎప్పుడూ బావ

మూసిన కిటికీ

కేసే చూస్తూ బావ దగ్గరే ఉండాలని పించేది.

కాని బావే తన్ను మందలించేవాడు "మధూ ! నీ చదు వెవరు చదవాలి ? నీ ఆశయం నెరవేరటానికి బాగా కృషిచెయ్యి." అని ప్రోత్సహించి రోజురోజుకూ, నవో త్సాహాన్ని కలిగించేవాడు.

అదృష్టం బావుండి తను క్లాసుతో ప్యాసయ్యింది మార్కులు కూడా బాగానే వచ్చాయి.

డాక్టరు చదువుకు సీటు దొరికిన్నాడు బావ ఆనందం చెప్పలేదు తను.

"నిజమా మధూ !" అంటూ తన చేతిని గుండె కానించుకుని, త్వరలోనే . ఏదో జ్ఞప్తికి వచ్చినట్లుయి, వదిలేసాడు.

బహుశా ఈనాటి వియోగం, పరిస్థితులు వూహించుకున్నాడేమో. .

ఎప్పుడూ ఇంట్లో లభించేది తనకు బావ అండే మెడిసిన్‌కు కూడా నాన్న అభ్యంతరం చెప్పాడు.

"పరాయి వూళ్లో ఈడొచ్చిన ఆడ పిల్లను చదువుకు వదిలేయటం నాకేం భావ్యంగా లేదమ్మా !" అన్నాడు అందులో తను ఆర్థికంగా అశక్తుడననే భావం కూడా లేకపోలేదు.

"పోనీలే మామయ్యా ! మనింటికి ఆడ దైనా, మగవాడైనా మధూయే కదూ ! అదృష్టంలేక, చదవాలన్న వాళ్లకే మెడి సిన్ దొరుకుతుందా ? ఇప్పుడు దాని కింత మించిపోయిం దేముంది, చదవనీయండి" అన్నాడు.

చంద్రంబావ పొలాల నుండి ఏటా కొంచెం చెప్పుకోదగ్గ మొత్తం వస్తుం డటంవల్ల నాన్న బావ మాట కెదురు చెప్ప లేక పోయాడు.

ఎట్లయితేనేం . పొరుగూరి ప్రయా ణము, చదువు అదే మొదలైంది.

హాస్టల్లో ఉండే ఏర్పాటుచేసి వచ్చాడు నాన్న

"బావా! నా ఆశయాల్లో ముఖ్యమైన దిది. ఫలించాలని కోరుబావా!"

కాళ్లపై బడబోతున్న తనను లేప నెత్తాడు. "మధూ! ఏస్తువులను నీడ వీడనట్లే నీ ఆశయాల సఫలీకృతానికి నాఅభిలాష ఉండే తీరుతుందిలే.....మధూ! ఎందుకోనాకు నాసన్నిహితవస్తువును పోగొట్టు కున్నంత బాధ కలుగుతున్నది ఐనా దానికి ఆశయాల మెరుగులతో, కాంతిపుంజములు చిమ్ముకుంటూ, మళ్ళీ నాదగ్గరికి వస్తుం దనే, నిన్ను మనసారా దీవిస్తున్నాను." అన్నాడు.

ఇంటివాళ్లను, ఎంతో జాగ్రత్తగా కని పెట్టు కోవాలను కున్న బావను విడిచి వెళ్తుంటే ఎంతో దుఃఖం కలిగింది. కాని అవన్నీ ఆశల అట్టడుగున పడిపోయి అంతగా బాధించలేదు.

* * *

"అక్కయ్యా ! అమ్మ ఎంతోసేపటి నుండి పిలుస్తోందే" అంటూ భారతికుదుపు తూంటే మళ్ళీ ఈలోకంలోకి వచ్చింది.

అప్పుడే వచ్చిన రాఘవయ్యగారూ, కూతుర్ని పరామర్శించారు. ఆయనకు జరిగిన విషయం గూర్చి తలవంపుగానే ఉంది. ఎందుకంటే . . కూతురు ఆశలు సొంతం కాకున్నా, కొంత వరకేనా తెలుసు. వాటికి జరిగిన అన్యాయానికి, ముఖ్యంగా ఒక అమాయకుడికీ, తన ఆత్మీయుడికి జరిగిన అన్యాయానికి కుమిలిపోతూంటే ఎలా సంతోషంగా మాట్లాడగలడు ?

అన్యమనస్కంగానే అన్నం కెలికి, వంటింటింటినుండి బయట పడింది

కూతురి ప్రశ్నకు తల్లి విస్తు పోయింది ఆమె ఆశయాలుపేరు తని ష్పుతో డాక్టర్ తల్లి అందుకు దగ్గ గర్వమూ, అతిశయమూ వున్నయి క్రొత్త నగేదైనా చేయించుకుంటే నలుగురికి చూపించినట్లు, ఆవిడ మాట్లాడేప్రతి నాలుగోమాట తనకూతురి డాక్టరీగురించే.

విధివంచితుడైన చంద్రంపైన ఆవిడకు ఏనాడూ అభిమానం లేదు. అట్లాగని జాలి లేదనికాదు. "ఆ ఏముందిలే. .అంతా ప్రారబ్ధం అది అట్లా జరగాల్సి జరిగింది కాని " అంటూనే, సిఖ్ఖ నమిలేది మాటలు దొరక్క.

పంతంటే కుర్రాడు ప్రాప్తి వాడై ఇంట్లో దేవులాడుకుంటూంటే ఆవిడకూ బాధకలిగేది. కాని ఇంట్లో ఆత్మీయులకు తగిలిన దెబ్బకు కలిగిన హృదయ స్పందన, అవతల ఏ బిక్షగానికో తగిలిన దెబ్బకు కలిగిన హృదయస్పందన వేరు.

ఆవిడకు కలిగిన జాలి రెండవ రక మైనది.

గదిచేరి బావ స్మృతులను పునరావలోకనం చేసుకో యత్నించింది మాధవి.

తనమెడిసిన్ మొదటి సంవత్సరంలో

అంతగా చెప్పుకునే విశేషాలు ఏంజరగలేదు. పైగా రాజకీయాలమధ్య నలుగుతున్న విద్యార్థులు, వాళ్ల ఆవేశం, ఆచరణలు అన్నీ తనకు విచిత్రంగా కనిపించి వక విసుగులాంటిది మనస్సులో బయల్దేరటం వల్ల తనెవ్వరితోను ఎక్కువగా మాట్లాడేది కాదు.

సెకండ్‌టర్మ్ చివరలో వకనాడు టెలిగ్రాం వచ్చింది. 'టెలిగ్రాం' అంటే ఏదో ఆకస్మికవార్త. జీవితంలో టెలిగ్రాం అందుకోవటం అదే మొదటిసారి.

'అత్తయ్యకు సీరియస్‌గాఉంది వెంటనే రా!'' అని ఉంది. అత్తయ్య అంటేనే, తనమనసులో మెదిలేది, ఒక అమాయకమైన నోరు లేని మరబొమ్మ. అసలావిడ ఇంట్లో ఉన్నదీ లేనిదీ బయటివాళ్లకు తెలియనివ్వకుండా గుట్టుగా బ్రతికే మనిషి.

ఇల్లు చేరుకునేసరికి అత్తయ్య మృత్యుశయ్యపైనుంది. ఎన్ని ఉపవాసాలుచేసిందో చిక్కి శల్యమై పోయింది అన్నిటికిపైగా ఆవిడ మానసికంగా, కృంగి పోయింది.

ఔను మరి ''ఆవిడ జీవితంలో మిగిలిన వెలుగేమిటి?'' అని ప్రశ్నించుకుంటే 'శూన్యం' అనే జవాబు వస్తుంది.

ఆరిపోయిన దీపపు ప్రమిదలాంటి బావను కనిపెట్టుకుని మోడువారిన జీవితాన్ని, అలా గడపటం తప్ప ఆవిడ చేసిందీ, చేయగల్గిందేమీ లేదు.

చివరకు బావకు, 'తనకూ, వో అమ్మ ఉంది' అనే ధీమా వమ్ముచేసి పోయింది.

చనిపోతూ, ''మధూ! బావను కాస్త కనిపెట్టాలమ్మా'' అంది. నాన్నకు అక్కయ్యగా పుట్టిన అత్తయ్యకు తన మీద ఎంతో హక్కు ఉంది. కాని, ఎన్నడూ నోరెత్తి, పల్లెత్తు పని చెప్పలేదు. అడగలేదు.

మొదటిసారిగా తన్ను అభ్యర్థించింది.

'తన కొడుకు అనాథ అయిపోతున్నాడే' అన్న దిగులు ఆమెను ఎంతగా వేధించిందో, అందుకనే ఆవిడ అలా నోరు విడిచి చెప్పగలిగింది. అంతటిపూజ్యమూర్తి కడసారి అభ్యర్థనకు తనిచ్చిన విలువేమిటి? ప్రస్తుతానికి ఏమీ లేదన్నట్లే....

అత్తయ్య పోవటంతో బావ చాలా బాధపడ్డాడు. పసిపిల్లాడిలా ఏడ్చాడు.

ఆనాటి రాత్రి .....

అబ్బ! తలుచుకుంటేనే భయం వేస్తున్నది అలా జరిగింది తమిద్దరి మధ్య సంభాషణ

''ఎందుకు బావా! అలా ఏడుస్తావు? అమ్మలా చూసుకోదగ్గ అత్తయ్య ఉంది. నీ జీవితంలో అడుగిడే నే నున్నాను. మామయ్యున్నాడు.''


తర్వాత తనకే మాటలు దొరకలా.

వెచ్చని కన్నీరు బావ చెక్కిళ్లను తడిపింది. ''మధూ! కన్నతల్లి ప్రేమ అపారమమ్మా. అందులో నాలాంటి పసిపిల్లవానిలాంటి వాడికి అది అత్యవసరం కూడా. మీరు లేరనీ, నాకేమీ కారనీ అనటంలేదు. కాని మమతా బాధ్యత రెండూ ఎన్నటికీ వక్కటి కాలేవు'' అంటూ తన చేతులను తీసుకుని, ''మధూ! నా కేదో భయం వేస్తున్నది. నేను జీవితంలో ఏ వెలుగుని చూసి బ్రతకాలి? అండదండలుగా ఉండే అమ్మా నాన్నల కప్పుడే మూరేళ్లు నిండాయి. ఇక నాకు మిగిలిన వెలుగు నువ్వొక్కర్తెవే. ఈ సుందరమైన చేతులు నన్నెప్పుడూ ముందుకు నడిపించులాయనీ, ఈ కన్నులు నావి కావాలనీ.... ఈ హృదయంలో నేను ప్రతిష్ఠించబడాలని కోరుకుంటున్నాను. నాకు తెలుసు, ఇది దురాశే. కాని నువ్వు మన్నించగలవనే ధీమాతో నేను అడుగుతున్నాను. కాని మధూ! నా కేదో భయం వేస్తున్నది. నన్ను ప్రేమించినవాళ్లందరికీ నేను దూరమవుతున్నాను దూరంమౌతానేమోనన్న భయం కూడా నాలో ఏమూలో ఉండి, మాటిమాటికీ నాలో ప్రతిధ్వనించేలా అరుస్తున్నది. నాకు అన్యాయం చెయ్యకు మధూ! జీవనమార్గంలో పయనించే నాలాంటి అంధ బాటసారికి, నీ సహాయము అనివార్యము దాన్ని కోరే హక్కు నాలో లేదు. కాని, ఏదో దురాశే నన్ను ప్రేరేపించుతున్నది. మధూ! నాకు దూరం కానని మాటిస్తావా?''

''మరోమాట. నువ్వా మాటలు నీ హృదయసాక్షిగా, మనస్పూర్తిగా కాక ఏ పరిస్థితుల బలవంతంవల్లగానీ, నీ గుడ్డి బావ మీది జాలివల్ల కాని ఇవ్వనవద్దు. నాయీ కోరిక యోగ్యమైతేనే మాటివ్వు''

తనసుండి ఏం సమాధానం రాలేదు.

''ఆలోచిస్తున్నావా మధూ? బాగా ఆలోచించుకునే, ఈ నిర్ణయానికి రావాలి. ఒకరి గురించి నీ జీవితంలో నిప్పులు పోసుకో



ప్పిన సమయం.”

మెల్లిగా నా చేత్తో బావ నోరు మూసాను. “బావా! ఇంకా నామీద నీకు నమ్మకం కలుగలేదా? నేను ప్రేమిస్తున్నది నీ రూపాన్ని కాదు. నీ హృదయాన్ని. కోయబడనిదీ, తాకబడనిదీ, చావు లేనిదీ అయిన ఆత్మను. అంతేకాని భౌతిక సుఖాలను కాదు బావా!”

“మధూ!” అక్కున చేర్చుకున్నాడు బావ. “పేదకు పెన్నిధి దొరికినంత సంతోషం కలుగుతున్నది నాకు. ఇక నాకు భయంలేదు. మధూ! విధి వంచితుడనైన, పొద్దున్నే మాతృత్వపు మమతను పోగొట్టుకున్న నాకు నీ మాటలు ఆ లోటును భర్తీ చేస్తాయనుకో...”

ఆ కౌగిటిలో, ఎనలేని సౌఖ్యం కనిపించింది. చల్లటి పిల్లగాలుల సౌరభ్యంలో, ఏవో లోకాలకు తేలిపోయారు తామిద్దరూ ఆనాడు.

తనకు ఇప్పుడూ అంతే... బావను ఇదివరకు ఎలా ప్రేమించిందో ఇప్పుడూ అంతే. మరి ఈ విధి వైపరీత్యం ఏమిటి? తను చేసిన త్యాగం, తనన్ని రోజులు పడ్డ శ్రమ, అహోరాత్రాలనేకం చేసి కష్టించిన ఫలితం గుర్తించబడకుండానే పోయింది.

మూసిన కిటికీ

ఇంతకూ మూలం బావ తనను అర్థం చేసుకోకపోవటమే .... శ్రీధర్ మనసులో మెదిలాడు. ఎంత వెన్నలాంటి మన సతనిది! కోటీశ్వరుడి కొడుకైనా, రవంత గర్వం, అతిశయం, కాని లేవు.

బావ, శ్రీధర్ తనల మధ్య సంబంధాన్ని అపార్థం చేసుకున్నాడు. ఐనా బావదేం తప్పు కాదు. తమ నందరూ ... అలాగే అనుకున్నారేమో ....

రెండేళ్ల క్రిందటి మాట.

మెడిసిన్ ఫైనల్ సంగతులు జ్ఞప్తికి వచ్చాయి. శ్రీధర్‌ది నిండైన విగ్రహం ఆకర్షింపబడే మనస్సూ, నడవడి అయినా తను మనసులో ఏ దురుద్దేశానికీ చోటివ్వలేదు

“గెట్ టుగెదర్ వీక్” లో తమిద్దరి పరిచయం గాఢమైపోయింది

అన్నలూ, తమ్ముళ్లూ లేని తన మనసులో శ్రీధర్ చోటు చేసుకున్నాడు.

అదేమిటో విచిత్రం. ఆడది కాస్త చనువుగా మాట్లాడితే చాలు మగవాడు పెడర్థాలనూహించుకుంటాడు పునాదులులేని మేడలు కడుతాడు.

అందరిలాగే .... శ్రీధర్ తనని ప్రేమించానుకున్నాడు. కాని హృదయాలు విప్పి చెప్పుకోవటంవల్ల తమ మధ్య నున్న అపోహలూ, అపార్థాలు తొలగిపొయ్యాయి.

తన కథ బావ కథతోపాటు చెప్పింది. తన ధ్యేయం శ్రీధర్‌కు కూడా నచ్చిందేమో... ఎంతగానో మెచ్చుకున్నాడు.

ఆర్థికంగా, తను సహాయం చేస్తానన్నాడు. దానికి తనను వేరేలా తలచవద్దన్నాడు. అతనో కోటీశ్వరుడు. తలుచుకుంటే కొండమీది కోతైనా దిగి రాగలదు. అటువంటప్పుడు, ఇదో లెక్కా.

తనూ ఆలోచించింది. బావ డబ్బులతో పాటు నాన్నగారు కాస్త అప్పు చేయాల్సి వస్తున్నది. సహాయంగా కాకున్నా, మళ్లీ తీర్చే షరతుమీద ఒప్పుకుంది.

తన ఆశయాలు నెరవేరటానికి ఇదో త్రోవ అనుకుంది. కాని ఇదే తన బావను మరింత అగాధంలోకి త్రోసివైచి, జీవితానికే కరువు చేస్తుందని కలనైనా తలచలేదు

తనలో మెదిలే వకే వక ఆశాజ్యోతి ‘బావ కళ్లు రప్పించాలి’ అన్నది బావ చెప్పినట్లు అది బాధ్యత కాదు ముమ్మాటికీ మమతే

ఇంట్లోకి కూడా తెలిసింది ఆ విషయం. నాన్నగారు తటపటాయించినా చివరకు గత్యంతరంలేక మౌనం వహించాడు.

ఆ సెలవుల్లో బావ పడిన బాధ వర్ణనాతీతం. అగ్నిపర్వతాన్ని అదుపులో పెట్టుకుంటున్న వాడిలా ప్రవర్తించాడు. వెనకటి చలాకీతనం, ఉత్సాహం మొహంలో వెలిగే కాంతి మాయమయ్యాయి.

బావకు దగ్గరిగా వచ్చి కూర్చుందోనాడు తను


“ఎవరు? భారతి! అంటూ తడిమి చూసి మధూ! నువ్వా! కులాసాయేనా?” అంటూ దూరం జరిగాడు.

ఏదో క్రొత్త ప్రవర్తన, ఆవేదనను మనసులో ఎంత దాచుకున్నా దాగటం లేనట్లున్నది. ముఖంమీద బాధ స్పష్టంగా కనిపిస్తున్నది.

తనకూ బాధ కలిగింది.

“నేను బావా!” అంది తను. బావ చేతిని తన చేతుల్లోకి తీసుకుంటూ....

చేయి లాక్కున్నాడు. “పరీక్షలు బాగా రాసావా మాధవీ?” సంబోధనలో కూడా క్రొత్తదనం కనిపిస్తున్నది. ఎన్నడూ తనను పేరెట్టి పిలవలేదు.



“నిప్పు పొయ్యిమండక నానా అవస్థపడ్డా”

అంది తను.

"లేదు మాధవీ ! జీవం ఉన్న మోడులో కాలం మార్పుల్ని తీసుకొస్తుంది. కాని, పండి వేగిపోయిన శల్యాల్లో కాదు. అయినా నాలో ఏం మార్పు రాలేదే ..... కంఠంగాని, కొత్తగా ధ్వనిస్తుందా ?"

ఏమని జవాబు చెప్పను ? తనకు తెలిసే అబద్ధం ఆడుతున్న బావకు 'ఫలానా విషయంలో నువ్వు పొరబడుతున్నావని' ఎలా చెప్పను ?

"మాధవీ! ఒకకథ చెబుతానువింటావా?"

"ఏమిటిబావా?"

"సుందరమైన కొలను. చతుర్దశి రేయి, కొలనునిండా కలువతీగ. పక్కాటే పక్క కలువపూచింది. కలువ ఆకుల మధ్య రాజ్ఞిలా వెలుగొందుతున్నది. చంద్రుడు వొచ్చాడు. మధురుడు. మన్మథునిలాంటి వాడు. అతని పురుషత్వానికి మనసుపడో, భ్రమపడో, కలువ తన జీవితాన్ని,హృదయాన్ని అంకితం చేసింది. ఎన్నెన్నో బాస లాడుకున్నారు. మధురమైన ఆ రేయి వారికి తెలీకుండానే కరిగిపోయింది. తొలి చీకట్లు పల్చబడేవేళ, చంద్రుడు వియోగంతో వేదనపడి ప్రేయసిని గుండెల కదుముకుంటూ, వెచ్చని కౌగిలిలో పరవశించుతూ, "రేపు పున్నమి. నిండు రేయంతా మనదే. రేపటి గురించి నాకోసం ఆగలేవూ ?" అన్నాడు అభ్యర్థనగా.

కాని కలువ యవ్వనం ఒక్క రాత్రేకదూ! ఎంతో చింతిల్లింది. తన ప్రయత్నాలకు మించి శ్రమపడి తమ యవ్వనాన్ని పోగొట్టుకోకుండా కాపాడుకుంది. ఎన్నో మధురపుటూహలు మదిలో చెలరేగుతూంటే, చీకట్లు క్రమ్ముకున్నాయి. కాని పున్నమరేయిని మబ్బులు ముసురుకున్నాయి. కలువ నిలవిలలాడిపోయింది. క్షణక్షణానికి జారిపోతున్న యవ్వనం. కాసింతసేపట్లోనే రేకలు వూడి సరసగర్భంలో కలువవర్సింది. అంతకు ముందే తన ప్రియుడి దర్శన మవ్వాలని, ఉవ్విళ్లూరింది. కాని దేవుడు మన్నించలేదు. అవతల చంద్రుడు కోట్లలో ఒక్కర్తె అయిన ప్రియురాలు గురించి బాధపడ్డాడో లేదో ..... భగవంతుడికే తెలియాలి. చివరకు కలువ కన్నీరుపాలై, నిలువెల్లా కరిగి సరస్సులో కలిసిపోయింది."

"బాగా ఉంది కదూ కథ." అన్నాడు.

అది ఎవరి గురించి, ఎందుకు చెబుతున్నాడో తనకు తెలిసిపోయింది. తన హృదయము కన్నీరై ప్రవహించింది.

(సశేషం)

రెండూ రెండూ నాలుగు...

14 వ పేజీ తరువాయి

వస్తే మొదటి తరం (F1)లో అన్నీ ఒక మాదిరి రూపంతోనే కనబడతాయి. నా35వ కథలో మూడో కాలములో రెండోపేరాలో అదే చెప్పేను. ఎరుపూ తెలుపూకుందేళ్లను కలిపితే వాటి సంతానము అన్నీ ఎర్రగానే పుట్టుతాయి. ఇప్పుడు వీటిలో వీటిని కలిపితే ఎనిమిది పిల్లలు (F2) వచ్చాయి అనుకుందాము. ఆ ఎనిమిదింటిలో ఆరు ఎర్రగానే కనబడుతూ ఉంటాయి, రెండు తెల్లగా ఉంటాయి. ఈ తెల్లవాటిని, వాటిలో వాటిని కలిపితే తెల్లరకమే వస్తాయి. వాటిని కలిపితే మళ్లీ తెల్లరకమే వస్తాయి. ఎనిమిదింటా తెలుపులు ఇవి రెండు అన్నమాట. ఇక ఎర్రగానే కనబడ్డవి ఆరున్నాయే, వాటిలో రెండు అంతరంగికంగా ఎర్ర రకమే, వాటి సంతానం ఎర్రగానే ఉంటుంది. ఎరుపులు అవి రెండన్నమాట. మిగిలిన నాలుగూ ఎర్రగానే కనబడినా వాస్తవానికి (లోలోపల) మిశ్రమ ధర్మాలు గలవి. వాటిలో వాటిని కలిపితే రెండు ఎరుపూ, నాలుగు మిశ్రమాలూ,రెండుతెలుపూతత్వాలున్నవి వస్తాయి. కనుక మొత్తముమీద తెలుపూ యెరుపూ మిశ్రమధర్మాలు, సంతానానికి రెండూ రెండూ నాలుగూ వరబడిని దిగి వచ్చాయన్న మాట అన్నాను. కోనేటిరావుగారు,—పై ఆరు ఒకలాగా రెండు ఒకలాగా కనబడతాయి అన్నానే—ఆ నిష్పత్తి 3:1 మాత్రమే రైటూ, ఈ 2:4:2 తప్పు అంటున్నారు. చివరికి మిగిలేది నేను చెప్పేను. 3:1లో ఆ మూడింటిలో ఒకటి స్వచ్ఛరకమేనాయెను! కనక 1:2:1 నిష్పత్తే మిగిలి అందుతుంది.

ఇక మొట్టమొదట కలిపిన రెండు రకాలలోనూ వేరైన గుణాలు (ఎరుపూ తెలుపులు) బలవంతములు కాకపోతే, (చంద్రకాంత పూలలో) మొదటి తరము ఎరుపూ తెలుపూ కాని నడిమి రంగుగావూస్తాయి. అన్నీ ఒక లాగే ఉంటాయి. వీటిని కలిపితే, ఎనిమిదింటిలో రెండు ఎరుపూ, రెండు తెలుపు, నాలుగునడిమిరంగులోనూ వస్తాయి. మిశ్రగుణము వీటిలో—ఇందాకటివలె గర్భితము కాక—స్ఫుటమైంది. తరవాతి తరాలమీద ఫలితము ఒక్కటే. వీటి నిష్పత్తి 2:4:2. కనుక ఈ విచిత్ర సత్యానికి 'రెండూ రెండూ నాలుగూ' అన్న శీర్షిక యిచ్చాను. నే నేనిటో ఆయనకు కావలసినట్లు లెక్చెరు నోట్సు లాగ చెప్పలేదంటారు కాబోలు కోనేటిరావు గారు. చెవులపిల్లుల్లో, నేను బొమ్మలో అసంపూర్ణ ప్రాబల్యము చూపేనంటారు. కింద అక్షరాలతో రాసినది దృష్టాంతీకరించే బొమ్మ వేశాను. నేను ఆ ప్రాబల్యాల సంగతి చెప్పనేలేదు. "నడిమిరంగుగా ఉంటాయి,.... లేదా అన్నీ ఎర్రవాటుపూతే పూస్తాయి" అని నేను వ్రాయడములో ఇది మజిలీ స్థితి అనే సూచించాను గాని శాస్త్రీయంగా అసంపూర్ణ—, సంపూర్ణ—,ప్రాబల్యాల్ని చెప్ప నుద్దేశించనేలేదు. నా వ్యాఖ్యానము నేను నా చుట్టూ గీసుకున్న గిరుల లోనే ఉంది. వారికి కావలసినట్టు లేదటా, మెండెలు ఆ ప్రయోగాలు వేయలేదటా (చేశాడని నే ననలేదు), శాస్త్రీయముగా తప్పటా, ఈయనకు తట్టనిదటా, ఏమిటో నట! మళ్లీ "2:4:2"గా .... చెప్పుకో వచ్చుటా, లోన లక్షణాలనుబట్టి 1:2:1టా! ఎలా అన్వయించుకున్నా సరేనట !

—డాక్టర్ ●

తమాషా ఉంది. ఇంగ్లీషువాళ్ళలా ఉండా లంటే—ఇది గుర్తుంచుకోండి—ఎవరైనా స్నేహితులతో షికారు వెళితే గంటల తరబడి నోరు మూసుకుని మవునంగా ఉండండి—ఎంతో పెద్దమనిషి తరహా ! అదే మీ కుక్కతో షికారుకు వెడితే దానితో అదే పనిగా వాగుతూ ఉండండి ! ఇది భూత దయ. మా ఇంటివాళ్ల అభిమానం సంపాదించటానికి మేము కనిపెట్టిన సులభ మార్గం, వాళ్ల జానాబెత్తెడు బొచ్చుకుక్క అందాన్ని వంతులేసుకొని ఒకళ్ళ తార్వాత ఒకళ్లం మెచ్చుకోవటం.

ఇంగ్లీషువాళ్లు త్రాగే పానీయాలలో

ఇంగ్లండంటే ఇంతేనా!

(29వ పేజీ తరువాయి)

టీ ముఖ్యమయినది. రోజుకు షుమారుగా చాల కప్పుల టీ తాగుతారు. మన దేశంలో దాహం వేసినప్పుడు మంచినీళ్లు తాగినట్లుగా ఉంటుంది వీళ్ల టీ త్రాగటం. ఇన్నిసార్లు టీ తాగితే తయారుచేసికోవటానికి ఎంత కష్టపడ తారో అనుకొంటాము. అలా అనుకోకండి ! వీళ్ల టీ చూస్తే మనకు నిజంగా నవ్వు వస్తుంది. ఏమిటంటే కప్పునిండా టీనీళ్లు పోసుకుంటారు. తరువాత కొన్ని చుక్కల పాలు,సీసా దగ్గర పెట్టుకొని పోసుకొంటారు. 'కోల్డ్ మిల్క్‌తో' టీ త్రాగటం ఫ్యాషను. బ్రేక్‌ఫాస్టు తినేటప్పుడు టీ తయారుచేసి కొని, టీపాట్, ఒక పాలసీసా దగ్గర పెట్టు కొంటారు. ఇంక త్రాగగలిగినన్ని కప్పులు చేసికొని త్రాగుతూ ఉంటారు. బ్రేక్‌ఫాస్టుకి, లంచ్‌కి మధ్యలో కొన్నిసార్లు తాగాలి, లంచ్‌లో మళ్లా టీ తాగాలి. డిన్నర్ అనే దాకా మధ్య మధ్యలో త్రాగుతూ ఉండాలి, డిన్నర్ అయినాక తాగాలి. ఇంక చివరికి నిద్రపోయేముందు ఒక కప్పు టీ తాగాలి. అప్పటికి ఆరోజు టీ పూర్తవుతుంది. ●

ఆ వ్యక్తి నా ఆప్తమిత్రుడు. మా వయసులో మేమెన్నో ఘనకార్యాలు చేసాం. నాకూ రఘువేంద్రరావుగారికీ విచిత్రంగా పరిచయం కలిగింది. నాకు 16 యేళ్ల వయస్సునుండీ వేటాడ్డమంటే మహా సరదా! మే మిరువురం తొలిసారి ఒక అరణ్యంలో తారసపడ్డాము. వేటతో మొదలయిన మా పరిచయం పది సంవత్సరాల క్రితం వరకూ గాఢ స్నేహంగా నిలిచుండేది. కానీ, ఒక దుస్సంఘటనలో అతనొక హంతకుడుగా రూపొంది నానుంచి దూరమయ్యాడు." ఒకసారి గంభీరంగా కంఠం సవరించుకొని తిరుగ ప్రారంభించారు సూర్యనారాయణ గారు.

"రఘువేంద్రరావు ఒక ఉన్నత సంస్థానపు జమీందారీకి ఏకైక వారసుడు. తరగని సంపద, అంతస్థూ, అహంకారం, అభిజాత్యం—అతన్నో విశిష్ట వ్యక్తిగా మలచాయి. నలభై ఏళ్ల వయస్సు వరకూ అతడి జీవితం సుఖంగా గడిచింది. ఆ వయసులో అతడి భార్య మరణించింది.

అతడి ఏకైక సంతతి, పాతికేళ్లు కూడా నిండని రఘు ఒక్క రూపంలో తప్ప తండ్రికీ, కుమారుడికీ పోలికలే లేవు. రఘు ఒక కవీ, కళాకారుడూ. ఎప్పుడూ ఏవో చిత్రాలు గీస్తూ, పాటలు వ్రాస్తూ ప్రకృతి నారాధిస్తూ గడిపేవాడు. తండ్రికి రఘు తరహా నచ్చేదికాదు. తన రక్తాన్ని పంచుక పుట్టిన రఘులో అన్నీ తనకు విరుద్ధమైన భావాలే అతడికి గోచరించేవి. అతడిదో విచిత్ర వ్యక్తిత్వం. అతడొక నిర్ణయానికంటూ వస్తే దాన్ని మార్చటం విధాతకైనా అసంభవ మనిపించేది. అతడి నోట వెలువడే ప్రతి మాటకూ ఎంతో విలువ ఉండేది. వేదవాక్కులా జరిగిపోయేది. ఆ అహంకారం, ఆ విచిత్ర వ్యక్తిత్వమే అతడి పతనానికి దారితీసింది. అదెలా జరిగిందో విను—

రఘును తన అభిప్రాయాల కనుకూలంగా మలచుకోవాలని రఘువేంద్రరావు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.

అలాంటి రఘు విచిత్రంగా ఒక అందమైన అమ్మాయి ప్రేమలో పడ్డాడు. ఆ అమ్మాయి నెంత గాఢంగా ప్రేమించాడంటే ఆమె వినా తను జీవించలేననే స్థితి కొచ్చాడు. రాధ కూడా మనఃపూర్వకంగా అతడి కలాటి ప్రేమనే అందివ్వగలిగింది.

మానసికంగా, శారీరకంగా అతని

పరిష్కారం

(12 వ పేజీ తరువాయి)

కంకితమైంది రాధ. అతడిపై తన భావి బరువు బాధ్యతలన్నీ ఉంచింది.

ఆ ప్రేమ మైకంలో వారి భవిష్యత్తును గానీ, కనే కల లెంతమేర ఫలించగల అవకాశ ముందనిగానీ యోచించే విచక్షణాజ్ఞానాన్ని కోల్పోయారు.

రాధ రఘు అంతస్థుకూ, కులానికీ ఎన్నో మెట్లు వెనుకనున్న అభాగిని. 'నా' అని చెప్పుకోగలిగేవాళ్లెవరూ లేని పదహారు వసంతాలు నిండని అనాధ కన్య.

ఈ లోపులే వారి జీవితాల్ని భగ్నం చేసాయి.

రఘువేంద్రరావుగారి కనుచాటుగా జరిగిన యీ తతంగమంతా ఒకనాడతని చెవిని పడింది.


కొడుకును మందలించాడు. బెదిరించాడు. అవి ఫలించకపోగా రఘూ రాధల్ని- మరింత సన్నిహితుల్ని చేసాయి.

ఇది రఘువేంద్రరావు సహించలేకపోయాడు. చేయవలసిన అన్ని ప్రయత్నాలూచేసాడు. వార్ని విడదీయలేకపోయాడు. అంతటితో అతడిలో ఓర్పు నశించింది. వేళ్ళు నాటుకున్న అతనిలోని అహంకారం దెబ్బతింది. కొడుకుపై నున్న ప్రేమానురాగాలు సమసిపోయాయి. అతనిలోని రాక్షసత్వం వెలుగు జూడటంతో మానవత్వానికి స్థానం లేకపోయింది.

రఘు రాధను పెళ్లాడ్డం జరగదనీ, అలా జరుగకముందే తను రఘు శవాన్ని చూచేందుకైనా సంసిద్ధుడే కాని, ఆ వివాహము జరిపించి తన అంతస్థునూ, వంశ గౌరవాన్నీ నిర్మూలించుకోలేననీ నిష్కర్షగా నొక్కి చెప్పాడు. కానీ, రఘు అతడి నిర్ణయంలోని పటుత్వా న్నర్థం చేసుకోలేకపోయాడు.

ఒక దుర్ముహూర్తాన జరగరాని సంఘటనే జరిగింది. ఆరోజు రఘు ధైర్యంగా తండ్రితో తన నిర్ణయాన్ని తెలిపాడు. ఆరోజే తనూ, రాధ వివాహం చేసికోబోతున్నట్లూ, క్షమించి సహృదయంతో ఆశీర్వదిస్తే సంతోషిస్తాననీ, లేక ఆగ్రహించి ఆటంకపరచినా, తన నిర్ణయం మారదనీ, వివాహం ఆగదని తండ్రితో చెప్పాడు.

రఘు ఈ నిశ్చయం....రఘువేంద్రరావు హృదయంలో రగులుతున్న అగ్నిలో ఆజ్యాన్ని చిలికింది. ఫలితంగా 'తన నిర్ణయమూ మారదనీ, అలా జరుగుతే పరిణామా లెలా ఉన్నా తన కఠోర నిశ్చయాన్నమలు జరుపుతాననీ బెదరించ జూచాడు. ఇలా ఆ తండ్రీ కొడుకులు... ఉద్రేకాలు... హద్దులు దాటటంతో పరస్పర బాంధవ్యాన్నీ, మమతనూ



వలకు పెట్టి బద్ధ విరోధుల్లా వాదనకు
గారు.

'మరణాన్నైనా నవ్వుతూ స్వీకరిస్తాను 'ని రాధను వదులుకోలే' నన్నాడు రఘు.

తండ్రి ఆగ్రహాన్ని...దరిదాటిన ఉద్రే 'న్ని, ఇంకా రెచ్చగొడుతూ తండ్రి చేతికి వాల్వరు నందించాడు.

తన నిర్ణయమో, తండ్రి నిర్ణయమో క్షణంలో తేలిపోవాలని పట్టుబట్టాడు. కొడుకలా రెచ్చగొట్టటంలో రాఘ ంద్రరావు మనసూ, మస్తిష్కమూ అలసి ుద్దుబారాయి.

కోపంతో వూగిసలాడే శరీరం మంటల్ని దజల్లింది. అతడి చేయి బిగుసుకుంది. రివా ్వరు మంటల్ని వెళ్ళగక్కింది. ఒకే ఒక ుండు సూటిగా రఘు గుండెల్ని దూసు 'ంటూ వెళ్ళింది. అప్పుడు గానీ అతడు తవ్యావస్థ లోకి రాలేకపోయాడు.

"పైశాచికంగా—ఒక మృగం రెచ్చగొడితే 'న్ని వేటాడి కాల్చే వేటగాడి భావనలోనే న్న కుమారుడ్నే బలి తీసుకున్నాడు." అంటూ ంటూ చెప్పటం ఆపి, సూర్యనారాయణ

పరిష్కారం

గారు మధు ముఖంలోకి దీర్ఘంగా చూడ సాగారు.

మధు కళ్ళు శూన్యంలో దేన్నో వెతు కుతూ అగ్నిగోళాల్లా ప్రజ్వరిల్లుతున్నాయి. ఒక నిమిషం...మవునం... అతన్ని జాగృతుణ్ని చేసింది.

సూర్యనారాయణగారు మరేమీ చెప్ప కుండా తనవైపే చూస్తూండటంతో తనను తాను సమ్మాళించుకొని.....

"ఆ తరువాత ఏం జరిగిందండీ?" అంటూ ప్రశ్నించాడు.

"ఏం జరుగుతుంది బాబూ! జరగవలసిందే సిందే జరిగింది. అతడొక హంతకుడుగా న్యాయస్థానంలో తలవంచి నిలచాడు. న్యాయస్థానం హత్యాపరిస్థితుల్నర్థం చేసుకొని కనికరించి ఏడు సంవత్సరాల కఠినశిక్ష విధించింది. కానీ, ఆ క్షణంనుండే అత డిలో పరివర్తన కలిగింది. తిరుగ మానవత్వం వెలుగు జూచింది. తన ఘోర తప్పిదాన్ని తెలుసుకొన్నాడు. చేజేతులా తనను తనే



"అరువని ముందే చెప్పలేదెందుకు?... మిగతా గడ్డం నే చెయ్యను ఫో!!

శిక్షించుకొన్నాడు. రఘు మరణం అతడి హృదయపీఠంపై గాఢముద్ర వేసింది. తన తప్పుకు నిష్కృతిగా జైలుకు వెళ్లేం దుకు ముందే రాధను స్వీకరించాడు. కోడ లిగా కాదు. తన కూతురిగా. తన సర్వ స్వంగా స్వీకరించాడు.

రాధ కూడా బలంగా తగిలిన ఆ అఘాతా న్నుండి కోలుకోలేక పోయింది. జీవంలేని శిల్పంలా పెద్దల ప్రోద్బలంతో అతడి కోరికను నిరాకరించలేకపోయింది. ఏడు సంవత్సరాల జైలుశిక్ష ముగిసిన తరువాత రాఘవేంద్రరావు విజయవాడ సమీపంలో నున్న తన ఆస్తిలో సగం విక్రయించి రాధతో కూడా హైదరాబాదు వెళ్లి పోయాడు."

దీరంగా నిట్టూరుస్తూ ఆ విషాదగాథ ముగించారు సూర్యనారాయణగారు.

అంతవరకూ విన్న మధు కుర్చీనుండి లేచి నిలుచున్నాడు. అతడి కళ్లిపుడు మరింత ఎరుపెక్కాయి.

భారంగా అడుగులేస్తూ రెండు నిమి షాలు పచార్లు చేశాడు. అతని వింత ప్రవర్తన అర్థంచేసుకోలేక తండ్రీ కొడుకు లలా చూస్తుండిపోయారు.

* * *

అర్ధరాత్రి—

విజయవాడ సరిహద్దుల్ని దాటి హైదరా బాద్ రోడెక్కింది మధు అంబాసిడర్. అరవైమైళ్ల వేగంతో మెత్తగా తారు రోడ్డుపై పరుగులిడుతున్నాయి కారు చక్రాలు.

అంతకు మించిన వేగంతో పరుగెడు తూంది కారులో మధు మస్తిష్కంలోని యోచనా స్రవంతి.

విజయవాడ తన ప్రయాణం యిలాంటి పరిణామాన్ని సృష్టిస్తుం దని మధు వూహించ లేదు.

"అతను.... అతను .... ఆ ఫొటోలోని వ్యక్తి .... తన .... మామగారు."

అబ్బా! నమ్మలేని కఠిన సత్యం. ఫొటో పదేళ్లనాటిదైనా తను గుర్తించటంలో పొరబడలేదు...!

అవే కళ్లూ...! అదే గంభీరత్వం...! ఫొటోలో...చేతిలో... తుపాకి ... యిప్పుడు అవే చేతుల్లో ... లక్షల వ్యాపారం...! అంతే తేడా...! తన అనూరాధ...హాఁ ... అనూరాధ కాదు ... 'రాధ' ...! రఘు, ప్రేయసి...

'రాధ'...! సహించలేని మోసం...! విధి తనకెం తుంచి గుణపాఠాన్నే నేర్పింది ... తన ఆశయాలూ...ఆంతర్యాలూ ... తగిన ప్రతిఫలాన్నే పొందాయి ... ! ఇక ఆలోచించ లేకపోయాడు మధు...!

తను ప్రతీకారం తీర్చుకోవాలి. ఈ మోసానికి సరైన ప్రతిఫలాన్నే వాళ్లూ పొందాలి.

ఉద్రేకంతో ఆక్సిలేటర్‌ను మరింత బలంగా త్రొక్కాడు. కారు గాలిలో తేలిపోతూంది. అపుడపుడే బయట గాలీ, వానా విజృంభిస్తున్నాయి.

ఎదురుగా వేగంగా తూలుతూ వస్తున్న ఒక లారీ !

*   *   *

మర్నాడు హైద్రాబాదులోని రమణారావుకు ఒక రిజిష్టర్డ్ కవరూ, ఒక టెలిగ్రామూ గంట తేడాలో అందాయి.

రిజిష్టర్డ్ కవరు విప్పాడు. అందులో కొన్ని పత్రాలూ, ఒక ఉత్తరమూ ఉన్నాయి.

ఉత్తరాన్ని విప్పాడు. అందులో .....

చిరంజీవి రమణకు....

తమ్ముడూ !

నిన్నిలా పిలవగలిగే వ్యక్తెంటూ ఒకడున్నాడాని సందేహిస్తున్నావు కదూ! ఉన్నాడు తమ్ముడూ. ఆ నిర్భాగ్యుణ్ని నేనే. అర్థంలేని మూఢవిశ్వాసాలతో ఆ రహస్యాన్నింతకాలం దాచాను. మన మాతృమూర్తులు వేరు వేరైనా జన్మకారకుడైన తండ్రి ఒక్కడే. ఈ సత్యం నీకూ తెలుసు. కానీ, నే నెవరో నీకు తెలియకుండా నేనే జాగ్రత్తపడ్డాను.

ఈ కఠోర సత్యాన్ని తెలిసీ తెలియనట్లుగా నీతో ఏ సంబంధ బాంధవ్యాలు లేక యీ రహస్యాన్ని నలభై దీర సంవత్సరాలుగా నాలో దాచుకున్నాను. లోకానికీ, సంఘానికీ వెరచి నేనలా చేయలేదు. అదేదో అర్థంగాని బలహీనత నన్నలా చేసింది. నీకు నే నెవరో తెలియకపోయినా నిన్ను గురించీ, నీ ప్రతి కదలిక గురించీ నేను తెలుసుకుంటూనే ఉన్నాను. నా జీవితంలో ఒక్కో సంఘటనా, ఒక్కో మలుపూ విచిత్ర పరిణామాల్ని సృష్టించాయి. జీవిత సారాన్ని మథించి నే తెలిసికొన్న సత్యమొక్కటే! "విధి చేతిలో మానవులు కీలుబొమ్మలు."

నా కిప్పుడే బాధా బాధ్యతా లేవు. నాకీ ప్రపంచంలో ఇరువురే ఆత్మీయు లున్నారు. మొదటి వ్యక్తివి నువ్వు. ఇక రెండవ వ్యక్తి రాధ. నా జీవితగమనాన్నే మళ్లించి శాసించగలిగిన దైవస్వరూపిణి 'రాధ'. నీకు జరిగిన అన్యాయం లాటిది 'రాధ'. జీవితంలో జరుగకుండా ఆపాలని చేసిన నా ప్రయత్నం విషపరిణామాలకు దారితీసింది. నాచేత ఘోర శిక్ష విధించబడి పరితపిస్తున్న అభాగిని.తనజీవితాన్నే నాకై, నా శ్రేయస్సుకై వినియోగిస్తున్న త్యాగమయి. కన్న కూతురు కన్నా మిన్నయైన స్థానాన్ని హృదయంలో సంపాదించుకున్న దేవత.

అంతే తమ్ముడూ! అంతే ! రాధ గురించి అంతకన్నా ఎక్కువగా తెల్పలేను.

ఈ ఉత్తరం వెంట నీకు రావలసిన వాటాకు సరిపోయే ఆస్తిని వ్రాసిచ్చి విల్లును పంపుతున్నాను.

నీ కూతురు....చిరంజీవి ఆరోగ్యం కొద్ది కొద్దిగా కోలుకున్నట్లుగా రెండు సంవత్సరాల క్రితం తెలిసింది. ఇక్కడ పేరు మోసిన సైక్రటిక్ స్పెషలిస్టు లున్నారు. మానసిక వ్యాధులను కుదర్చటంలో చాలా పేరు ప్రఖ్యాతుల్ని సంపాదించిన నాకు తెలిసిన డాక్టర్లున్నారు. వీలవుతే మద్రాసుకు పిల్చుకురా ! అలాగే యీ అన్నయ్యను చూడాలనిపిస్తే క్రింది అడ్రసుకు వచ్చేది.

ఇట్లు,
శుభాశీస్సులతో, నీ అన్నయ్య,
రాఘవేంద్రరావు.

రాధాభవన్, పాండీబజార్, మద్రాసు.

—అని ఉంది. ఉత్తరాన్ని చదివిన రమణారావు వదనంలో వో చిరునవ్వు వెలిసింది.


అతడి కళ్లనుండి రెండు ఆనందాశ్రువులు రాలి ఉత్తరంపై పడ్డాయి. గత స్మృతులు ఐప్పికొచ్చాయి.

మరో గంటకు రమణారావుకు ఒక టెలిగ్రామందింది. అందులో ....

"మీ అల్లుడు 'మధు' కారు ప్రమాదంలో మరణించారు. వెంటనే బయల్దేరి రండి" అని ఉంది.

"మధూ!" అంటూ చావుకేక పెట్టాడు రమణారావు.

"అమ్మా ! అనూరాధా !" అంటూ కుప్పలా కూలిపోయాడు. టెలిగ్రాము చేతినుండి జారి గాలికి రెపరెపలాడుతూ నేల వ్రాలింది. ●



'ఇంత చిన్నగోడకి ఇన్ని రోజులు తీసుకుంటున్నావేం?'
'ఇదేంపని అనుకున్నారు బాబయ్యా ఇది తాపీ పని.'

ముఖచిత్ర నటి

తారాపథంలో వాసంతి



"ఇందిరాగాంధిగారు ప్రధాని అవుతారని అసలు మన మెవ్వరం అనుకోలేదండీ! రక్షణ మంత్రి చావన్ వస్తారన్నా రన్నారు కొందరు. పోనీ, ...యీసారి మొరార్జీ దేశాయ్‌గారికి 'కేబినెట్'లో ఏదైనా పోస్ట్ యిస్తారంటారా?" అంటూ లోకాభిరామాయణం, ముచ్చటించే నటి వాసంతికి, ప్రతీ యితర సినిమా నటికి ఎంతో వ్యత్యాసం ఉన్నట్లు కనిపిస్తుంది. కుమారి వాసంతి ప్రత్యేకత కూడా అందులోనే దాగి వుంది!

సినిమా ప్రపంచానికీ మామూలు ప్రపంచానికి మధ్య నిర్లక్ష్యం అనే పెద్ద అగాధంవుంది. 'సినిమా రంగం' లో అగ్రగణ్యులయినవారికి సైతం ఒక్కొక్కమారు సాధారణమైన విషయాలు తెలియవు. వారు అవన్నీ పట్టించుకోరు. కారణం : పట్టించుకోవలసిన అవసరం లేదు.

విజ్ఞానానికి అన్వేషణలు...

ఇలాంటి దశలో కుమారి వాసంతిలాంటి వర్ధమాన తారలు తీరిక వేళల్లో జ్ఞానాభివృద్ధికి చేసే కృషి ఎంతో విలువైనది. ఈ కృషికి లభించే ఫలితం పొరులుగా వారితోబాటు, వారు పనిచేసే సినిమా రంగం కూడా ప్రయోజనాలను పొందుతుంది.

శరవేగంతో తారాపదాన్ని అందుకున్న నటీమణుల్లో వాసంతి కూడా ఒకరు. నిత్య జీవితంలో తారసిల్లే కొన్ని పాత్రలను తెరపై పునస్సృష్టి చెయటానికి కొందరు మాత్రమే అర్హులు వారిలో వాసంతి కూడా ఒకరు. ఉదాహరణకు 'కీలు బొమ్మలు' లో ఆమె నటించిన, రాధ పాత్ర వుంది. ఆ చిత్రానికి జీవం పోసిన పాత్రలలో ఒకటైన 'రాధ' వ్యక్తిత్వానికి, వాసంతి నటన ప్రాణాన్నిచ్చింది.

చిత్రమైన చిత్రప్రవేశం...

వాసంతి సినిమా రంగలో ప్రవేశించటమే ఒక చిత్రమైన సంఘటన. ఒక మారు—అంటే, ఆ అమ్మాయి కాలేజీల్లో చదువుకొనే రోజుల్లో—తమ కళాశాల ఉత్సవాలకు నటులెవరినైనా ఆహ్వానిద్దామని, స్టూడియో కెళ్ళారు. 'కాళిదాసు' చిత్ర నిర్మాణం జోరుగా సాగుతోంది. ఈమెను చూసిన చాలామంది, 'ఏ సినిమాలో నటిస్తోందా?' అని ఆశ్చర్యపోయారు.

కాని....వెనువెంటనే అదే 'కాళిదాసు' చిత్రంలో చిన్న పాత్ర ధరించింది. ఇంతలో ప్రసిద్ధ దర్శకులు శ్రీ శ్రీధర్ తను తమిళంలో తీసిన 'తేన్ నిలవు' (తెలుగులో 'నిరిసిన వెన్నెల') చిత్రంలో ఉప నాయిక పాత్ర నిచ్చారు. ఈ చిత్రం చాలావరకు కాశ్మీరులో తయారయింది. కాశ్మీర్ వాతావరణం, సుందర దృశ్యాలు, అంతకంటె సుందరమైన నాయిక పాత్రా కలిపి 'వాసంతి'కి కొత్త జీవితాన్ని ప్రసాదించాయి.

అవకాశాల పరంపర

తెలుగువారి ఆడపడుచును తొలిసారిగా తమిళ చిత్రంలో చూచిన తెలుగు సినిమా పారిశ్రామికులు, అభూల మేఘాలవిూద, ఆమెను తెలుగుచిత్ర రంగానికి ఆహ్వానించారు. అవకాశాలు ధారావాహికంగా వచ్చాయి. ఇంతవరకు దాదాపు 19 చిత్రాలలో నటించారు. వీటిల్లో కన్నడ, మళయాళ చిత్రాలతో బాటు తెలుగులో పేరొందిన మంచి మనసులు, కీలుబొమ్మలు, ఇల్లాలు మొదలయినవి ఉన్నాయి.

వాసంతి నటించే ప్రతి పాత్రలోను ప్రత్యేకత, విశిష్టత ఉంటాయని చెప్పటానికి ఆమె ప్రస్తుతం నటిస్తున్న చిత్రాలే మంచి నిదర్శనాలు. అనురూపావారి 'పల్నాటి యుద్ధం'లో "పేరిందేవి' పాత్ర పల్నాటి చరిత్రనే మార్చివేసింది. శ్రీ రామినీడుగారి దర్శకత్వంలోనే తయారవుతున్న భారత ఫిలింస్‌వారి 'భక్త పోతన'లో ఆమె శ్రీనాథుని కుమార్తె.

విదేశాలకు...!

"మీరు 'చిలకా—గోరింక'లో కూడా నటిస్తున్నారు కదూ?"—విలేఖరి ప్రశ్న!

"అవునండీ. ప్రత్యగాత్మగారి దర్శకత్వంలో మంచి కేరెక్టర్ లభించింది."

"ఎలాంటి కేరెక్టరండీ"

"ఆ అమ్మాయి, మంచి ధనవంతురాలు. పెద్ద కుటుంబంలోనుంచి వచ్చింది. పైగా, 'స్పాయిల్డ్ కేకెడ్ గర్ల్'... ఆ పాత్రలంటే కూడా నాకు చాలా యిష్టం."

'చిలకా గోరింక'లో వాసంతి చివరకు విదేశాల కెళ్లటం జరుగుతుంది.

అలాగే నటి వాసంతికి కూడా దేశంలో వుండే వివిధ ప్రాంతాలు సందర్శించాలని ఎంతో ఆసక్తి. అందువల్లనే తీరిక దొరికినప్పుడల్లా చారిత్రాత్మక స్థలాలను తిలకిస్తూ వుంటారు.

న్యాయశాస్త్రంలో...

నటి వాసంతి జీవితంలో అన్నీ చిత్రాలే. ఒకనాడు .... ఆ పాపకు మాటలొస్తున్న రోజుల్లో....పలక చేతి కిచ్చి, విద్యాభ్యాసం

చేయించారు. కాని, ఆ పలక ఉన్నట్టుండి పగిలిపోయింది. చూచినవారంతా "అశుభం" అన్నారు. ఇహ చదువు రాదన్నారు. కాని, పగిలిన ఆ పలక ముక్కలే తిరిగి ఏకం అయ్యాయి. వాసంతి బి. ఏ. పాసయ్యారు. 'లా' చదువుతూ, చదువుతూ, సినీ జీవితానికి వెలుగుబాటలు వేశారు.

న్యాయశాస్త్రం చదివిన వారికి సినిమా జీవితం ఏ మాత్రం నచ్చదు. కారణం: న్యాయాన్యాయాలకు, యీ సినిమా రంగం అతీతం. అందుకే "మీ కీ లైఫ్ నచ్చిందా?" అని అడిగాను.

"బాగా నచ్చింది. నా 'ఫ్రెండ్స్' అంతా మంచివారు" అన్నారు చిరునవ్వును చిందిస్తూ!

ఆశయాలకు ఒరవడి

వాసంతి, తొలుత 'డాక్టర్' కావాలని తెల్లని దుస్తుల్లో మెరిసిపోవాలని, ఆమె తల్లి దండ్రులు కలలు కన్నారు. కాని, ఆమె తనఅభిరుచికి తగినట్లు నటిఅయ్యారు. ప్రస్తుతం 11 చిత్రాలలో నటిస్తున్నారు.

చేపట్టిన కార్యాన్ని సాధించటం విజ్ఞుల లక్షణం. నటి జీవితాన్ని ఆరంభించి, ప్రతిగ మార్గాన సాగిపోతున్న వాసంతి తన లక్ష్యానికి చేరువలోనే ఉన్నది. తామేం చేయదలచుకొన్నారో, ముందుగానే యోచన చేశారు. తను గమ్యం ఏమిటో ముందుగానే వూహించారు!

గమ్యాన్ని చేరుకోగలమని, తారాపథంలో అగ్రతాంబూలాలను అందుకొనగల నని వాసంతి విశ్వాసం. ఫ్యాక్టరీల్లాగా, లెక్కకు మించినన్ని పాత్రలు వేయటం ఆమెకు మనస్కరించదు. కాని, చేసిన ప్రతిపాత్రకు విలువనివ్వాలని వాసంతి సంకల్పం, ఆశయం.


వాసంతి బి. ఏ.

చలన చిత్ర రంగంలో ప్రవేశించాకనే చాలామంది "పెద్ద బాల శిక్షలు" చదువుకొనే యీ రోజుల్లో ఒక విద్యావతి— అందునా బి. ఏ. పట్టం పుచ్చుకున్న యువతి విద్యానంతరం నటి కావటం తెలుగు తెరకు శుభ సూచకం.

విద్య సంస్కారాన్ని, ఆలోచనా శక్తిని ప్రసాదిస్తుంది. ఉచితానుచితాలమధ్య నుండే తారతమ్యం చెప్పగలిగేది విద్య. నటి వాసంతి పలికే ప్రతి పలుకులో వినయం సంస్కారం, మంచితనం కనపడుతున్నాయంటే, వాటికి ప్రాతిపదిక 'విద్య' గాక మరేం అవుతుంది?

— వాశిరాజు ప్రకాశం ●

ఫొటోలు: ప్రభాకర్.



వాసంతి బి. ఏ.



నటి వాసంతి.



'రుక్మిణీ కళ్యాణం' నృత్యప్రదర్శనలో ఒక దృశ్యం.

వారంరోజులపాటు 'కళాక్షేత్ర' కళామయం

ప్రశాంతమైన ప్రకృతిఒడిలో కళాత్మకమైన రూపు రేఖలను తీర్చిదిద్దుకుంటున్న మదరాసు 'కళాక్షేత్ర' యిటీవలనే వారం రోజులపాటు కళాభిమానులకు—ప్రత్యేకించి నృత్య సంగీత ప్రియులకు చక్కటి విందు చేసింది. మైసూరు వాసుదేవాచార్య పేరిట 'కళాక్షేత్ర' లో గత నెల 18 నుంచి 23 వరకు జరిగిన నృత్య సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించి, 'కళాక్షేత్ర' పట్ల వున్న గౌరవాభిమానాలను మరొక్కమెట్టు పైకి తీసుక వెళ్లాయి.

అన్ని కార్యక్రమాలతో మనోహరమైన నృత్య సంగీతరీతులను, భక్తి పారవశ్యాలతో పడుగు పేకల్లాగ, వెన్నెలకు నీడలాగ మేళవించుకుంటూ ప్రతిభావంతమైన కళాకారుల చేత రాణింపచేశారు, నిర్వాహకులు.

వివరాలు

తొలినాటి కార్యక్రమం 'శబరి మోక్షం' వాల్మీకి మహాముని రచించిన పవిత్రమైన 'రామాయణం'లో చిన్నదైనప్పటికీ, విశేషమైన ప్రాముఖ్యతను సంతరించుకున్న శబరి పాత్రను ఉదాత్తమైనదిగా చిత్రిస్తూ, కార్యక్రమాన్ని ఎంతో రమ్యంగా నడిపారు. ఈరంగంలో సిద్ధహస్తురాలైన శ్రీమతి రుక్మిణిదేవి ఈ అంశానికి నిర్వాహకులు, అధినేత కూడ. ఈ తొలి నాటి కార్యక్రమానికి ముఖ్య అతిథి శ్రీ హెచ్.వి.ఆర్.అయ్యంగార్.

ఆదివారంనాడు శ్రీ కె. బాలసుబ్రహ్మణ్య అయ్యర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా 'రుక్మిణి కళ్యాణం' ప్రదర్శించారు. శ్రీకృష్ణుని జూచి ముగ్ధురాలైన ఆ రుక్మిణీదేవి, ఎట్టకేలకు తన మనోరథాన్ని చెల్లించుకున్న విధానాన్ని ప్రదర్శించి ఉభయులను ఒక దరి చేర్చడమే యీ 'రుక్మిణి కళ్యాణం' అంతర్యం.... న్యాయమూర్తులు కుప్పుసుద్ కుట్టి సమక్షంలో జరిగిన మూడవనాటి కార్యక్రమంలో మదరాసువాసులు 'కథాకళి' నృత్యాలను, 'నరకాసురవధ' కథను ప్రాతిపదికగా చేసుకుని చూడగలిగారు. 21 వ తేదీన ప్రదర్శితమైన 'గీత గోవిందం' కార్యక్రమానికి న్యాయమూర్తులు కె. ఎస్. వెంకట్రామన్ ప్రధాన అతిథి. భారత యుద్ధాన్ని నడిపించిన ఆ నల్లనయ్య, మోక్షమార్గాన్ని, ఇహపరాల అంతర్యాన్ని సవ్యసాచికి బోధించిన కథ యితివృత్తం ఇది.... బుధవారంనాడు 'అండాల్ చరిత్రం' నృత్యనాటికను సంప్రదాయసిద్ధంగా శాస్త్రీయ రీతుల్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి సౌందరం కైలాసం అతిథిగా విచ్చేశారు.

'మణిపురి నృత్యాలు'

ప్రేక్షకులను బాగా ఆకర్షించిన కార్యక్రమాల్లో 'మణిపురి' నృత్యం కూడాఒకటి. 23 న జరిగిన యీ కార్యక్రమానికి న్యాయశాస్త్ర పారంగతులు, 'కళాక్షేత్ర' ఉపాధ్యక్షులు శ్రీ పాకాల వెంకట రాజమన్నార్ ప్రధాన అతిథిగా విచ్చేశారు. బొంబాయి నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన జావేరీ సోదరీమణులు 'మణిపురి' నృత్యాలలో నిష్ణాతులు. ఖండాంతర ఖ్యాతిని కూడా సంపాదించారు.

కార్యక్రమాలకు సంబంధించినంతవరకు స్థూలంగా వివరాలివి. కార్యక్రమాలు అన్నీ జయప్రదంగా జరిగాయి. ఇందులో పాల్గొన్న కళాకారులందరికీ యీ వ్యాసంగంపట్ల విశేషమైన అభిరుచి ఉండటం, సమర్థులైన వారి శిక్షణ వీరికి లభించటం యీ విజయానికి మూల కారణాలు. క్రొత్తవారిలో కళాభిరుచిని పెంపొందింపచేయాలన్న శ్రీమతి రుక్మిణి అరండేల్ లక్ష్యం సిద్ధించింది. ఈ లక్ష్యసాధనే మరొక విధంగా కళాభిమానులకు వీనుల విందుగా, కన్నుల పండుగగా నిలిచింది.

సినిమా వార్తలు

సూర్యా ఆర్టుపిక్చర్సు రికార్డింగ్

సూర్యా ఆర్టుపిక్చర్సు వారు తొలిసారిగా సాంఘిక చిత్రం తీయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈమధ్య విజయా గార్డెన్సులో...

'కథ లాంటిదోయి నిన్న... కల లాంటిదోయి రేపు' అను పాటను జమునారాణి పాడగా రికార్డింగ్ చేశారు. ఈ పాటను రాజశ్రీ వ్రాశారు. ఈ చిత్రానికి మాటలు, పాటలు కూడా రాజశ్రీ వ్రాస్తున్నారు. ఈ నెలాఖరులో సెట్సుకు వెళ్తున్నట్లు ఈచిత్ర దర్శకుడు పి. జె. రామారావు తెలియజేశారు. సంగీతం—వి. ఎస్. రెడ్డి సమకూరుస్తున్నారు. నిర్మాతలు—యార్లగడ్డ సుబ్బారావు చౌదరి, కటారి సోమరాజు బ్రదర్స్.

నటీనటుల, సాంకేతికవర్గ ఎన్నిక ప్రస్తుతం జరుగుతుంది.

అంబికాఫిలింస్ ఔట్ డోరు షూటింగ్

అంబికా ఫిలింస్‌వారు ద్వితీయ కానుకగా తీయదలచిన సాంఘిక చిత్రానికి రెండు

పాటలను రికార్డింగ్ చేశారు.

వాటిలో ఒక దానిని పలమనేరు దగ్గర ఔట్‌డోర్‌లో చిత్రీకరించారు.

'నేనే నీలో ఉన్నాను నా మది నీదే అన్నాను' పాట చిత్రీకరణ కాంతారావు, కృష్ణకుమారితో రెండురోజులు షూటింగ్ చేశారు.

సంగీతం : శివప్రసాద్, దర్శకత్వం : కౌండిన్య.

తాళిబొట్టు

శ్రీ సత్యనారాయణ ఫిలింస్ అను నూతన సంస్థ తొలిసారిగా సాంఘిక చిత్రం తీసే ప్రయత్నాలు చేస్తున్నారు. 'తాళిబొట్టు' అని నామకరణం చేశారు.

యస్. వి. రంగారావు, అంజలీదేవి, హరనాథ్, రేలంగి, రమణారెడ్డి, సూర్యాకాంతం, గిరిజలను యింతవరకు ఎన్నుకున్నారు. కథానాయికి, యితర తారాగణం ఎన్నిక జరుపుతున్నారు.

శ్రీ టి. చలపతిరావు సంగీత దర్శకత్వం వహిస్తారు. చిత్ర దర్శకత్వం—బి. వి. రాజు. నిర్మాతలు— ప్రసాదుల బ్రదర్సు. వీరు త్వరలోనే సెట్సుకు వెళ్లనున్నారు.

లలితా శివజ్యోతి 'రహస్యం'

ఈ నెల మొదటివారంలో సదరన్ మూవీటోన్‌లో షూటింగ్ జరిగింది. దీనిని పూర్తిగా రంగులతో తీస్తున్నారు.

ఇందులో అక్కినేని నాగేశ్వరరావు, యస్. వి. రంగారావు, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, నాగయ్య, లింగమూర్తి, బి. సరోజాదేవి, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి మొదలగువారు నటిస్తున్నారు.

పాటలు—కీ. శే. మల్లాది రామకృష్ణ శాస్త్రి, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, నృత్య ప్రదర్శనాల్లో గిరిజా కళ్యాణం, భామా కలాపం, అర్ధనారీశ్వరీ నృత్యం, ఈచిత్రానికి ప్రత్యేకతలు.

దర్శకత్వం : వేదాంతం రాఘవయ్య, నిర్మాత—శంకరరెడ్డి.

లలిత కళాశాలల నిర్మాణం పద్మశ్రీ నాగయ్య ఆశయం

ఫిలిం పరిశ్రమకు క్రొత్త నటీనటులు, సాంకేతికులు కావాలి అనుకుంటున్న యీ రోజుల్లో వారిని పరిశ్రమలోవారే తయారు చేయాలి. పరిశ్రమ నుండి రిటైరు అయిన కళాకారులకు భుక్తి గడిచేదెలా అనే సమస్యపై ప్రముఖ చలన చిత్ర నటుడు

పద్మశ్రీ వి. నాగయ్య మాట్లాడుతూ యిదే విషయమై తన కొక ఆశయం ఉన్నట్టు యీ క్రింది విధంగా తెలియజేశారు.

హైదరాబాదు, మదరాసు నగరాలలో శ్రీ సాయి లలిత కళాశాలను స్థాపించి ఫిలిం పరిశ్రమలో అనుభవము గలవారు, రిటైరు అయిన వారును యీ కళాశాలల్లో అధ్యాపకులుగా నియమించాలన్నారు. సంగీత, సాహిత్య, నృత్య, నాటక, చలన చిత్ర కళ, హరికథ, చిత్రలేఖనం మొదలగు తరగతులును నడపాలని, ప్రభుత్వంవారిచే రికగ్నిషన్ పొంది, ఈ కళాశాలల్లో ఉత్తీర్ణులయిన వారికి డిప్లమోలు యిచ్చే పద్ధతిలో నడిపించాలని అదే తన ఆశయంగా తెలియజేశారు. త్వరలోనే యీ కళాశాలలు ప్రారంభమయే ప్రయత్నం జరుగుతుంది అని కూడా అన్నారు.

ఇంకా వారు మాట్లాడుతూ ఫిలిం పరిశ్రమలో రిటైరు అయిన వారు పరిశ్రమకు కావలసిన నటీనటులను, రచయితలను, కళాదర్శకులను, సంగీత దర్శకులను, నేపథ్య గాయకులను, సాంకేతిక నిపుణులను తయారు చేయవచ్చునని, ఇది భుక్తి గడవటమేగాక ఒక విధంగా కళను ఆరాధించడం కూడా అవుతుందని అన్నారు.

ఈ ఆశయం వారికి చాలకాలం నుండి ఉన్నట్లు, యిప్పుడు, దానిని కార్యరూపేణా చేస్తానని యీ కళాశాలల కృషికి ప్రభుత్వ సహకారం, ప్రజల తోడ్పాటు అవసరం అని కూడా అన్నారు.

సినిమా వార్తలు

చిలుకా-గోరింకా

ఆత్మా ఆర్ట్సు బేనర్‌తో శ్రీ ప్రత్యగాత్మ సాంఘిక చిత్రం నిర్మిస్తున్నారు. 'చిలుకా గోరింకా'అని నామకరణం కూడా చేశారు. ఫిబ్రవరి నెలతో యీ చిత్రంపూర్తి అవుతుంది. ఈ నెలలో సుమారు 25 రోజుల షూటింగ్ హైదరాబాద్ శ్రీ సారథి స్టుడియోలో జరిపారు.

సంజీవరావుకు 69 ఏళ్లు నిండాయి. శాంత సంజీవరావు భార్య.. సంజీవరావు శాంతలకు షష్టిపూర్తి జరుగుతుంది. జీవితంలో గృహస్థులయిన్న తర్వాత చవిచూచిన తొలి రేయి తిరిగి షష్టి పూర్తినాడు గుర్తుకు వస్తుంది. మళ్లా జీవితంలో మొదటిరాత్రి నాటి మధురస్మృతులు గుర్తుకు వస్తాయి.

'శాంతా ! .... నిజంగా యిప్పుడు మన షష్టి పూర్తికి నిండుదనం వచ్చింది..'

'ఏం ?'

'ఇలా సిగ్గుతో ముడుచుకుపోయే పెళ్లికూతుర్నిచూడాలనేగా షష్టిపూర్తి చేసికుంది. శాంతా—ఏదీ—యిలా చూడు. ఒక్కసారి...' (సంజీవరావు శాంతచేయిపట్టుకుంటాడు.)

'వదలండి.'

'వదిలితే మన్మధుడు పూర్కోడు. వాడేం చేస్తాడో తెలుసా ?'

'ఈ ముసలివాళ్ల గొడవ మన కెందుకని కుర్రవాళ్లను వెతుక్కుని వెళ్తాడు.'

'ఆఁ, వెతికి వెతికి ఈ కాలం కుర్రవాళ్ల కన్నా మన దగ్గరే కుర్రతనం ఉందని మళ్లా తిరిగి వస్తాడు.'

'అబ్బ ! ఏం గర్వం ! అరవైయేళ్ల పడుచుదనానికే !'

'వయసులో లేదు శాంతా!.... మనసులో ఉంది పడుచుదనం—అసలు ఈ రోజులో ఉంది ఆ మహత్తు—కాదు మత్తు!'

'ఏమిటో ఆ మత్తు!'

'ఈరోజు మళ్లీ మనం పెళ్లీకూతురూ పెళ్లికొడు కయ్యాం. ఇది మళ్లా వచ్చిన తొలి రేయి. ఆనాడు ఆ రేయి అనుభవించింది ఆనందం కాదు. ఆనాడు మనస్సుకన్నా శరీరం ముందు కురికింది. ఆనందం అంటే అర్థం తెలియని అనుభవంలేని అనుభవం అది. కాని, యీనాడు—ఇన్నేళ్లూ ఒకరి కొకరై ఉండి ఒకరిలో ఒకరిమిడిపోయి, ఆనందం అంటే తెలిసి అనుభవిస్తున్నాం. ఇదే శాంతా అసలైన తొలిరేయి! ఇదే శాంతా అమరానందం!'

శాంత తన్మయత్వంలో వీణ మీటింది.

'సరిగ్గా మన మొదటి రాత్రి కూడా నువ్విలాగే చేశావ్!'

శాంత నవ్వుతూ తలూపుతుంది.

'ఆ రాత్రి యిలాగే వీణ మీటావ్! పాట పాడమని అడక్కుండానే ఆడిగావ్! అలా అడగటంలోనే ఉంది ఆడవాళ్ల అందం.'

సంజీవరావు, శాంతలుగా ఎస్. వి. రంగారావు, అంజలీదేవి నటించారు.

వీరుగాక యింకా రమణారెడ్డి, పద్మనాభం, కాకరాల, చదలవాడ మొదలగువారు నటిస్తున్నారు. కథానాయకుడుగా కృష్ణంరాజు అను యువకుడ్ని పరిచయం చేస్తున్నారు. రచయిత పినిశెట్టి శ్రీరామమూర్తి రంగస్థల నటి తిలకంను, ధనలక్ష్మిని కూడా యీ చిత్రంలో పరిచయం చేస్తున్నారు. కథానాయకిగా కృష్ణకుమారి నటిస్తుంది. వాసంతి, నిర్మల మొదలగువారు కూడా నటిస్తున్నారు.

మాటలు: ఆత్రేయ, పాటలు : శ్రీ శ్రీ, సంగీతం : ఎస్. రాజేశ్వరరావు సమకూరుస్తున్నారు. నిర్మాత : దర్శకుడు : కె. ప్రత్యగాత్మ.

రాజ్యలక్ష్మివారి సాంఘిక చిత్రం

రాజ్యలక్ష్మివారు తాజాగా సాంఘిక చిత్రాన్ని నిర్మించడానికి తగిన ఏర్పాట్లు చురుకుగా సాగిస్తున్నారు. రచన : ఆరుద్ర, దర్శకత్వం : శ్రీ మల్లికార్జునరావు వహిస్తారు. నిర్మాతలు : సుందరలాల్ నహాతా, డూండీ.



'ఆత్మగౌరవం'లో నాగేశ్వరరావు, చలం.

ఖడ్గతిక్కనగా అక్కినేని నాగేశ్వరరావు

శ్రీ కమలా ఫిలింస్ వారు 'ఖడ్గతిక్కన' అను చరిత్రాత్మక చిత్రాన్ని నిర్మించడానికి సర్వ సన్నాహాలుచేసుకున్నారు. 'ఖడ్గతిక్కన'గా శ్రీ నాగేశ్వరరావు నటిస్తారు. నిర్మాత : శ్రీ జాన్, దర్శకుడు : జి. రామినీడు, వీరు త్వరలోనే సెట్స్‌పైకి వెళ్తున్నారు.

హైదరాబాద్ మూవీస్ తాజా సాంఘిక చిత్రం

హైదరాబాద్ మూవీస్‌వారు 'కీలుబొమ్మలు' తరువాత తాజాగా మరో సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రచన : ఆరుద్ర, దర్శకత్వం : పి. సాంబశివరావు.

ఈచిత్రంలో ప్రధానభూమికలు జగ్గయ్య, భారతిలు పోషిస్తారు. మిగిలిన నటీనటులంతా క్రొత్తవారే. నిర్మాత : పి. గంగాధరరావు.

'సతీ అరుంధతి'

వేణు పిక్చర్స్‌వారు 'సతీ అరుంధతి' అను పౌరాణిక చిత్రాన్ని ఫిబ్రవరి నెలలో ప్రారంభిస్తారు. హైదరాబాద్ సారథీ స్టూడియోస్‌లో చిత్రనిర్మాణం జరుగుతుంది.

ఈ చిత్రంలో కాంతారావు, నాగయ్య, గుమ్మడి, జమున, అంజలీదేవిమొదలగువారు నటిస్తారు.

ఈ చిత్రానికి సంగీతం : అశ్వత్థామ, దర్శకుడు : సి. ఎస్. రావు.


రంగుల్లో 'రహస్యం'

లలితా శివజ్యోతివారి 'రహస్యం' చిత్రం షూటింగు హైదరాబాద్ సారథీ స్టూడియోస్‌లో జరుగుతోంది. ఈమధ్య 'జూలలా జకల్ గార్డెన్స్' లో కూడా ఔట్‌డోరు షూటింగు జరిపారు. గత నెలలో సుమారు 20రోజులు షూటింగ్ జరిపారు.

ఈ చిత్రంలో ప్రధాన పాత్రధారులు శ్రీ నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, ఇంకా యీ చిత్రంలో కాంతారావు, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, రాజనాల, సి. హెచ్. నారాయణరావు, పద్మశ్రీ నాగయ్య, లింగమూర్తి, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం, గిరిజ మొదలగువారు నటిస్తున్నారు.

రచన : సదాశివబ్రహ్మం, సంగీతం : ఘంటసాల, దర్శకత్వం : వేదాంతం రాఘవయ్య, నిర్మాత : శ్రీ శంకరరెడ్డి.







దర్శకులు, శ్రీ వేదాంతం రాఘవయ్య కూడా కనిపిస్తారు. కూచిపూడి పద్ధతిలో 'గిరిజా కళ్యాణం', 'భామా కలాపం', 'అర్ధనారీశ్వరీ' నృత్యాలు యీ చిత్రంలో ప్రత్యేకత.

'నవరాత్రి' ఔట్‌డోర్ షూటింగ్

ప్రసాద్ ఆర్ పిక్చర్సువారు సమర్పిస్తున్న విజయ చాముండేశ్వరివారి 'నవరాత్రి' చిత్రం మొదటి షెడ్యూలు షూటింగ్ హైదరాబాదు శ్రీ సారధి స్టూడియోలో జరిగింది. ఈమధ్య నెల్లూరు దగ్గర మూడు రోజులు ఔట్‌డోర్ షూటింగు జరిపారు. సావిత్రి, నాగేశ్వరరావు గారలు యీ షూటింగ్‌లో పాల్గొన్నారు. ప్రముఖ తారాగణం అంతా యీ చిత్రంలో గెస్టు ఆర్టిస్టులుగా వ్యవహరిస్తారు.

రచన : ఆత్రేయ, సంగీతం : టి. చలపతిరావు, దర్శకుడు : టి. రామారావు.

'లక్ష్మినారాయణ'

దేవీ చిత్రాలయా వారు నిర్మిస్తున్న

సినిమా వార్తలు

పౌరాణిక చిత్రం 'లక్ష్మినారాయణ' లో ఎస్. వి. రంగారావు, కాంతారావు, నాగభూషణం, రామకృష్ణ, కృష్ణకుమారి, అమర్‌నాథ్ మొదలగువారు నటిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా విజయకుమార్, విజయశ్రీ బాలచంద్ర అనే నూతన నటీనటులు కూడా పరిచయం చేస్తున్నారు.

ఈ నెలాఖరులోగా రెండు పాటలు రికార్డింగ్ జరుపిస్తారు. ఈ చిత్రానికి దర్శకుడు మానాపురం అప్పారావు.

—ధర్మాజీ ●

రక్తసంబంధాలు నాటక ప్రదర్శనం

ఆంధ్రముదిరాజ సంఘం నాట్యమండలి వారు యీటీవల స్థానిక సౌందర్యమహల్‌లో శ్రీ కొడాలి గోపాలరావు రచించిన 'రక్తసంబంధాలు' నాటకం ప్రదర్శించారు. ఇందులో శ్రీయుతులు ఎస్. సాంబశివరావు, జి. ధర్మరాజు, జె. రాఘవులు, పి. శ్రీనివాసరావు. కె. రాములురాజు, పి. వెంకటేశ్వరరావు, వై. సుబ్రహ్మణ్యం, కె. ఎస్. స్వాములు, ఎస్. గోపాలం, శ్రీమతులు ఎ. సునీత, డి. అంజలి నటించారు. దర్శకత్వం శ్రీ దానయ్యరాజు, సంగీతం : మైత్రేశన్ పార్టీ వారు నిర్వహించారు. నేపథ్యగానం : శ్రీమతి జిక్కి, వసంత, పాటలు: శ్రీ ఏ. అప్పారావు వ్రాశారు. నాటకం మధ్యలో అధ్యక్షులైన శ్రీ భమిడిపాటి అనంతకృష్ణ శర్మ వేదికమీదకు వచ్చి సంఘం ఆదర్శాలను కొనియాడి, నటీనటులను, ప్రేక్షకులకు పరిచయం చేశారు. పాత్రధారు లందరూ ఒకరికొకరు తీసిపోకుండా నటించారనీ, దర్శకత్వం ప్రతిభావంతంగా ఉందని అభినందించారు. అనంతరం శ్రీ సి. వెంకయ్య వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమం అయిన తర్వాత మిగతా నాటకాన్ని ప్రదర్శించారు. (ఒ. వి.)

Edited Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7Thambu chetty Stree Madras-1. Phones Editorial, 21747; Other depts. 29766. Chief Editor. S. Sambhu Prasad.



ఆమె ఆరోగ్యం కోరి అమ్మ చెప్పిన మాటలో ఎంత అనుభవం వుందీ! ఎందుకంటే కడుపులో బిడ్డ తల్లి నుంచే తన పోషకాహారాన్ని తీసుకుంటుంది. తల్లికీ, బిడ్డకి కావలసిన అత్యవసర పదార్థాలు నిత్యమూ తినే తిండిలో లభించకపోవచ్చు. అందుకనే రోజూ ఒక్క ప్రీనేటల్ కేప్స్యూల్ వేసుకోడం చాలా మంచిది.

ప్రీనేటల్ కేప్స్యూల్ సుగుణాలేవిటో డాక్టర్లందరికీ తెలుసు. ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ సరైన పాళ్లలో కలిపి, తల్లికీ, బిడ్డకీ కావలసిన ఈ పోషకాహారాన్ని లెడర్లీ కంపెనీ ప్రత్యేకంగా తయారు చేసింది. ఒక్క ప్రీనేటల్ కేప్స్యూల్ వేసుకుంటే చాలు. నిత్యమూ అవసరమైన పోషక పదార్థాలు లభిస్తాయి... వెల 15 పైసలు మాత్రమే.

ప్రతి ప్రీనేటల్ కేప్స్యూల్ లోనూ బిడ్డ ఆరోగ్యానికీ, తల్లి క్షేమానికీ చాలా అవసరమైన ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ వుంటాయని గుర్తుంచుకోండి. వీటివల్ల శరీరానికీ ఎముకలకీ, రక్త నాళాలకీ ఎంతో మేలు కలుగుతుంది; రోగ నిరోధక శక్తి కలుగుతుంది.

ప్రసవానికి ముందు తీసుకోవలసిన జాగ్రత్తను గురించి తగిన సలహాలిచ్చే ఉచిత కరపత్రం ప్రతి కావాలంటే సయనామిడ్ ఇండియా లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 195, హైదరాబాద్-16 వ్రాసిగాని, ఏ మందుల షాపులో గాని తీసుకోవచ్చు.

శుభస్య శీఘ్రం! ఇవాళ్టి నుంచే

ప్రీనేటల్

కేప్స్యూల్

వేసుకోడం ఆరంభించండి. రోజుకు ఒక్కటి చాలు



Lederle లెడర్లీ డివిజన్, సయనమిడ్ ఇండియా లిమిటెడ్

CMCP12 TEL 1

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

